
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 21-3-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
14 పేజీలు వెల: 6.50
సంపుటి: 10 సంచిక: 80
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar



అధికారమే పరమావధి
ఓటర్లను ప్రలోభపెట్టే రాజకీయాలు
- అసమ్మతిని అణచివేస్తున్న మోడీ సర్కారు..
- లోక్‌సభ ఎన్నికలకు ముందు అస్త్రశస్త్రాలు
- ప్రజాస్వామ్య దేశంలో ఈ విధానం సరికాదు : కేంద్రం తీరుపై మేధావులు, సామాజికవేత్తల ఆందోళన

నిరసన గళాలపై ఉక్కుపాదం


న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ఎన్నికల పండుగకు సిద్ధమవుతున్నది. 18వ లోక్‌సభకు ఏప్రిల్ 19 నుంచి ఏడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్టు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇప్పటికే నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాబోయే ఎన్నికల్లోనూ ఎలాగైనా విజయం సాధించాలని బీజేపీ భావిస్తున్నది. ఇందుకోసం తమ పార్టీ నేతృత్వంలో కేంద్రంలో ఉన్న సర్కారు అధికార బలాన్ని సైతం వినియోగిస్తున్నది. దేశంలో ఏ వర్గం నుంచైనా 'అసమ్మతి'కి అవకాశం లేకుండా నియంతృత్వంగా వ్యవహరిస్తున్నది. నిరసన గళాలపై ఉక్కుపాదం మోపుతున్నది. ప్రత్యర్థి పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, విమర్శకులు, సామాజికవేత్తలు.. ఇలా ఎవరనేది తేడా లేకుండా అసమ్మతి ...13లో



ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి కీలకం
ఇండియా కూటమికి పెరుగుతున్న ప్రజాదరణ

- సానుకూల దిశలో సీట్ల సర్దుబాటు చర్చలు
- కేంద్ర ఆర్థిక విధానాలతో ప్రజల జీవితాలు ధ్వంసం
- కమలదళంలో నిరాశా నిస్పృహలు
- ఈడీ, సీబీఐ వంటి ఏజెన్సీలు దుర్వినియోగం
- 400 సీట్లు వస్తాయన్న వారిలో ఈ కలవరమెందుకు?
- స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే బీజేపీ అంచనాలు తప్పుతాయి : పీటీఐ ఇంటర్వ్యూలో సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి ఏచూరి

పదేండ్లుగా రాజ్యాంగ విలువలపై దాడి



రాబోయే సార్వత్రిక ఎన్నికలు భారత ప్రజాస్వామ్యానికి ఎంతో కీలకమైనవని సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. దేశ లౌకిక ప్రజాస్వామ్య స్వభావాన్ని కాపాడుకుంటామా లేదా అనే విషయాన్ని ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయని ఆయన చెప్పారు. గత పది సంవత్సరాలుగా ప్రజాస్వామ్య మౌలిక మూల స్తంభాలపై దాడి జరుగుతూనే ఉన్నదని పీటీఐ వార్తాసంస్థకు బుధవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏచూరి విమర్శించారు.

న్యూఢిల్లీ : ప్రతిపక్ష ఇండియా కూటమికి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందని సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. అయితే కూటమిలోని అన్ని పార్టీలూ తమ స్థాయికి తగిన విధంగా కృషి చేయాలని, అంతా దాని పైనే ఆధారపడి ఉన్నదని చెప్పారు. ఇవి దేశ మనుగడకు సంబంధించిన ఎన్నికలని వ్యాఖ్యానించారు. 'మనం మన లౌకిక ప్రజాస్వామ్య స్వభావాన్ని కాపాడుకుంటామా లేదా అనే విషయాన్ని ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయి. ఎందుకంటే గత పది సంవత్సరాల్లో అనేక తీవ్రమైన ఉల్లంఘనలు జరిగాయి. దీనిని రాజ్యాంగ విలువల పైన, రాజ్యాంగ మూల స్తంభం పైన జరిగిన దాడిగా నేను భావిస్తాను. లౌకిక ప్రజాస్వామ్యం అనేది ఓ మూల స్తంభం. ఆర్థిక సార్వభౌమత్వం, సామాజిక న్యాయం, ఫెడరలిజం అనేవి ఇతర స్తంభాలు' అని వివరించారు.

ప్రజా హక్కుల పరిరక్షణే కూటమి లక్ష్యం

'మనం మన భారత రిపబ్లిక్ లౌకిక ప్రజాస్వామ్య స్వభావాన్ని కాపాడుకోగలమా లేక అది మరింతగా హరించుకుపోవడాన్ని అనుమతిస్తామా? ప్రస్తుత పరిస్థితుల్లో ఇవే ముఖ్యమైన అంశాలు' అని ఏచూరి చెప్పారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికే ఇండియా కూటమి ఏర్పడిందని ఆయన తెలిపారు. కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ప్రజల్లో లోతైన పునాదులు ఉన్నాయని అన్నారు. 'రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజల మానవ-పౌర స్వేచ్ఛ హక్కులను పరిరక్షించి, వాటిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఇప్పుడు ఉంది. ఆ ఉద్దేశంతోనే ఇండియా కూటమి ఏర్పడింది. ప్రజల ...6లో

స్వేచ్ఛాయుత ఎన్నికలే ప్రధానం

370 స్థానాలు గెలుచుకోవాలన్న బీజేపీ లక్ష్యం గురించి ప్రశ్నించగా ఎన్నికలు ఎంత స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా జరుగుతాయన్న విషయంపై అది ఆధారపడి ఉంటుందని ఏచూరి తెలిపారు. 'ఎన్నికలు స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా జరుగుతాయా లేదా అనే దానిపై అది ఆధారపడి ఉంటుంది. ఎన్నికల బాండ్లు, పీఎం కేర్స్...ఇలా అన్నింటి నుండి వారికి కోట్లాది రూపాయలు వచ్చాయి. ప్రపంచంలోనే ఇవి అత్యంత ఖరీదైన ఎన్నికలు కాబోతున్నాయి. ఈవీఎంలపై కూడా అనేక అనుమానాలు ఉన్నాయి. వీవీపాట్లు, ఈవీఎంలపై సందేహాలు నివృత్తి చేసుకునేందుకు ఎన్నికల కమిషన్‌ను కలవాలని మా పార్టీ ప్రతినిధి బృందం భావించింది. అయితే విచారకరమైన విషయమేమంటే ఎన్నికల కమిషన్ మా అభ్యర్థనను అంగీకరించలేదు. ఇక్కడ అన్నీ ప్రశ్నలే. స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా ఎన్నికలు జరగడమంటే అందరికీ సమానావకాశాలు లభించడం. అయితే ఇక్కడ అలా లేదు. ఇవాళ కూడా ప్రభుత్వ విమానాలను దుర్వినియోగం చేస్తున్నారు. రాజకీయ సభలకు ప్రధానిని, ఇతర నాయకులను తీసికెళ్లడానికి సాయుధ దళాల హెలికాప్టర్లు వాడుతున్నారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్.వీరయ్య



భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఎండీ జహంగీర్
మిగతా 16 స్థానాల్లో ఎవరికి మద్దతివ్వాలో త్వరలో నిర్ణయం
- కాంగ్రెస్ ప్రతిపాదిస్తే ఆ మూడు చోట్ల ఎక్కడి నుంచైనా పోటీచేస్తాం
- కులాల ప్రాతిపదికన కార్పొరేషన్లు సరికాదు
- మిగతా గ్యారంటీలనూ అమలు చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య

వివరాలు 3లో

రాష్ట్ర గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం
హాజరైన సీఎం రేవంత్, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, సీఎస్, మంత్రులు


గవర్నర్‌గా ప్రమాణం స్వీకారం చేస్తున్న సీపీ రాధాకృష్ణన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. అనంతరం గవర్నర్‌తో సీఎం రేవంత్ ఏకాంతంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక తదితర అంశాలపై సీఎం ఆయనకు వివరించినట్టు సమాచారం. రాష్ట్రానికి మూడో గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ వ్యవహరించనున్నారు.

ముగ్గురు గవర్నర్లు తమిళులే!

తెలంగాణ ఆవిర్భావం నుంచి ...13లో

తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



- 102 లోక్‌సభ స్థానాలు, 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు
- సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు
- ఏప్రిల్ 19న పోలింగ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఏప్రిల్ 19న పోలింగ్ జరగనున్న లోక్‌సభ తొలి విడత ఎన్నికల కోసం, సిక్కిం (32 స్థానాలు), అరుణాచల్ ప్రదేశ్ (60 స్థానాలు) అసెంబ్లీ ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ ...13లో

వైద్యారోగ్య శాఖలో 5,348 పోస్టుల భర్తీకి పచ్చజెండా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వైద్యారోగ్యశాఖలో 5,348 పోస్టుల భర్తీకి సర్కారు పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి జీవో విడుదల చేశారు. ప్రజారోగ్యం, ఆయుష్, డీసీఏ, ఐపీఎం, డీఎంఈ, వైద్య విధాన పరిషత్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతులు జారీ చేశారు. వైద్యారోగ్య సర్వీసుల నియామక బోర్డు ద్వారా నేరుగా ఉద్యోగాల భర్తీ చేపట్టాలని జీవోలో సూచించారు. ఇందుకోసం ...13లో

ముఖ్యమంత్రి గారూ..
- రైతులంటే.. మీకు ఎందుకంత చిన్నచూపు..? : కేటీఆర్ ట్వీట్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'రైతులంటే మీకు ఎందుకంత చిన్నచూపు?' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం ఆయన ట్వీట్ చేశారు. పంటలు ఎండుతున్నా పట్టించుకోవటం లేదు..వడగండ్లు ముంచెత్తినా సీఎం కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప.. ...13లో

డెడ్ స్టోరేజీకి కడెం ప్రాజెక్టు
నాడు రైతులకు వరప్రదాయని..నేడు నీరందించలేని దుస్థితి..
- డెడ్ స్టోరేజీకి చేరిన కడెం ప్రాజెక్టు
- చివరికి క్రాప్ హాలిడే ప్రకటించిన అధికారులు..!
- ప్రాజెక్టులో ప్రస్తుతం 2.96టీఎంసీలే నీటి నిల్వ
- భారీ వరదలు వచ్చినా నీరు నిల్వని పరిస్థితి
- సాగులోకి రాని పంటలు..బీళ్లుగా మారిన పొలాలు
- బీజేపీ ఎంపీ గెలిచినా ప్రాజెక్టు అభివృద్ధికి నిధులివ్వని కేంద్రం





నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి (ఎమ్.సురేశ్)

రైతులకు వరప్రదాయనిగా ఉన్న కడెం ప్రాజెక్టు.. నేడు రైతులకు నీరందించలేని దుస్థితికి చేరింది. ప్రతి ఏటా రెండు పంటలకు సరిపడా నీరందిస్తూ.. కర్షకులకు తోడుగా నిలిచే ఈ ప్రాజెక్టు దయనీయ స్థితికి చేరింది. దీనకంతటికీ పాలకులు.. అధికారుల నిర్లక్ష్యమే కారణం. కుండపోత వర్షం, భారీగా వరద వచ్చి ప్రాజెక్టులో నిలిచినా ఆ నీటిని నిల్వ చేసుకునేందుకు గత ప్రభుత్వంలో అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో కిందికిపోవాల్సి వచ్చింది. నీరంతా వర్షాకాలంలోనే వెళ్లిపోవడంతో ప్రస్తుత యాసంగి పంటలకు నీరందించలేని దుస్థితిలో కడెం ప్రాజెక్టు ఉంది. చివరికి పంటలు వేయొద్దని అధికారులు ప్రకటించాల్సి వచ్చింది. కడెం ప్రాజెక్టుకే క్రాప్ హాలిడే ప్రకటించారు.. ప్రాజెక్టు ఉన్నా నీరు ...13లో

కార్యాలయాల్లేవు.. సిబ్బంది లేరు

గందరగోళంగా వైద్యారోగ్య శాఖ జోన్లు

- జీహెచ్ఎంసీ ప్రకారం జోన్లుగా విభజన
- అసెంబ్లీ ఎన్నికల కోడ్‌తో తదుపరి ప్రక్రియకు బ్రేక్
- నిలిచిన సిబ్బంది కేటాయింపు
- పెండింగ్‌లో పెట్టిన కొత్త సర్కార్
- 142 జీవోను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న మెడికల్ యూనియన్లు
- ఖైరతాబాద్ డీఎంఅండ్‌హెచ్ఓకు అదనపు బాధ్యతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

"కూర్చోవడానికి ఆఫీసుల్లేవు. చేయడానికి పని లేదు. పని చేయించుకోవడానికి సిబ్బంది లేరు. పర్యవేక్షణ లేదు. సమస్యలను తెలుసుకోలేరు. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నా వివరాలు ఇవ్వలేరు. తనిఖీ చేయడానికి పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాలు లేవు. రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్ చేయడానికి ప్రయివేటు ఆస్పత్రులు, ల్యాబ్స్ లేవు. వచ్చామా..? వెళ్లామా..? అన్నట్టుగా కేవలం డీఎంఅండ్‌హెచ్ఓ అనే పోస్టుతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది". ఇదీ గ్రేటర్ హైదరాబాద్‌లోని నూతన డీఎంఅండ్‌హెచ్ఓల పరిస్థితి. గత సర్కార్ నిర్లక్ష్యం, ప్రస్తుత సర్కార్ స్పష్టత లేమితో గ్రేటర్ వైద్య, ఆరోగ్యశాఖ విభజన లక్ష్యం నీరుగారుతోంది.

గ్రేటర్ హైదరాబాద్‌లో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని అప్పటి బీఆర్ఎస్ సర్కార్ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల స్థాయిలో ఉన్న వైద్యారోగ్య శాఖను విభజించింది. జీహెచ్ఎంసీ పద్ధతి ప్రకారం ఆరు జోన్లుగా ఏర్పాటు చేసింది. మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల రూరల్ పరిధికి మినహాయింపునిస్తూ.. నూతనంగా ఆరు జోన్లను చేసింది. దేశంలోని ప్రధాన నగరాల్లో కొనసాగిస్తున్న విధానాన్నే తెలంగాణలోనూ అమలు చేసింది. ప్రజలకు వైద్య సేవలు దగ్గరయ్యే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో గత సర్కార్ ఈ నూతన జోన్లకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జోన్‌కు ఒక్కరు చొప్పున ఆరుగురు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను నియమించింది. దాంతో ప్రస్తుత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఒత్తిడి తగ్గి, పర్యవేక్షణ సులభమవుతుందని అప్పటి సర్కార్ భావించింది. కానీ ఆమేరకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోవడం.. ఈ లోపు అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో అందుకు అనుగుణంగా అడుగులు పడకపోవడంతో సమస్యలు తలెత్తాయి.

జోన్ల విభజన ఇలా..

హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖను సికింద్రాబాద్, ఖైరతాబాద్, చార్మినార్ జోన్లుగా విభజించారు. రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో రూరల్ ప్రాంతాన్ని మినహాయిస్తూ ఎల్బీనగర్, శేరిలింగంపల్లి జోన్లుగా, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రూరల్ ప్రాంతాన్ని మినహాయిస్తూ కూకట్‌పల్లి జోన్‌గా ఏర్పాటు చేశారు. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి రూరల్ ప్రాంతాలకు ఇది వరకు ఉన్న డీఎంఅండ్‌హెచ్ఓలను అలాగే కొనసాగిస్తూ విభజించిన ఆరు జోన్లకు ఆరుగురు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను నియమించారు. గతేడాది జులైలో నూతన జోన్లకు ఆమోదం లభించగా.. అందుకు అనుగుణంగా సిబ్బందిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసింది. ఒక్కో జోన్‌కు 21 మంది సిబ్బందిని కేటాయించాల్సి ఉంది. ఆ తర్వాత కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రావడంతో పరిస్థితులు మారిపోయాయి. నూతన డీఎంఅండ్‌హెచ్ఓలు ఈ విషయాన్ని సర్కార్ దృష్టికి తీసుకెళ్లడంతో కొంత గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. మేజర్ మెడికల్ యూనియన్లతోపాటు, ఐఎన్‌టీయూసీ (అధికార కాంగ్రెస్) యూనియన్ సైతం ఈ 142 జీవోను మొదటి నుంచీ వ్యతిరేకిస్తూ వచ్చింది. కొత్త సర్కార్ ఏర్పాటు తర్వాత డీహెచ్, ఆయా జిల్లాలోని డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయాల ఎదుట ధర్నాలు, నిరసనలు చేసి వినతిపత్రాలు అందజేశారు. కొందరు వ్యతిరేకించడం, కొందరు మద్దతు ఇవ్వడంతో సర్కార్ ఈ జోన్ల ప్రక్రియను పెండింగ్‌లో పెట్టింది.

ఖైరతాబాద్ డీఎంహెచ్ఓకు అదనపు బాధ్యతలు

జోన్ల విభజన జరిగి సిబ్బంది, ప్రాథమిక కేంద్రాలు లేకపోవడంతో నూతన డీఎంఅండ్‌హెచ్ఓలు కేవలం సీటుకే పరిమితమయ్యారు. ఇలా దాదాపు ఎనిమిది నెలలు గడిచింది. ఖైరతాబాద్ డీఎంఅండ్‌హెచ్ఓగా నియమితులైన పుట్ల శ్రీనివాస్‌కు ఇటీవల సిద్దిపేట డీఎంఅండ్‌హెచ్ఓగా అదనపు బాధ్యతలు కేటాయించగా.. మిగతా ఐదుగురు మాత్రం ఇలాగే ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీరంతా ఏం చేయాలో.. ఎవరితో చెప్పుకోవాలో తెలియక అయోమయంలో పడ్డారు.

సహకారం లభించడం లేదు

ఓ నూతన డీఎంఅండ్‌హెచ్ఓ

జీహెచ్ఎంసీని జోన్లుగా విభజించి నూతన డీఎంఅండ్‌హెచ్ఓలను ఏర్పాటు చేయడం హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల డీఎంఅండ్‌హెచ్ఓలకు ఇష్టం లేదు. నెలలు గడుస్తున్నా.. కొత్త వారమైన తమకు పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాలు కేటాయించడం లేదు. ప్రయివేటు ఆస్పత్రులు, ల్యాబ్స్ రెన్యువల్స్ బాధ్యతలను కూడా మాకు అప్పగించ లేదు. నాకు దాదాపు 8 నెలలుగా వేతనం రావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 142 జీవోపై స్పష్టత ఇవ్వాలి.

పండ్లపై రసాయనాలు..

కృత్రిమంగా మగ్గబెడుతున్న ముఠా అరెస్ట్

- ఆరు చోట్ల తనిఖీలు.. ఐదు కేసులు నమోదు : వివరాలు వెల్లడించిన టాస్క్‌ఫోర్స్ డీసీపీ రేష్మి పెరుమాళ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజారోగ్యాన్ని పట్టించుకోకుండా, సంపాదనే ధ్యేయంగా రసాయనాలతో మామిడి కాయలను కృత్రిమంగా మగ్గబెడుతున్న వ్యాపారులపై టాస్క్‌ఫోర్సు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఫుడ్‌కంట్రోలర్ అధికారులతో కలిసి సౌత్‌వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు నగరంలోని పలుప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో నగరంలో ఆరుచోట్ల తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. వారి నుంచి రూ.12,61,000 విలువగల మామిడి పండ్లతోపాటు వివిధ రసాయనాలు, వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్ బాలాజీరాజు, అదనపు డీసీపీ శ్రీనివాస్‌రావుతో కలిసి టాస్క్‌ఫోర్సు డీసీపీ రేష్మి పెరుమాళ్ నిందితుల వివరాలు తెలిపారు. మంగళ్‌ఘాట్‌కు చెందిన ఇ.రామేశ్వర్, ఆసిఫ్‌నగర్‌కు చెందిన ఇర్ఫాన్ ఖాన్, ఆఘాపూర్‌కు చెందిన ఎండీ హుస్సేయిన్, బహద్దూర్‌పురాకు చెందిన సయ్యద్ జహూర్, చార్మినార్‌కు చెందిన సయ్యద్ మాస్తాన్, భవానీనగర్‌కు చెందిన సయ్యద్ అస్లాం, మొఘల్‌పురాకు చెందిన సయ్యద్ సాదుల్లా నగరంలో పండ్లవ్యాపారం చేస్తున్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పండ్లను తీసుకొచ్చి గోదాముల్లో నిల్వచేస్తున్నారు. కార్బైడ్, ఇథిలీన్‌తో పండ్లను కృత్రిమంగా మగ్గబెడుతున్నారు. రెండు మూడ్రోజుల్లో మక్కాల్సిన పండ్లు కార్బైడ్, ఇథిలీన్ రసాయనాలతో ఒక్క రోజులోనే మక్కుతున్నాయి. వాటిని మార్కెట్‌లో సరఫరా చేస్తున్నారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి నగరంలో పలుచోట్ల దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నిందితులను అరెస్టు చేసి వారిపై కేసులు నమోదు చేశారు. నగరంలో మొత్తం 12 గోడౌన్లలో మామిడిపండ్లను కృతిమంగా మాగపెడుతున్నట్టు గుర్తించారు.

వ్యాపారులు సరఫరాదారులు కృత్రిమంగా పండ్లను మగ్గపెట్టొద్దని, రసాయనాలతో పండ్లను మగ్గపెడితే కేసులు నమోదు చేస్తామని డీసీపీ హెచ్చరించారు. గతంలో ఇదే తరహాలో రసాయనాలు ఉపయోగించి పండ్లను మగ్గపెట్టినట్టు గుర్తించామని జీహెచ్ఎంసీ ఫుడ్‌కంట్రోలర్ బాలాజీరాజు తెలిపారు.

రసాయనాలతో పండ్లను మగ్గపెడితే వాటిని తిన్నవారికి ఊపిరితిత్తుల సమస్యలతోపాటు క్యాన్సర్ ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. వారం రోజుల నుంచి టాస్క్‌ఫోర్సు పోలీసులతో కలిసి నగరంలో హెూల్‌సేల్ పండ్ల వ్యాపారులు, గోదాములపై దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యాపారులు దురాశకు పోవద్దని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనలు పాటించాలని సూచించారు.

లేనిపక్షంలో సెక్షన్ 59 ప్రకారం కేసులు నమోదు చేస్తామని, దాంతో జైలు శిక్షతోపాటు రూ. ఐదు లక్షల జరిమానా విధించే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు బి.బాలస్వామి, షేక్ జాకీర్ హుస్సేయిన్, నాగరాజు తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికులపై కౌన్సిలర్ భర్త దాడి దుర్మార్గం

- అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కార్మికులపై దాడికి పాల్పడిన కౌన్సిలర్ భర్తపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు భాస్కర్, ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ యర్రా నర్సింహులు, రాష్ట్ర కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. 'మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు ఎర్రవెల్లి తండా పిల్లలమర్రి దగ్గర మున్సిపల్ కార్మికులైన మహమ్మద్ మోసిన్, చిన్న అనే కార్మికులు ఎల్ఈడీ లైట్లు వేయడానికి వెళ్ళగా ఎర్రవెల్లి తండాలోని కాలనీవాసులు కాలనీలో లైట్లు పోయి చాలా రోజులైనా ఎందుకు వేయలేదని ప్రశ్నించగా..మునిసిపాలిటీ నుంచి లైట్లు వస్తే మేము వేసేవాళ్ళమని కార్మికులు సమాధానం ఇచ్చారన్నారు. దీనిపై కౌన్సిలర్ జంగమ్మ భర్త పాపారాయుడు ఆవేశంగా వచ్చి కార్మికులను అసభ్య పదజాలంతో తిడుతూ వారిని కట్టెతో విపరీతంగా కొట్టి గాయపర్చారని తెలిపారు. దాడికి తట్టుకోలేక పారిపోవడానికి ప్రయత్నిస్తే కార్మికులను వెంబడించి కొట్టారని పేర్కొన్నారు. కార్మికులిద్దరూ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కేసు నమోదు చేసి దోషులను కఠినంగా శిక్షించాలనీ, దాడికి పాల్పడ్డ వ్యక్తులను అరెస్టు చేయాలనీ, కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

- వేం నరేందర్‌రెడ్డికి టీపీడీపీఎంఏ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని టీపీడీపీఎంఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శి యాద రామకృష్ణ నేతృత్వంలో బుధవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న టోకెన్లను విడుదల చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ప్రయివేటు కాలేజీ యాజమాన్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న టోకెన్లను విడుదల చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీడీపీఎంఏ వర్కింగ్ ప్రెసిడెంట్ పరమేశ్వర్, కోశాధికారి శంకర్, ఉపాధ్యక్షులు జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్‌లో విద్యార్థుల ఆందోళన

- పరీక్ష ఫీజుకు.. హాస్టల్ ఫీజులతో ముడిపెట్టడం సరికాదు
- పరీక్ష ఫీజు చెల్లింపుకు అనుమతించాలని డిమాండ్
- ప్రిన్సిపాల్ చాంబర్ వద్ద ధర్నా



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

వసతి గృహాల ఫీజుకు సంబంధం లేకుండా పరీక్ష ఫీజు చెల్లింపునకు అనుమతించాలని హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ విద్యార్థులు డిమాండ్ చేశారు. బుధవారం జేఎన్‌టీయూహెచ్‌లోని సీఈఎస్‌టీహెచ్ ప్రిన్సిపాల్ చాంబర్ వద్ద విద్యార్థులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు చల్లా రామకృష్ణ, రాహుల్ నాయక్ మాట్లాడుతూ.. జేఎన్‌టీయూలో పరీక్ష ఫీజులను హాస్టల్ ఫీజులతో ముడిపెట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ చార్జీలను కూడా విద్యార్థుల దగ్గర నుంచి వసూలు చేయడంతో పేద విద్యార్థుల మీద ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఫలితాలు విడుదల చేసిన మరుసటి రోజు నుంచి లేట్ ఫీజు వసూలు చేస్తున్నారని తెలిపారు. వెంటనే 3-1 సప్లిమెంటరీకి ఆలస్య రుసుమును తొలగించి,3-2 రెగ్యులర్ ఫీజును హాస్టల్ ఫీజుకు ముడి పెట్టకుండా తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రంజీత్, ఆదిత్య, శివకృష్ణ, బ్రహ్మం, సిద్దార్థ, చరణ్, కార్తీక్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ కల్పనలో కానరాని పురోగతి

స్వయం ఉపాధిని వెతుక్కుంటున్న ప్రజలు

- కుటుంబానికి సహాయకారుల పాత్రలో మహిళలు
- పైసా ప్రతిఫలం లేకున్నా తప్పని చాకిరీ



న్యూఢిల్లీ : దేశంలో ఉద్యోగ కల్పనలో వృద్ధి కన్పించడం లేదు. ఫలితంగా ప్రజలు స్వయం ఉపాధికి దారులు వెతుక్కుంటున్నారు. మరికొందరు మహిళలు కుటుంబంలో జీతం భత్యం లేని వెట్టి చాకిరీ చేస్తున్నారు. మరోవైపు గత ఐదు సంవత్సరాల కాలంలో కార్మికుల వాస్తవ వేతనాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా స్థిరంగా ఉన్నాయి. న్యాయం, సామరస్యం, రాజ్యాంగ విలువల కోసం కృషి చేస్తున్న పౌర సమాజ బృందం 'బహుత్వ కర్నాటక' ఉపాధి, వేతనాలు, అసమానతల పేరిట రూపొందించిన నివేదికలో ఈ విషయాలను తెలియజేసింది. కుటుంబంలో వేతనాలు అనే ఊసే లేకుండా మహిళలు రాత్రింబవళ్లు కష్టపడాల్సి వస్తోంది. ఉద్యోగావకాశాలు లభించకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఇలాంటి వారి సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. ఐదేండ్ల క్రితం ప్రతి నలుగురు మహిళల్లో ఒకరు ఇలా 'ఉచితం'గా ఇంటి చాకిరీ చేసే వారు. ఇప్పుడు ప్రతి ముగ్గురిలో ఒకరు అలా చేయాల్సి వస్తోంది. కుటుంబంలో వేతనాలు లేకుండా పని చేస్తున్న వారిని అంతర్జాతీయ కార్మిక సంస్థ కుటుంబ కార్మికులకు సహాయకారులుగా అభివర్ణించింది. కుటుంబంలో ఎవరైనా దుకాణమో లేదా వ్యాపారమో నిర్వహిస్తుంటే వారికి చేదోడువాదోడుగా ఉండడమే వీరి పని. ఇందుకోసం వీరికి ప్రత్యేకంగా వేతనమంటూ ఉండదు. కొందరు మహిళలు కుటుంబంలో ఎవరైనా ఉద్యోగం చేస్తుంటే వారికి సహాయపడుతూ ఉంటారు. అయితే వీరికి కూడా వేతనమంటూ ఏదీ ఉండదు. అంటే వీరు చేసే పనికి వేతనమో లేదా జీతమో ఉండదన్న మాట. తృణమో ఫణమో...అంతే ఇలాంటి వారికి అప్పుడప్పుడూ తృణమో ఫణమో లభిస్తూ ఉంటుంది. ఉద్యోగాలు చేస్తున్న కుటుంబ సభ్యులు అరుదుగా వీరికి కొంత సొమ్ము ఇస్తుంటారు. వ్యాపారంలో లాభం వచ్చినప్పుడు కూడా వీరి చేతిలో డబ్బు పెడతారు. అయితే వ్యాపారానికి సంబంధించిన విధానపరమైన నిర్ణయాలలో వీరి పాత్ర ఏమీ ఉండదు. వీరు చేసే పనిని ఉద్యోగంగా అంతర్జాతీయ కార్మిక సంస్థ గుర్తించదు. వ్యవసాయంలో, కుటుంబాలు నిర్వహించే వ్యాపారంలో సాయపడే మహిళా సభ్యులు ఈ కేటగిరీ కిందికి వస్తారు.



వాస్తవాల దూరంగా నిటీ ఆయోగ్ నివేదిక

2011-12లో 22 శాతంగా ఉన్న పేదరికం 2022-23 నాటికి 5% తగ్గిందని నిటి ఆయోగ్ చెబుతోంది. అయితే 'బహుత్వ కర్నాటక' సంస్థ ఇచ్చిన నివేదిక దీనికి భిన్నంగా ఉంది. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్), ఉపాధి-నిరుద్యోగ సర్వే (ఇప్పుడు చేయడం లేదు) నుండి తీసుకున్న సమాచారాన్ని క్రోడీకరించి ఈ నివేదికను రూపొందించారు. 2014లో అధికారంలోకి రావడానికి ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. అయితే 2022-23లో 25 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పట్టభద్రుల్లో 42% మంది నిరుద్యోగులుగానే ఉన్నారని ఈ నివేదిక చెబుతోంది. గత ఏడాది కూడా పట్టభద్రుల్లో నిరుద్యోగుల స్థాయి అధికంగానే ఉన్నదని నివేదిక రచయితల్లో ఒకరైన విద్యావేత్త రాజేంద్రన్ నారాయణన్ తెలిపారు.

స్వయం ఉపాధి వెదుకుతూ..

2011-12, 2022-23 మధ్యకాలంలో కార్మికుల్లో స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య పెరిగింది. 2011-12లో దేశంలోని కార్మికుల్లో పురుషుల్లో 51.5 శాతం, మహిళల్లో 56.5 శాతం స్వయం ఉపాధి పొందిన వారే. వీరి సంఖ్య 2022-23 నాటికి 53.4 శాతం, 64.3 శాతానికి పెరిగింది. పేద కుటుంబాల ఆదాయాల్లో ఏ మాత్రం పెరుగుదల లేకుండా స్థిరంగా ఉండడంతో మహిళలు ఎలాంటి ఆర్థిక ప్రతిఫలం లేకున్నా వ్యవసాయంలోనో లేదా దుకాణాల్లోనో సహాయకారులుగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని నివేదిక తెలిపింది.

సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పద్మారావు గౌడ్?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా స్థానిక శాసన సభ్యులు పద్మారావు గౌడ్ పేరు ఖరారు చేసినట్టు తెలుస్తోంది. పార్టీలో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం అధినేత కేసీఆర్ ఆయన అభ్యర్థిత్వం వైపు మొగ్గు చూపినట్టు సమాచారం. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌తో కలిసి నడిచారు. అలాగే పార్టీ పట్ల ఆయన చివరి వరకు విధేయతతో ఉన్న నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో ఆయనే సరైన అభ్యర్థని బరిలో దించేందుకు సిద్ధం చేసినట్లు పార్టీ వర్గాలంటున్నాయి. ఒకటి రెండు రోజుల్లో ఆయన పేరును అధికారికంగా ప్రకటించనున్నట్టు సమాచారం.

మే 24కు పాలిసెట్ వాయిదా

ఎస్‌బీటీఈటీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పాలిటెక్నిక్, డిప్లొమా, వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్-2024 రాతపరీక్షలను వాయిదా వేస్తున్నట్టు రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి (ఎస్‌బీటీఈటీ) ప్రకటించింది. ఈ మేరకు ఎస్‌బీటీఈటీ కార్యదర్శి, పాలిసెట్ కన్వీనర్ పుల్లయ్య బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మే 17న నిర్వహించ తలపెట్టిన పాలిసెట్‌ను అదేనెల 24వ తేదీకి వాయిదా వేశామని తెలిపారు. ఇతర వివరాల కోసం అభ్యర్థులు polycet.sbtet.telangana.gov.in వెబ్‌సైట్‌ను చూడాలని సూచించారు. సందేహాల కోసం 040-23222192 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పంట నష్టం ఎకరాకు రూ.10 వేలు చెల్లించాలి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల పరిహారం చెల్లించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వడగండ్ల వాన, అకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు బాధలో ఉంటే ఒక్క మంత్రి కూడా వారికి భరోసా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది అకాల వర్షాల వల్ల వికారాబాద్, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతింటే తమ ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేలు చెల్లించిందని గుర్తు చేశారు. ఈ యేడాది ఆదిలాబాద్, సిద్దిపేట, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయనీ, అందువల్ల రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. రెండు నెలలు గడుస్తున్నా రైతులకు రైతు బంధు జమచేయని రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లకు మాత్రం టంచన్‌గా బిల్లులు చెల్లిస్తోందని ఆరోపించారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు.

క్రీడా రంగంలో విద్యార్థులను ప్రోత్సహించాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు

- నిజాం కళాశాలలో క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులను క్రీడా రంగంలో ప్రభుత్వం ప్రోత్సహించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ అధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ నినాదంతో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం హైదరాబాద్ నిజాం కాలేజీలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువతలో ఐక్యత కోసం క్రికెట్, ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగంలో నైపుణ్యం కలిగిన విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. నేడు దేశం ఎదుర్కొంటున్న సామాజిక వివక్షతలకు వ్యతిరేకంగా, కులం, మతం పేరుతో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. భగత్‌సింగ్ కోరుకున్న అసమానతలు, వివక్షలు లేని సమాజాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జావేద్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, అశోక్ రెడ్డి, నిజాం కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు విగ్నేష్, అభిమన్యు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ముప్పు

జమిలిపై పెరుగుతున్న ఆందోళన

- ప్రజాస్వామ్యం మనుగడ ప్రశ్నార్థకం
- స్థానిక ప్రాధాన్యతలకు తగ్గనున్న ప్రాముఖ్యత
- ప్రభుత్వంలో లోపించనున్న జవాబుదారీతనం
- ప్రతిపక్షాలకు ఇబ్బందికరమే

న్యూఢిల్లీ : జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నివేదిక అందజేసింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు అందజేసిన ఈ నివేదిక 'ఒకే దేశం ఒకే ఎన్నిక' భావనకు మద్దతు తెలిపింది. జమిలి ఎన్నికల కారణంగా పరిపాలనా సంబంధమైన ప్రక్రియలను క్రమబద్ధీకరించవచ్చునని, ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చునని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే మరోవైపు వైవిధ్యభరితమైన రాజకీయ యవనిక ప్రమాదంలో పడుతుందన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.

రాష్ట్రాల శాసనసభలకు, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గుతుందన్న మాట నిజమే. ప్రస్తుతం దేశంలో ప్రతి ఏటా ఎక్కడో ఒక చోట ఏదో ఒక ఎన్నిక జరుగుతోంది. దీనివల్ల ప్రజాధనం పెద్ద ఎత్తున ఖర్చవుతోంది. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న రాజకీయ పార్టీలకు ఈ పద్ధతి ప్రయోజనకరంగానే ఉంటుంది. అదే సమయంలో ఈ విధానం కొన్ని విషయాలలో ప్రమాదకరమైన సంకేతాలు అందిస్తోంది.

నిరంకుశత్వం ప్రబలుతుంది

పాలకుల్లో నిరంకుశ ధోరణులు ప్రబలంగా ఉన్నప్పుడు జమిలి ఎన్నికల నిర్వహణ అభిలషణీయం కాదు. దేశంలో ఐదు సంవత్సరాల పాటు ఎక్కడా ఎన్నికలే లేకుంటే ప్రజాస్వామ్యం మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. పాలకులు పరిపాలనను గాలికి వదిలేసి నియంతలుగా మారతారు. ఐదు సంవత్సరాల వరకూ తమను ఎవరూ ఏమీ చేయలేరన్న ధీమా వారిలో ఏర్పడుతుంది. అహంకారం పెరుగుతుంది. కేవలం ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయన్న కారణంతో రాజకీయ బహుళత్వం, ప్రజాస్వామిక పాలనపై ఈ విధానం చూపే దుష్ప్రభావాన్ని విస్మరించకూడదు. ఒకవేళ జమిలి ఎన్నికలు నిర్వహించాలని అనుకుంటే ఆ మార్పుపై సమగ్ర చర్చలు, సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉంది. కానీ ఆ ప్రక్రియ సరిగా జరగలేదనే చెప్పాలి. కొన్ని పార్టీలు, సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను ప్రభుత్వం ఖాతరు చేయలేదు.

స్థానిక సమస్యలు మరుగున పడతాయి

దేశంలో జరిగే వివిధ ఎన్నికల్లో సందర్భాన్ని బట్టి జాతీయ, ప్రాంతీయ అంశాలకు ప్రాధాన్యత లభిస్తూ ఉంటుంది. అయితే జమిలి ఎన్నికల నిర్వహణతో స్థానిక ప్రాధాన్యతలకు ప్రాముఖ్యత తగ్గిపోతుంది. అసెంబ్లీ ఎన్నికలు వచ్చినప్పుడు ఓటర్లు ఆయా పార్టీల ప్రాంతీయ పనితీరు ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారు. జాతీయ అంశాలకు వారు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వరు.



జమిలి ఎన్నికలపై గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ప్రధాని మోడీ, బీజేపీ అనుసరించే వ్యూహంపై అందరి దృష్టి నిలిచి ఉంది. అధికారం కేంద్రీకృతం కావాలన్నదే కమలదళం ఎత్తుగడ. ప్రతి ఓటు పైనా మోడీ సంతకం ఉండాలన్నదే దాని అజెండా. ఇప్పుడు ఎన్నికల డ్రామాకు తెర లేచింది. భారత ప్రజాస్వామ్య వేదిక తదుపరి చర్య కోసం ఎదురు చూస్తోంది. జమిలి ఎన్నికలపై బీజేపీ చేస్తున్న హడావిడి పరిపాలనను నూతన శిఖరాలకు చేరుస్తుందా లేక ప్రాంతీయ స్వతంత్రతపై కన్పిస్తున్న వెలుగును మసకబారుస్తుందా అన్నది వేచి చూడాల్సిందే.

ఉదాహరణకు రాష్ట్ర ఎన్నికల్లో ఢిల్లీ నియోజకవర్గ ప్రజలు ఆమ్‌ఆద్మీ పార్టీని గెలిపించారు. అదే పార్లమెంటరీ ఎన్నికల్లో వేరే పార్టీలకు ఓటేశారు. లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పుడు స్థానిక సమస్యలు, ఇతర అంశాలు మరుగున పడతాయి. బీజేపీ తన ఎన్నికల ప్రచారంలో ఎక్కువగా దేశాభివృద్ధిని ప్రస్తావిస్తూ ఉంటుంది. ప్రాంతీయ అంశాలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వదు. ఇది ఓ రకంగా అమెరికాలో అమలులో ఉన్న అధ్యక్ష తరహా ఎన్నికల ప్రక్రియకు దారితీస్తుంది. ఫలితంగా ఒకే పార్టీ ఏకఛత్రాధిపత్యాన్ని చెలాయించే ప్రమాదం ఉంది. జాతీయ అజెండా మాటున స్థానిక అంశాలను విస్మరించడం ప్రజాస్వామ్య మూలాలకే విఘాతం కలిగిస్తుంది.

అధికార పార్టీలకే ప్రయోజనం

ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం జాతీయ లేదా ప్రాంతీయ ఆధిపత్యం చెలాయించే పార్టీలకు ఉపయోగకరంగా ఉంటుంది. జమిలి ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ఈ ధోరణి కన్పిస్తుంది. ఈ విధానం కింద కేంద్రంలో అధికారంలో ఉండే బీజేపీ వంటి పార్టీలు ఓ వెలుగు వెలుగుతాయి. రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ప్రాంతీయ పార్టీల హవా కొనసాగుతుంది. లోక్‌సభ ఎన్నికల్లో పూర్వవైభవం సాధించాలని కలలు కంటున్న కాంగ్రెస్ పార్టీకి ఈ తరహా ఎన్నికలు ఇబ్బందికరమే. అదే విధంగా రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీతో తలపడి గెలవడం కష్టమవుతుంది. జమిలి ఎన్నికలు ఎప్పుడూ అధికారంలో ఉన్న పార్టీకే మేలు చేకూరుస్తాయన్నది సుస్పష్టం. 1967లో జరిగిన ఎన్నికల్లోనూ, 2014, 2019లో కొన్ని రాష్ట్రాల శాసనసభలకు, లోక్‌సభకు ఒకేసారి జరిగిన ఎన్నికల్లోనూ జరిగింది అదే.

ఫెడరలిజంకు సవాలు

జమిలి ఎన్నికలు ఫెడరలిజంకు సవాలుగా పరిణమిస్తాయి. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని, ప్రజాస్వామ్య ప్రక్రియను అవి నీరుకారుస్తాయి. లోక్‌సభ అయినా లేదా ఏ రాష్ట్ర శాసనసభ అయినా పదవీకాలం ముగియక ముందే రద్దయితే అక్కడ ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. రాష్ట్రపతి పాలన విధించే ప్రమాదమూ ఉంది. ఇది రాష్ట్రాల సార్వభౌమత్వాన్ని హరిస్తుంది. ప్రజాస్వామ్య నిబంధనల్ని కాలరాస్తుంది. జమిలి ఎన్నికల విధానంలో తరచుగా ఎన్నికలు జరగవు కాబట్టి ప్రభుత్వంలో జవాబుదారీతనం లోపిస్తుంది. ఎన్నికైన ప్రజాప్రతినిధుల్లో కూడా ఉదాసీనత చోటుచేసుకుంటుంది. వారు ఓటర్లను పట్టించుకోరు. తాము ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతుంటారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం ఎన్నికల ప్రక్రియను కేంద్రీకృతం చేస్తుంది. ప్రాంతీయ గొంతుకలకు స్థానం లేకుండా పోతుంది. స్థానిక అవసరాలకు అనుగుణంగా పరిపాలన జరగదు.

భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఎండీ జహంగీర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఎండీ జహంగీర్‌ను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య ప్రకటించారు. ప్రజాసమస్యలపై పోరాడే ఆయన తమ అభ్యర్థిగా పోటీ చేస్తారని చెప్పారు. భువనగిరి జిల్లాలో అనేక సమస్యలపై జహంగీర్ పోరాటాలు చేశారని అన్నారు. మిగతా 16 స్థానాల్లో ఎవరికి మద్దతివ్వాలనే దానిపై ఇంకా కొంత సమయం వేచిచూసేందుకు పార్టీ నిర్ణయించిందన్నారు. దీనిపై హడావుడిగా ఇప్పుడే నిర్ణయం తీసుకోవద్దని అనుకున్నామని వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశాన్ని మంగళవారం టి జ్యోతి అధ్యక్షతన నిర్వహించామని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, రేవంత్‌రెడ్డి వంద రోజులపాలన, పార్లమెంటు ఎన్నికలు, పార్టీ వైఖరిపై చర్చించామని వివరించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీల్లో కొన్ని అమలు చేశారనీ, మిగిలిన వాటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సమస్యను పరిష్కరించాలని కోరారు. సీఎం దృష్టికి ఈ సమస్యను తెచ్చామనీ, కార్మికుల వేతనాలను పెంచకుండానే డీఏను మూలవేతనంలో కలుపుతూ ఉత్తర్వులిచ్చారని గుర్తు చేశారు. దాంతో కోటిమంది కార్మికులు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. కనీస వేతనాల జీవోలను సవరించాలని డిమాండ్ చేశారు. ధరణి బాధితుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఓయూ మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు చదువుమీద దృష్టి కేంద్రీకరించాలనీ, వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 69 కేంద్రాల్లో లక్ష కుటుంబాలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వారికి రూ.ఐదు లక్షలు ఇచ్చి, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. మూసీ సుందరీకరణ చేయడానికి ఎవరికీ అభ్యంతరం లేదన్నారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే తద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తే సంతోషమేనని అన్నారు. దాని పర్యవసానంగా కొన్ని పనులు చేయాలనీ, ముందు ఆ నీటిని శుద్ధి చేయాలని సూచించారు. మూసీ పరివాహక ప్రాంతం నుంచి కల్తీ ధాన్యం, కల్తీ కూరగాయలు, కల్తీ పాలు వస్తున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ పక్కన గడ్డి కోసుకునే వారు, ఆరిటాకులు అమ్ముకునేవారు, ఇండ్లు కోల్పోయే వారికి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కులాల ప్రాతిపదికన కార్పొరేషన్ల ఏర్పాటు సరైంది కాదన్నారు. గతంలో ఏర్పాటు చేసిన వాటికి వెనుకబాటుతనం, ఇతర కారణాలుండేవని గుర్తు చేశారు. కులవ్యవస్థను నిర్మూలించాల్సిన ప్రభుత్వం రెడ్డి, కమ్మ వంటి కులాల పేరుతో కార్పొరేషన్లను ఏర్పాటు చేసి దాన్ని కాపాడే పనిచేయొద్దని కోరారు. పొత్తులకు సంబంధించి కాంగ్రెస్ నుంచి తమకు ఎలాంటి ప్రతిపాదనలు రాలేదన్నారు. బీజేపీని వ్యతిరేకించే పార్టీలతో జాతీయస్థాయిలో ఇండియా కూటమి ఏర్పడిందని చెప్పారు. రాష్ట్రంలోనూ బీజేపీని ఓడించడమే తమ పార్టీ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం) కలిసి పనిచేస్తే బీజేపీ ఓడిపోతుందని చెప్పారు. ఖమ్మం, మహబూబాబాద్, భువనగిరి, నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గాల్లో తమకు బలముందన్నారు. భువనగిరి కాకుండా మిగతా మూడింటిలో ఎక్కడ పోటీ చేయాలని కాంగ్రెస్ ప్రతిపాదించినా తాము సిద్ధమని ప్రకటించారు. కలిసి పనిచేద్దామని బీఆర్ఎస్ నుంచి ప్రతిపాదన వస్తే ఏం చేయాలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. వందరోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినప్పుడు హామీ ఇచ్చారనీ, వాటిని పరిష్కరించాలని కోరారు.

సీపీఐ(ఎం)ను గెలిపించాలి : జహంగీర్



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించిన సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీలకు జహంగీర్ ధన్యవాదాలు చెప్పారు. ఇది చారిత్రక నియోజకవర్గమనీ, అక్కడ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందనీ, ఎంతో మంది అమరులయ్యారని అన్నారు. త్యాగాలు, చరిత్ర తెలిసిన ప్రాంతమని వివరించారు. కమ్యూనిస్టుల పోరాటాలతో వచ్చిన ఫలితాలను అనుభవించిన ప్రజలున్నారని చెప్పారు. చెట్టు, పుట్టను అడిగినా కమ్యూనిస్టుల చరిత్రను చెప్తాయన్నారు. సాగునీరు, తాగునీరు, విద్యావైద్యం, కాలుష్యం, మూసీ పరివాహక ప్రాంతం, ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్యలున్నాయని అన్నారు. దశాబ్దాలు మారినా అనేక మంది పాలకులు మారినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ప్రజా సమస్యలపై పార్లమెంటులో గళమెత్తే సీపీఐ(ఎం) అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు.

పేద కుటుంబం నుంచి వచ్చిన జహంగీర్ : చెరుపల్లి



పేద కుటుంబం నుంచి వచ్చిన జహంగీర్ 35 ఏండ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్నారని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు చెప్పారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో జనగామ, ఇబ్రహీంపట్నం, భువనగిరి, ఆలేరు, మునుగోడు, తుంగతుర్తి, నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గాలు కమ్యూనిస్టులకు కేంద్రాలని అన్నారు. గతంలో నకిరేకల్, తుంగతుర్తి, మునుగోడు, ఆలేరు, భువనగిరి, ఇబ్రహీంపట్నంలో కమ్యూనిస్టులు గెలిచారని గుర్తు చేశారు. నిబద్ధతతో పనిచేసే జహంగీర్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పేదరికం, కష్టాల నుంచి వచ్చిన ఆయనకు సమస్యలపై మంచి అవగాహన ఉందన్నారు. ప్రస్తుతం ఆయారాం, గాయారాంలు రాజకీయాల్లో ఉన్నారని చెప్పారు. తాను పార్ట్‌టైం రాజకీయ నాయకుడిని, ఫుల్ టైం బిజినెస్‌మెన్‌ని అంటూ ఎమ్మెల్యే మల్లారెడ్డి వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. రాజకీయాల్లో విలువలు భ్రష్టుపట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీలో అలాంటి వారికి టికెట్లు ఇచ్చే పరిస్థితి లేదన్నారు.

వలస కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి : జూలకంటి



ప్రజలు వలసపోతున్నారనీ, వాటిని ఆపి ఉపాధి అవకాశాలను కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారిని ఆదుకోవాలని సూచించారు. పంటలు ఎండిపోతున్నాయనీ, రైతులను ఆదుకోవాలని కోరారు. తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

హాజరు పెంచకుంటే గుర్తింపు రద్దే

పరీక్షా పే చర్చ పై పాఠశాలలకు సీబీఎస్ఈ తాఖీదులు

భువనేశ్వర్ : ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా ప్రారంభించిన 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని సీబీఎస్ఈ తన అనుబంధ పాఠశాలల్లో కొన్నింటికి సూచించింది. లేకుంటే గుర్తింపును రద్దు చేస్తానని హెచ్చరించింది. ప్రస్తుత సంవత్సరపు 'పరీక్షా పే చర్చ' కార్యక్రమానికి జనవరి 29న రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు చేపట్టిన ఈ కార్యక్రమం కోసం 2.26 కోట్ల మంది పేర్లు నమోదు చేసుకున్నారు. గత సంవత్సరం ఈ సంఖ్య 38 లక్షలు మాత్రమే.

భువనేశ్వర్‌లోని సీబీఎస్ఈ ప్రాంతీయ కార్యాలయం ఒడిషాలోని పలు పాఠశాలల ప్రిన్సిపాల్స్‌కు జనవరి మొదటి వారంలో ఈ-మెయిల్ సందేశాలు పంపింది. ప్రధాని కార్యక్రమానికి పేర్లు నమోదు చేసుకున్న వారి సంఖ్య తక్కువగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. భువనేశ్వర్‌లోని సీబీఎస్ఈ అండర్ సెక్రటరీ లలిత్ కుమార్ హిమాన్షు ఈ సందేశాలు పంపారు. హాజరు పెంచకపోతే గుర్తింపు పొడిగింపులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. పరీక్షా పే చర్చ అనేది వార్షిక కార్యక్రమం. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాల ఆడిటోరియంలో దీనిని నిర్వహిస్తారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు ప్రధాని సూచనలు, సలహాలు ఇస్తారు. ఈ కార్యక్రమాన్ని పలు టీవీ ఛానల్స్ కూడా ప్రసారం చేస్తాయి. కార్యక్రమంలో పాల్గొనాలని కోరుకునే వారు ముందుగా ఓ పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలి. విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉండేలా సంబంధిత పాఠశాలలే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.



'పరీక్షా పే చర్చ-2024 కోసం మీ పాఠశాల నుండి రిజిస్ట్రేషన్లు తక్కువగా ఉన్నాయి. సీబీఎస్ఈ కేంద్ర కార్యాలయం ఈ నమోదు ప్రక్రియలను పర్యవేక్షిస్తుంది. మీ పాఠశాల నుండి రిజిస్ట్రేషన్లు తక్కువగా ఉన్నందున గుర్తింపు పొడిగింపులో, దానికి సంబంధించిన ఇతర పనుల్లో సమస్యలు ఎదురు కావచ్చు' అని ప్రిన్సిపాల్స్‌కు రాసిన లేఖల్లో హిమాన్షు తెలిపారు. 'మీ పాఠశాల నుండి గరిష్ట స్థాయిలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పేర్లు నమోదు చేసుకునేలా చూడండి. అంతా అయిపోయిన తర్వాత వివరణలు ఇచ్చుకోవడం, సమస్యలు కొనితెచ్చుకోవడం కంటే పనిని పూర్తి చేయడం మంచిది' అని సుద్దులు చెప్పారు.

సంపాదకీయం

గొంతెండుతోంది...

రాష్ట్రం గొంతెండుతున్నది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. ఇటు తాగు, అటు సాగునీటికి కటకటే. నీటి కరువు జనాలకే కాదు భూములకునూ. రిజర్వాయర్లల్లో తగినంత నీరుందని సర్కారు చెబుతున్నా, ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితులు తారుమారయ్యే ప్రమాదం లేకపోలేదు. నీటికోసమే రాష్ట్రం ఆవిర్భవించినా, గత పదేండ్లల్లో ఆ ఉద్యమ కృషి నీటి వనరుల అభివృద్ధిలో కనిపించలేదు. రూ. వేల కోట్లు ఖర్చు పెట్టిన తర్వాత కూడా కలగానే మిగలడం ఆందోళన కలిగించేదే. బీఆర్ఎస్ ప్రభుత్వం సాగు,తాగునీటి ప్రాజెక్టులు నిర్మించినా, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిణామాలు ఫలితాలు రాలేదదాన్ని నిరూపిస్తున్నాయి. సాక్ష్యంగా నిలుస్తున్నాయి. 2014తో పోల్చుకుంటే, 2022-23 నాటికి భూగర్భజలాలు భారీగా పెరిగాయనేది సర్కారు కామెంట్. దీన్ని ఎవరూ కాదనలేకపోయినా, 'తెలంగాణ డైనమిక్ గ్రౌండ్ వాటర్ రిసోర్సెస్ కంప్యూటెడ్' అనే సంస్థ నివేదిక చెప్పింది. కాగా కొన్ని నెలల్లోనే పరిస్థితులు దిగజారాయి. దీనికి సరైన నీటి విధానాలు అనుసరించకపోవడం, అమలు చేయకపోవడమే కారణం.

> ప్రణాళిక దశనుంచే అనుకున్న లక్ష్యాల సాధనకు అడుగులు పడాలి. అందుబాటులోకి వచ్చే నీరు, విద్యుత్ వినియోగం సమర్థవంతంగా ఉండటానికి తగిన పంటల విధానం రూపకల్పనకు రైతులతో విస్తృత సంప్రదింపులు తప్పనిసరి. వాతావరణంలో మార్పులతో పుడమి వేడి పెరుగుతున్న మాట ఎవరూ కాదనలేనిది. అప్పుడు సర్కారీ పెట్టుబడులు అర్థవంతంగా, ప్రయోజనకారిగా ఉండాలనేది ఆర్థికవేత్తల అభిప్రాయం. రోజురోజుకూ అధికమవుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికల రచన జరగాలి. అమలూ పకడ్బందిగానే ఉండాలి.

గతేడాది సెప్టెంబరులో ఆశించిన మేరకు వానలు పడలేదు. దీంతో అది భూగర్భజలాలపై తీవ్ర ప్రభావమే చూపింది. తాగునీటి ఎద్దడికీ దారితీసింది. అలాగే వ్యవసాయ సాగును దెబ్బతీసింది. దానికితోడు కేసీఆర్ పెట్ ప్రాజెక్టు దాదాపు రూ. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చోటుచేసుకున్న పగుళ్లు, సీపేజీల మూలంగా నీటిని పూర్తిగా వదిలేయాల్సి వచ్చింది. దీంతో భూగర్భజలాలు మళ్లీ యథాస్థితికి చేరాయి. మిషన్ భగీరథ ప్రాజెక్టు 2045 నాటి ప్రజావసరాలకుగాను రూ.38 వేల కోట్లతో నిర్మించారు. ఎద్దును కొని పగ్గాన్ని మరిచినట్టు తెలంగాణలో నీటి పంపిణీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వైచిత్రి. లీకేజీలు, నిర్వహణా సమస్యలతో 44 డిగ్రీల



ఎండలో సామాన్యులను రోడ్డెక్కించే దుస్థితి.

తాగు, సాగునీటి రిజర్వాయర్లు నిండుకుంటున్న వేళ, సాధారణ ప్రజలకు హెచ్చరికనే. భూగర్భజలాలు 39.782 టీఎంసీల నుంచి 27.508 టీఎంసీలకు తగ్గాయి. రాష్ట్రంలోని 12 ప్రధాన సాగునీటి రిజర్వాయర్లల్లో నీటి నిల్వలు 438 టీఎంసీల నుంచి 283.41 టీఎంసీలకు అంటే 45 శాతం పడిపోయాయి. దీంతో యాసంగి సాగుపై ప్రభావం పడింది. 54 లక్షల ఎకరాలకుగాను 43 లక్షలు మాత్రమే సాగైంది. సుమారు 11 లక్షల ఎకరాల్లో రైతులు సాగుచేయలేకపోయారు. ఇదీ వ్యవసాయ శాఖ లెక్క. అలాగే రాష్ట్రంలో కేవలం ఆరు జిల్లాలు మినహా మిగతా అన్నీ చోట్లా వర్షాభావ పరిస్థితులే నెలకొన్నాయి. నాగర్‌కర్నూల్, జోగులాంబ-గద్వాల జిల్లాల్లో మరీ తక్కువ. దీంతో తెలంగాణలో పరిస్థితులు ఎంత కఠినంగా మారనున్నాయో కండ్లకు కడుతున్నది.

సాంకేతిక, ఆర్థిక, పర్యావరణ కోణాల్లో ప్రాజెక్టులు నిర్మించాలనేది సాగునీటిరంగ నిపుణుల మాట. తొందరపాటు నిర్ణయాలతో ఆర్థిక, పర్యావరణ నష్టాలు జరుగుతున్నాయనేది వారి ఆవేదన. రాజకీయ, పర్యావరణ, ఆర్థిక, సామాజిక, సాంకేతికాంశాలను మిళితం చేసే నీటి (నదులు, వాగులు, చెరువులు, ప్రాజెక్టులు) నిర్వహణ వ్యవస్థ నిర్మాణంలో వినూత్న ఆలోచనలను ప్రేరేపించే సుపరిపాలన పద్ధతులు అవలంభించాలనేది సూచన. ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం పాతదే. భూవినియోగం, విస్తీర్ణంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకోవడం గమనార్హం. నీటికొరత పెరుగుతున్న దనడానికి ప్రస్తుత దుస్థితి, అధ్యయనాలే సాక్ష్యం. పర్యావరణ మార్పులను తట్టుకునే నీటివనరులను పెంపొందించాలి.ప్రస్తుత నీటి విధానాలను సమీక్షించుకుని ముందుకు పోవాల్సిన అవసరాన్ని గుర్తించాలి. తాజా పరిస్థితులూ ఆ వాస్తవాలను నొక్కి చెబుతున్న విషయాన్ని అంగీకరించాలి. ఆ మేరకు కార్యాచరణ ఉండాలి.

నీటిపారుదల ప్రాజెక్టుల్లో రైతుల భాగస్వామ్యం అత్యంత కీలకం. ప్రణాళిక దశనుంచే అనుకున్న లక్ష్యాల సాధనకు అడుగులు పడాలి. అందుబాటులోకి వచ్చే నీరు, విద్యుత్ వినియోగం సమర్థవంతంగా ఉండటానికి తగిన పంటల విధానం రూపకల్పనకు రైతులతో విస్తృత సంప్రదింపులు తప్పనిసరి. వాతావరణంలో మార్పులతో పుడమి వేడి పెరుగుతున్న మాట ఎవరూ కాదనలేనిది. అప్పుడు సర్కారీ పెట్టుబడులు అర్థవంతంగా, ప్రయోజన కారిగా ఉండాలనేది ఆర్థికవేత్తల అభిప్రాయం. రోజురోజుకూ అధికమవుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికల రచన జరగాలి. అమలూ పకడ్బందిగానే ఉండాలి. రాజకీయ అవినీతి, అశ్రీతపక్ష పాతానికి ఆనవాలుగా నిలిచింది నేడు కాళేశ్వరం ప్రాజెక్టు. గత ప్రభుత్వం రీడిజైనింగ్, పునరుద్ధరణ, సంస్కరణలు, అద్భుతాలు అంటూ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టుల్లో అధ్యయనం, లోతైన పరిశీలన, పారదర్శకత, జవాబుదారీతనం లేకపోవడమే కాళేశ్వరం విఫలమవడానికి ప్రధాన కారణంగా నిపుణుల విమర్శ. గతకాలపు అనుభవాలను గుణపాఠాలు స్వీకరించి ముందడుగు వేయడం ప్రస్తుత రేవంత్ సర్కారు కర్తవ్యంగా భావించాలి.

విద్వేష విషబీజం 'రజాకార్'



ఎస్ వీరయ్య


రజాకార్ సినిమా ఇప్పుడే ఎందుకు విడుదలైంది? ఏడాది కిందనే బండి సంజయ్ ఈ సినిమా రాబోతున్నదనీ, కాచుకోండనీ సవాలు విసిరాడు కదా! ఆయనే ఇప్పుడు పన్ను రాయితీ అడుగుతున్నారు. కారణమేమిటి? అసలు చరిత్రలో ఏం జరిగింది? మార్చి 12న కేంద్ర ప్రభుత్వం 'సెప్టెంబర్ 17' విమోచన దినంగా జరుపుకోవాలని ఆదేశాలు జారీచేసింది. 15వ తేదీన రజాకార్ సినిమా విడుదలైంది. 16వ తేదీన ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూలు ప్రకటించింది. 15-16 తేదీలలోనే ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణలో పర్యటించారు. వీటి మధ్య సంబంధం ఏమిటి? ఇవన్నీ సమాధానం వెతకాల్సిన ప్రశ్నలే.

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో 1946 నుంచి 1951 వరకు సాగిన చారిత్రాత్మక పోరాటం. హైదరాబాద్ రాజ్యం ఇండియన్ యూనియన్‌లో విలీనంకాక తప్పని పరిస్థితి సృష్టించిన మహోద్యమం. అయినా సినిమాలో ఎక్కడా ఎర్రజెండా కనిపించదు. అనేక సంస్థలతో పాటు కమ్యూనిస్టు పార్టీ కూడా పోరాడుతున్నదని ఒక సందర్భంలో భారత ప్రభుత్వంలో హోంమంత్రి సర్దార్ పటేల్‌కు మున్షీ చెప్పినట్టు మాత్రం చూపించారు. విలీనం సమయంలో కమ్యూనిస్టులు మెల్లగా తప్పుకున్నారని అబద్ధాలు చెప్పారు. పోరాటం మొదలైంది జమీందార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా. భూమి కోసం,

> నిజాం రాచరికాన్ని, దౌర్జన్యాలను ఎండగట్టిన పాత్రికేయుడు షోయబుల్లాఖాన్. ఆయన్ను హత్య చేసింది రజాకార్ మూకలు. భూస్వాముల దోపిడీ మీద, నిజాం దౌర్జన్యాల మీద యుద్ధం ప్రకటించిన కవీ, కమ్యూనిస్టు నేత మఖ్దుం మొహియుద్దీన్. ఈ మొత్తం పోరాటానికి నాయకత్వం వహించిన యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య. వీరోచిత పాత్ర పోషించిన నేతలు రావి నారాయణ రెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వంటి నాయకులెందరెందరో. నాలుగువేల మంది ఎర్రజెండా యోధులు ప్రాణాలర్పించిన వీరగాథ. ఇక్కడ హిందూ-ముస్లిం సమస్య ఎక్కడిది? కానీ రజాకార్ సినిమాలో ఈ పోరాటానికి మతం రంగు పులిమారు. మత మార్పిడులకు, తుర్కిస్తాన్ ఏర్పాటు ప్రయత్నాలకు వ్యతిరేకంగా సాగిన మతకొట్లాటగా చిత్రీకరించారు. చరిత్రను దారుణంగా వక్రీకరించారు.

భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన పోరాటం, భూస్వామ్య వ్యవస్థ మీద తిరుగుబాటుగా మారింది. రైతాంగమే కాదు, సమస్త కులవృత్తులు భూస్వాములకు వెట్టిచాకిరీ చేయాలి. తమ ఉత్పత్తులను ఉచితంగా ఇవ్వాలి. అందుకే హిందూ, ముస్లిం తేడా లేకుండా గ్రామాలకు గ్రామాలే తిరుగుబాటు బావుటా ఎగురవేసాయి. దొరల గడీల మీద యుద్ధం ప్రకటించాయి. వెట్టిచాకిరీ మీద ప్రతిఘటనగా మొదలై దున్నేవాడికే భూమి కోసం సాగింది. రైతాంగం సాధించిన భూమి, ఇతర హక్కుల రక్షణ కోసం క్రమంగా నిజాం రాచరికాన్నే సవాలు చేసింది. హైదరాబాద్ రాజ్యం ఇండియన్ యూనియన్‌లో విలీనమైన తర్వాత కూడా పోరాటం కొనసాగించవల్సి వచ్చింది. 1951 అక్టోబర్‌లో ఆనాటి నెహ్రూ ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం మేరకు పోరాట విరమణ జరిగింది. పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంచింది ఈ పోరాటం. వృత్తిదారులకు రక్షణ కల్పించింది. మూడువేలకు పైగా గ్రామరాజ్యాలు ఏర్పాటు చేసింది. కనీస వేతనాలు గ్యారంటీ చేసింది. స్త్రీ పురుషులకు సమాన హక్కులు ప్రకటించింది. కుల వివక్షను నిషేధించింది. గ్రామాల మీద భూస్వాముల పెత్తనాన్ని, నిజాం రాజు ఆధిపత్యాన్ని తిరస్కరించింది. ఇంతటి భూ పోరాటంలో ఐలమ్మ పోరాటం పేరుతో ఒక ఘటనగా మాత్రం చూపించి, మొత్తం పోరాట స్వభావాన్ని వక్రీకరించారు. కొత్త తరాలకు ఈ సినిమాలో చూపించిందే చరిత్రగా తప్పుదారి పట్టించారు. చివరకు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా 1836-60 కాలంలో జరిగిన రాంజీ గోండు తిరుగుబాటును కూడా నిజాం వ్యతిరేక పోరాటంతో అతికించారు.

భూస్వాములు, జమీందార్లూ, జాగీర్దార్ల మీద ఆధారపడి సాగుతున్న నిజాం రాజ్యం, ఈ పెత్తందార్ల అధికారానికే ముప్పు ఏర్పడడాన్ని సహించలేక పోయింది. తన సైన్యాన్ని దొరలకు మద్దతుగా పంపింది. ఖాసిం రజ్వీ నాయకత్వంలో ఏర్పడిన రజాకార్ మూకలను కూడా భూస్వాములు స్వాగతించారు. తమ గడీలలో ఆశ్రయమిచ్చి గ్రామపేదల మీద ఎగదోసారు. ఇక్కడ రజాకార్లు ముస్లింలు. వారిని పేద రైతాంగం మీద ఎగదోసి దాడులు చేయించిన భూస్వాములు హిందువులు. రజాకార్ సంస్థకు అధ్యక్షుడు ఖాసీం రజ్వీ కాగా, ఉపాధ్యక్షుడు విసునూరు రామచంద్రారెడ్డి. భూస్వామిని ప్రశ్నించినందుకు బందగి (ముస్లిం) హత్యకు గురయ్యాడు. హత్య చేయించిన భూస్వామి హిందువు. భూస్వామికి అండగా నిలిచినది నిజాం ప్రభుత్వం. నిజాం రాచరికాన్ని, దౌర్జన్యాలను ఎండగట్టిన పాత్రికేయుడు షోయబుల్లాఖాన్. ఆయన్ను హత్య చేసింది రజాకార్ మూకలు. భూస్వాముల దోపిడీ మీద, నిజాం దౌర్జన్యాల మీద యుద్ధం ప్రకటించిన కవీ, కమ్యూనిస్టునేత మఖ్దుం మొహియుద్దీన్. ఈ మొత్తం పోరాటానికి నాయకత్వం వహించిన యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య. వీరోచిత పాత్ర పోషించిన



నేతలు రావి నారాయణ రెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వంటి నాయకులెందరెందరో. నాలుగువేల మంది ఎర్రజెండా యోధులు ప్రాణాలర్పించిన వీరగాథ. ఇక్కడ హిందూ-ముస్లిం సమస్య ఎక్కడిది? కానీ రజాకార్ సినిమాలో ఈ పోరాటానికి మతం రంగు పులిమారు. మత మార్పిడు లకు, తుర్కిస్తాన్ ఏర్పాటు ప్రయత్నాలకు వ్యతిరేకంగా సాగిన మతకొట్లాటగా చిత్రీకరించారు. చరిత్రను దారుణంగా వక్రీకరించారు. ఇందుకోసం, నేటి రాజకీయ ప్రయోజనాల కోసం ఒక ఆవు పాత్రను కూడా సృష్టిం చారు. రజాకార్ మీద ఆవు దాడి చేసినట్టు చూపించి, హిందువులను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారు. భూస్వాముల దోపిడీ, దౌర్జన్యాల నుంచి రజాకార్ మూకల దాడులను వేరుచేసి చూపారు. తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కనుగుణంగా చరిత్రను వక్రీకరించేందుకు వాడుకున్నారు.

జాతీయ జెండా పూని ప్రజలు తిరుగుబాటు చేసినట్టు చూపించారు. దీనికి స్టేట్ కాంగ్రెస్ పేరు వాడుకున్నారు. సంస్థానాలలో పోరాటం చేయవద్దని ఆనాటి కాంగ్రెస్ పార్టీ నిర్ణయం. అందువల్ల కొందరు స్టేట్ కాంగ్రెస్‌గా ప్రకటించుకున్నప్పటికీ, ఈ పోరాటంతో వారికి సంబంధం లేదు. విడిగా వారు పోరాడిందీ లేదు. కానీ నేటితరం భావోద్వేగాలను తప్పుదారి పట్టించేందుకు పెద్ద స్తూపం రూపంలో, త్రివర్ణ పతాకం ఎగురవేసేందుకు చేసిన ప్రయత్నంగా, దానిమీద రజాకార్లు దాడి చేసినట్టుగా నాటకీయంగా చిత్రీకరించారు. స్టేట్ కాంగ్రెస్ ఏనాడూ రజాకార్లతో ఘర్షణ పడ్డ దాఖలాల్లేవు కదా!

మొదట ఈ పోరాటానికి పునాదులు వేసింది ఆంధ్ర మహాసభ. తెలుగు భాష అభివృద్ధి కోసం, గ్రంథాలయోద్యమం నడిపింది. సాంస్కృతికోద్యమానికి నాయకత్వం వహించింది. ఇందులోనుంచే ఎర్రజెండా ఉద్యమం ఆవిర్భవించింది. భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ రూపంలో పోరాటం ఆరంభమైంది. కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో సాయుధ పోరాటంగా మారింది. కానీ ఎక్కడో ఒక మాటమాత్రంగానే ఆంధ్ర మహాసభను ప్రస్తావించారు. కమ్యూనిస్టులు, ఆంధ్ర మహాసభ, ఆర్య సమాజ్, వందేమాతరం, స్టేట్ కాంగ్రెస్, తదితర సంస్థల ఆధ్వర్యంలో పోరాటం జరిగినట్టు ప్రస్తావించారు. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీలను సాయుధ రైతాంగ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని సంస్థలను ఒకే గాటన కట్టారు. నాయకులు, తేదీలు, ప్రాంతాల పేర్లు వాడుకుని వాస్తవ చరిత్రను వక్రీకరిం చారు.

అబ్‌కి బార్ బీజేపీ సర్కార్, 400 స్థానాలే లక్ష్యమని ఆ పార్టీ నేతలు గొప్పగా ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, ప్రధాని మోడీలో మాత్రం ఆందోళన కనిపిస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 270 సీట్లు రావడం కష్టమేననీ, సిట్టింగ్ స్థానాలనూ ఆ పార్టీ గెలవలేదని చెప్పారు. దేశంలో 'ఇండియా' కూటమి బలపడుతోందన్నారు. ఈ నేపథ్యంలో 400 స్థానాలు బీజేపీకి ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, పౌరహక్కులను రద్దు చేస్తుందనీ, ఫాసిజాన్ని అమలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాన్ని బుధవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదా శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఇటీవల మరణించిన మాజీ మంత్రి నర్సారెడ్డి, ఎమ్మెల్యే లాస్య నందితతోపాటు పలువురికి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలనర్సింహ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, కొద్దిసేపు మౌనం పాటించారు. అనంతరం అజీజ్ పాషా మాట్లాడుతూ గత లోక్‌సభ ఎన్నికల్లో గుజరాత్‌లోని మొత్తం 26 స్థానాలనూ బీజేపీ గెలిచిందనీ, ఈసారి 'ఇండియా కూటమి' బలపడిందని చెప్పారు. తద్వారా సిట్టింగ్ స్థానాలను బీజేపీ కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. రాజస్థాన్, బీహార్‌తోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఆ పార్టీ సిట్టింగ్ స్థానాలను కోల్పోతుందని అన్నారు. సీఏఏను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఆ తర్వాత ఎన్నార్సీని తెచ్చి ముస్లింల పౌరసత్వాన్ని తొలగించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారనీ, ఎంతదూరమైనా వెళ్లేందుకు వారు సిద్ధపడ్డారని వివరించారు. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలలో డబ్ల్యూటీవో ఒప్పందాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. రైతులకు కనీస మద్దతు ధరను కూడా అమలు చేయడం లేదన్నారు. 52 శాతం రైతులు అప్పుల పాలయ్యారని, ప్రతి రోజూ 27 మంది ఆత్మహత్యచేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 25 నుంచి 30 స్థానాల్లో తమ పార్టీ పోటీ చేస్తుం దన్నారు. దీనికి సంబంధించి ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరుగుతు న్నాయనీ, ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపైన స్పష్టత వచ్చిందని వివరించారు. రాష్ట్రంలో పెద్దపల్లి, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం, వరంగల్ లోక్‌సభ స్థానాల్లో ఒక దాంట్లో సర్దుబాటు ఉండాలంటూ తాము కాంగ్రెస్‌కు ప్రతిపాదించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు హాజరయ్యారు.

ఆకాంక్షలకు అనుగుణంగా
విద్యా వ్యవస్థ నిర్మాణం

- సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యలు తీసుకెళతాం : టీపీసీసీ మేధావుల కమిటీ చైర్మెన్ అనంతుల శ్యామ్ మోహన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను విధ్వంసం చేసిందని టీపీసీసీ మేధావుల కమిటీ చైర్మెన్ అనంతుల శ్యామ్ మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్మాణం చేయనుందని తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తున్న డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ దోస్త్‌ను రద్దు చేయాలని సీఎంను కోరుతామన్నారు. బుధవారం హైదరబాద్‌లోని గాంధీభవన్‌లో జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల అసోసియేషన్లతో ఆయన సమావేశమయ్యారు. విద్యారంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై పెట్టుబడిని సామాజిక బాధ్యతగా చూస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ప్రభుత్వ విద్యాసంస్థలతోపాటు గ్రామీణ ప్రయివేటు విద్యాసంస్థలను రక్షించేందుకు కృషి చేస్తామన్నారు. కార్పొరేట్ కళాశాల్లో ఫీజు నియంత్రణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పెండింగ్ స్కాలర్‌షిప్పులు, ఫీజురీయింబర్స్‌మెంటు తదితరాంశాలపై సీఎంతో చర్చిస్తామనీ, విద్యారంగ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి పాపిరెడ్డి, తెలంగాణ ప్రయివేట్ జూనియర్, డిగ్రీ కాలేజీ అసోసియషన్ ప్రతినిధులు గౌరీ సతీష్, గౌతమ్, జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి భరోసా ఇచ్చారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పంట నష్టం వివరాలు తెప్పించాలంటూ ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారని గుర్తు చేశారు. ఆ వివరాలు రాగానే పరిహారంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. వానాకాలం నుంచి పంటల బీమా అమలు చేస్తామన్నారు. కామారెడ్డిలో ఎక్కువగా పంట నష్టం వాటిల్లిందని వివరించారు. సాధ్యమైనంత వరకు రైతులను ఆదుకుంటామన్నారు. ఇప్పటికే 80 శాతం మంది రైతులకు రైతుబంధు అందిందని చెప్పారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఉద్యోగం పోయిన (ఓడిపోయిన)తర్వాత ఆవేదనతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

డాక్టర్ త్రిపుర సుందరి మరణం తీరనిలోటు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నివాళి





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజా వైద్యులు డాక్టర్ త్రిపుర సుందరి మరణం పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు సంతాపం ప్రకటించారు. బుధవారం ఆమె అంత్యక్రియలకు డీజీతోపాటు హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం శ్రీనివాస్ హాజరై నివాళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా డీజీ మాట్లాడుతూ త్రిపుర సుందరి నెల్లూరు, గుంటూరు ప్రజా వైద్యశాలల్లో చాలా కాలం పాటు పేద రోగులకు వైద్య సేవలందించారని చెప్పారు. ఆమె తన చివరి రోజుల వరకు కమ్యూనిస్టు అభిమానిగా ఉంటూ తన వంతు సహాయ సహకరాలు అందించారని అన్నారు. ఆమె మరణం పేదలకు, కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేత నారాయణకు రెండువారాలపాటు విశ్రాంతి అవసరం

- ఏఐజీ డాక్టర్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణకు రెండు వారాలపాటు విశ్రాంతి అవసరమని ఏఐజీ ఆస్పత్రి డాక్టర్లు సూచించారు. ఈనెల 16న కామారెడ్డిలో జరిగిన ఓ వివాహానికి హాజరైన సందర్భంలో వేదిక ఎక్కుతూ ఆయన జారి కింద పడ్డారు. అనంతరం విశాఖపట్నం, చెన్నైలో నిర్వహించిన పార్టీ సమావేశాల్లో పాల్గొన్నారు. ఆ సందర్భంలో నొప్పి ఎక్కువ కావడంతో డాక్టర్లను సంప్రదించారు. రిబ్ ఎముక విరిగినట్టు వారు నిర్ధారించి ఆయనకు రెండువారాలపాటు విశ్రాంతి అవసరమని సూచించారు. ప్రస్తుతం నారాయణ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
హైదరాబాద్
గురువారం | మార్చి 21, 2024 | www.navatelangana.com

'నాగరికత నేర్పిన చేనేత నేడు పెట్టుబడి లేక చితికిపోతోంది'

● అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మానవాళికి విలువలు చేకూర్చి నాగరికత నేర్పిన చేనేత రంగం నేడు సరైన పెట్టుబడి లేక చితికిల పడిందని అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. సంఘం ఆధ్వర్యంలో బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సూర్యపల్లి రవికుమార్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు బాసటగా, పద్మశాలీల ప్రగతి కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ 'పద్మశాలి ఫైనాన్స్ కార్పొరేషన్'ను ఏర్పాటు చేసినందుకుగాను రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు వారు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర జనాభాలో 12 శాతం ఉన్న పద్మశాలీల ఆర్థిక పరిపుష్టి కోసం కార్పొరేషన్‌కు తగినన్ని నిధులు సమకూర్చాలని కోరారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్



నవతెలంగాణ-ధూల్‌పేట్

క్రైస్తవుల సమస్యలు పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్ అన్నారు. బుధవారం గ్రేటర్ హైదరాబాద్ పాస్టర్స్, సంగారెడ్డి, వికారా బాద్, మేడ్చల్‌కు చెందినటువంటి క్రైస్తవ నాయకులతో సమావేశం నిర్వహించి సమస్యలపై చర్చించారు. అనాదిగా క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఓ ప్రణాళిక బద్ధంగా పోరాటం చేస్తూ పరిష్కారానికి అందరం కలిసికట్టుగా కృషి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు రామ్నాథ్, టిడిఎస్ మనీ, సుదర్శన్, సిస్టర్ పరిమళ, బీ కాలేబ్ రాజ్, అర్జున్, డానియల్ నాతో పాటు సంఘ కాపరులు పాల్గొన్నారు.



కానరాని కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలు

● బీఆర్ఎస్ నాయకులు సిరిగిరి శ్యామ్



నవతెలంగాణ-ముషీరాబాద్

మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని బీఆర్ఎస్ నాయకులు సిరిగిరి శ్యామ్ అన్నారు. ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై తన కార్యాల యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాల పేరును అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. ప్రజా పాలన దరఖాస్తు చేసుకుంటే ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వస్తాయని ఆశ చూపి నేడు ప్రభుత్వ కార్యా లయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో చేయూత పథకం ద్వారా వృద్ధులకు ఒంటరి మహిళలకు రూ.4000ల పెన్షన్ అందిస్తానని అధికారంలోకి వచ్చి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన రెండు వేల రూపాయలను ఇవ్వడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పాలనపై మహిళలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని కాంగ్రెస్‌కి రాబోయే పార్ల మెంటు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని వెంటనే చేయూత ఆరు గ్యారంటీ పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో కిడ్నీ రోగులకు ఉచితంగా డయాలసిస్

● ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.సునీత

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలోని డయాలసిస్ సెంటర్‌లో ప్రతిరోజు కిడ్నీ రోగులకు ఉచితంగా డయాలసిస్ చేస్తున్నామని నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.సునీత తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కిడ్నీ రోగులు ఒకరోజు ముందు సెంటర్‌లో తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డ్, సీఎం సిఓ లెటర్, ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే ఉచితంగా కిడ్నీ రోగులకు డయాలసిస్ చేస్తున్నామని తెలిపారు. వివిధ జిల్లాల నుండే కాకుండా నగరం నుండి కూడా కిడ్నీ రోగులు వస్తున్నా రని చెప్పారు. ఇంకా కిడ్నీ రోగులకు బెడ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. కిడ్నీ రోగులకు ఉచిత బస్సు పాస్ అందిస్తున్నామన్నారు. పేద కిడ్నీ రోగులు, డయాలసిస్ అవసరమున్న ప్రభుత్వ ఉద్యోగులు ఈ సేవలను వినియో గించుకోవాలని సూచించారు.

రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలి

● పీఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి (పీఆర్ఆర్)ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని బుధవారం బాగ్‌లింగంపల్లిలోని గ్రూప్స్ ఆఫ్ నైన్ స్టార్, జీజీ చారిటీ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుచరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 50 మంది రక్తదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. తన తండ్రి ఆశయాల మేరకు ఒక్క రూపాయికే కార్పొరేట్ ఓపి వైద్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. పాలిటెక్నిక్ శిక్షణ పొందుతున్న పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, వికలాంగులకు ట్రై సైకిల్, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ట్యాబ్, యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జై జై చారిటీ ఆసుపత్రి చైర్మెన్ గంగాధర్ గుప్తా, పీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు శ్రేష్టి, సురేష్, శివకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సేవా భావంతో విధులు నిర్వర్తించాలి



● అసిస్టెంట్ డైరెక్టర్ (నర్సింగ్) విజయనిర్మల

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నీలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అసిస్టెంట్ డైరెక్టర్ (నర్సింగ్) విజయనిర్మల అన్నారు. బుధవారం నీలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా నర్సింగ్ ఆఫీసర్స్ హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలని నర్సింగ్ ఉద్యోగులకు సూచించారు. అంది స్తున్న వైద్య సేవలపై నర్సింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తున్నామని చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ ఆమెకు తెలిపారు. కొత్తగా నర్సింగ్ ఉద్యోగాల్లో చేరిన నర్సింగ్ ఉద్యోగులు వైద్యం (చికిత్స) తీసుకుంటున్న రోగుల పట్ల సేవ భావంతో విధులు నిర్వహిస్తూ సేవలు అందించాలని సూచించారు. రోగులను తమ సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. తమను బాగా చూసుకుంటున్నారని తెలపడంతో నర్సింగ్ ఆఫీసర్‌లను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో నీలోఫర్ ఆసుపత్రి చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ ఎం హెచ్ లక్ష్మి, ఇందిర, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెంట్‌లు కే .పుష్ప, ఏ.పద్మ, ఎం ఆశీర్వాదం, కే బాలమణి, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ సువర్ణ, ఐసిఎన్ఏ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా

అందరూ సహకరించాలి

● సభలు, సమావేశాల నిర్వహణకు 48గంటల ముందే అనుమతులు తీసుకోవాలి

● హైదరాబాద్ పార్లమెంట్ నియోజవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాజకీయ పార్టీల నాయకులు ఈసీ నిబంధనలను కచ్చితంగా పాటించి ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏఆర్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ఎన్నికల్ కోడ్ అమలులోకి వచ్చిందని, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్స్‌లో మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 24గంటలు మూడు షిఫ్టులలో ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, ఎక్స్పెండిచర్ టీమ్స్ పనిచేస్తాయన్నారు. నగదు రవాణా, అక్రమ మద్యం అరికట్టేందుకు ఆర్టీఏ, ఇన్‌కమ్ టాక్స్, ఎక్సైజ్, ఈడీ, జీఎస్టీ, కస్టమ్స్, నార్కో టిక్స్, పోలీస్ అధికారులను ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్స్ వద్ద నియమించామన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలకు సింగిల్ విండో సిస్టం సువిధ యాప్ ద్వారా అనుమతులు ఇస్తామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని వివరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, తప్పుడు ప్రచారం చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అడ్వర్టైజ్మెంట్‌ల కోసం 48 గంటల ముందు ఎంసీఎంసీ దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలలో అక్రమాలు జరిగితే 1950 నెంబర్ ద్వారా, సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్స్, ఫోటోలు ప్రభుత్వ కార్యాలయంలో 24 గంటల వ్యవధిలో, బస్టాండ్ రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ స్థలాల్లో 48 గంటల్లో.. అనుమతి లేని ప్రయివేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో తొలగిస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియామావళిని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా వివిధ రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సీపీఐ(ఎం) ఎండీ అబ్బాస్, జి విటల్ కాంగ్రెస్ జి.నిరంజన్, పి.రాజేష్ కుమార్, బీజేపీ పి.అజయ్ సింగ్, వీఎస్ భరద్వాజ, టి.యమన్ సింగ్, కొల్లూరు పవన్ కుమార్, బీఆర్ఎస్ కె.వాసుదేవ రెడ్డి, ఎస్ రవీందర్, ఆమ్ ఆద్మీ పార్టీ టి.రాకేష్ సింగ్, ఏఐఎంఐఎం సయ్యద్ ముషీర్ అహ్మద్, బీఎస్పీ కళ్యాణి నందేష్, జి.శివరాజ్ సింగ్, టీడీపీ ఎస్.నాగేష్, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలుచుకుంటాం

● వంద రోజుల రాష్ట్ర ప్రభుత్వ పాలనకు ప్రజలు నీరాజనం

● రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ 14 ఎంపీ సీట్లు గెలుచుకుంటుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మజ్లిస్ పార్టీ అభ్యర్థిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి శాసన సభకు పోటీ చేసిన గొంటి విక్రమ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మజ్లిస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి చిన్నారెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కి తిరుగులేదని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ న్యాయ్ జోడో యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 14 ఎంపీ సీట్లు గెలుచుకోవడం ఖాయమని చిన్నారెడ్డి వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకుపోతుందన్నారు. వంద రోజుల రాష్ట్ర ప్రభుత్వ పాలనకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని ఆయన పేర్కొన్నారు. రానున్న పదేళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం గొంటి విక్రమ్ కుమార్ యాదవ్ మాట్లాడు తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.శ్రీశైలం యాదవ్, బైకని శ్రీశైలం యాదవ్, గొంటి రాహుల్ యాదవ్, సాల్మాన్ రాజ్, ప్రేమ్, పద్మారావు, ప్రసాద్, జగన్నాథం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తాం

● గవర్నమెంటు డిపార్టుమెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగేశ్వరరావు



నవతెలంగాణ-ముషీరాబాద్

బాలల పరిరక్షణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి బాలలపై ఏ విధమైన ఆకృత్యాలు హింస జరగకుండా చూస్తామని గవర్నమెంటు డిపార్టుమెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఎస్ఆర్‌డి స్వచ్ఛంద సంస్థ, రెయిన్‌బో ఫౌండేషన్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్ స్లమ్స్‌లో ఎస్ఆర్‌డి పిల్లల రక్షణ గురించి ఏర్పాటుచేసిన బాలల పరిరక్షణ కమిటీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంటు డిపార్టుమెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగేశ్వర రావు హాజరై మాట్లాడుతూ బస్తీలో అంగన్‌వాడీ టీచర్ అధ్యక్షతన ఈ బాలల పరిరక్షణ కమిటీ పని చేస్తుందని తెలిపారు. బస్తీలో ఏ సమస్య వచ్చిన ఈ కమిటీ వెంటనే స్పందించి దానిని పరిష్కరించడానికి ప్రయత్నించాలన్నారు. వారి విషయంపై ప్రభుత్వ విభాగాలైన ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ జువెలర్స్ డిపార్టుమెంట్ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూ నిట్ 1098 దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం నుంచి గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఎంఎస్ ప్రమోద మాట్లాడుతూ బస్తీలలో ఎక్కడ బాల్య వివాహాలు జరగకుండా బాల కార్మికులు లేకుం డా పిల్లలపై ఎలాంటి వేధింపులు జరగకుండా అవసరమైన చర్యలని ఈ కమిటీ తీసుకోవాల్సింటుందన్నారు. అవసర మైన పిల్లలను గుర్తించి వారిని సీడబ్ల్యుసీ ముందు ప్రొడ్యూ స్ చేస్తే వారికి స్కాలర్షిప్, మిషన్ వాత్సల్య కింద రూ.4వేలు నెలకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ ఎంపీ ఫౌండేషన్, శైలజ కౌన్సిలర్ అండ్ ఆక్టివిస్ట్, శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ ఎస్.ఆర్.డి, మల్లేష్ జనని ఫౌండేషన్, సీడీపీఓ సునంద, ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసి యేషన్ పృధ్వి, ఎస్ఆర్‌డి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది విసంపల్లి క్రాంతి కిషోర్, ఆర్ పార్వతి, ఇందిరా భారతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

● ఆటో డ్రైవర్ల ఆత్మహత్యల నివారణలో ప్రభుత్వం విఫలం

● భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్



నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల ఆత్మహత్యల నివా రణలో పూర్తిగా విఫలమైందని ఆటో డ్రైవర్లను ఆదుకోవా లని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత బస్సుల వలన ఆటో కార్మికులు ఆత్మహత్యల పై భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్య క్షులు రాంబాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి మారయ్య, కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత బస్సులను ఏర్పాటు చేయడంతో ఆటో కార్మికులకు జీవనోపాది కష్టంగా మారిం దని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కుటుంబ పోషణకు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని ప్రభు త్వం అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడంతో దాదాపు 40 మంది ఆటో కార్మికులు ఆత్మహ త్యలకు పాల్పడ్డారన్నారు. వారి కుటుంబాలు రోడ్డున పడ్డా యని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో కార్మికుల ఆత్మహత్యలను ఆపాలని వారికి ప్రత్యామ్నాయ మార్గదర్శకాలు చూపాలన్నారు. ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు.

ప్రజాపాలనలో బీసీల భాగస్వామ్యం లేకపోతే

సామాజిక న్యాయం ఎలా సాధ్యం

● పోరాటాలకు పనికొచ్చిన బీసీలు పాలనలో (పదవులకు) పనికిరారా..?

● బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్



నవతెలంగాణ-ముషీరాబాద్

సబ్బండ వర్గాల మద్దతుతో సామాజిక న్యాయమే ధ్యేయంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వంలో బీసీ లకు సమాన అవకాశాలు లేక సామాజికన్యాయం కుంటు పడుతుందని ప్రజా పాలనలో బీసీల భాగ్యస్వామ్యం లేకపోతే సామాజిక న్యాయం ఎలా సాధ్యమవుతుందని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ప్రశ్నించారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని కేంద్ర కార్యాలయంలో బీసీ నాయకులు, ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, నిరుద్యోగులు, ఆర్టీసీ కార్మికులు, తమకు ప్రభుత్వ పదవులు దక్కాల్సిన వాటాపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ హాజరై మాట్లాడుతూ బీసీ, ఎస్సీ , ఎస్టీ , మైనారిటీ, అగ్రవర్ణ పేదలకు ప్రభుత్వం 17 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయటాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. తాము ప్రభుత్వానికి నివేదించిన వెంటనే అభివృద్ధి కోసం బడ్జెట్‌లో రూ.8 వేల కోట్లు కేటాయించటం బీసీ, ఎస్సీ , ఎస్టీ , మైనారిటీ , రెసిడెన్షియల్ గురుకులాలకు సమీకృత భవనాలను ఏర్పాటు చేయటం 30 వేల ఉద్యోగాల భర్తీ, తదితర అంశాలను, శీఘ్ర గతిన 100 రోజులు పూర్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తాము అభినందిస్తున్నామన్నారు. ప్రాధాన్యత కలిగిన నామినేటెడ్ పదవులలో అవకాశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గౌరవ అధ్యక్షులు దొంత ఆనందం, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కన్వీనర్ గుజ్జ కృష్ణ , మహిళా కన్వీనర్ బోనం ఊర్మిళ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ స్వామి, నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు నీలం వెంకటేష్, బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక సభ్యురాలు దోనేటి కృష్ణలత, బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు పద్మావతి, ప్రధాన కార్యదర్శి గోషిక స్వప్న,మీడియా సెక్రటరీ మారేపల్లి లక్ష్మణ్ , పొలిటికల్ ఆఫైర్స్ కమిటీ చైర్మన్ తులసీ శ్రీమన్, బీసీ నాయకులు ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, గజవెల్లి మధుసూదన్,సుధాకర్ , ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ కాలసముద్రం సుధాకర్ , వీరాస్వామి యాదవ్ , దామెరకొండ కొమురయ్య, రాష్ట్ర కార్యదర్శి పెండెం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

1974 నుండి ఇప్పటివరకు 50 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన విద్యార్థులు బుధవారం సుల్తాన్ బజార్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తమ అనుభవాలు అనుభూతులు పంచుకున్నారు. తాము చదివినప్పటి భవనం లేనం దుకు బాధను వ్యక్తపరచారు పలువురు వక్తలు. తమకు పాఠం చెప్పిన బ్రహ్మయ్య (లెక్కలు), వరదాచార్యులు(తెలుగు), రాజారత్నం(జీవ శాస్త్రం), దామోదర్(సైన్స్), సింగనాచార్య(ఆంగ్లం), సర్దార్ సింగ్(హిందీ), శ్రీరాములు(సామాజిక శాస్త్రం) మొదలైన గురువుల బోధన గురించి విశేషంగా చెప్పుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సంఘానికి కొత్తగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వారు అధ్యక్షులుగా డా. రాపోలు సు దర్శన్, ఉపాధ్యక్షులుగా డా. జి రహీం, బి.మధుసూదన్ ఎం. సేతుపతి, ప్రధాన కార్యదర్శిగా శ్రీసి. వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా ఆర్ఎం.ద్వారకనాథ్ బి. రుశి రాజ్, కోశాధికారిగా వై.మురళిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.పూర్వ విద్యార్థులతో త్వరలో పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేయబోతున్నట్లు ఎన్నికైన కార్యవర్గం తెలు పుతూ 9441779688, 9949992954 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం..కేసు నమోదు



నవతెలంగాణ-జవహర్‌నగర్

మతిస్థిమితం లేని వ్యక్తి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బండ తయ్యమ్మ తాయప్ప, దంపతులు జవహర్ నగర్‌లోని కేసీఆర్ నగర్ గబ్బిలాలపేటలో టీ స్టాల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తాయప్ప (65) మంగళవారం మధ్యాహ్నం ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అతడు మతిమరుపుతో గతంలోనూ ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోతే వెతికి పట్టుకున్నారు. ఈ సారి అతడి కోసం సమీప ప్రాంతాల్లో, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఎటువంటి ఆచూకి లభించకపోవడంతో అతడి భార్య తయ్యమ్మ బుధవారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోగ్య ఉప కేంద్రంలో బల్లాలు ఏర్పాటు చేయిస్తా

- ప్రముఖ వ్యాపారి మాణికంఠ ప్లాస్టిక్స్ ఓనర్ సంతోష్



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు కూర్చోడానికి బల్లాలను తన సొంత ఖర్చుల తో ఏర్పాటు చేయిస్తానని ప్రముఖ వ్యాపారి మణికంఠ ప్లాస్టిక్స్ ఓనర్ సంతోష్ తెలిపారు. ప్రతీ సోమ, బుధ శుక్రవారాల్లో వందల సంఖ్యలో వచ్చే గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య ఉపకేంద్రంలో బల్లాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న సంతోష్ 8 సిమెంట్ బల్లాలు ఏర్పాటుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

మాదక ద్రవ్యాలపై ప్రత్యేక నిఘా

- డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను అణచివేస్తాం
- యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
- రాచకొండ సీపీ తరుణ్ జోషి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపుతామని పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తెలిపారు. బుధవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కార్యాలయంలో నిషేధిత డ్రగ్స్ కేసుల దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలపై పోలీస్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలిసీ తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత వారి బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందన్నారు. యువత శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని కమిషనర్ అన్నారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. పలు రకాల సామాజిక మాధ్యమాలు, సినిమాల వంటి వాటిలో చూసి డ్రగ్స్ వాడడం పట్ల ఆకర్షణకు లోనయి పిల్లలు వారి జీవితం నాశనం చేసుకోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిక్షణలో నేర్పించే అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాలని, ఎన్‌డీపీఎస్ చట్టం అమలు తీరు పట్ల దర్యాప్తు అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద కేసులు నమోదు చేయాలని, ఎన్‌డీపీఎస్ చట్టం-1985 ప్రకారం దర్యాప్తు విధానాలను పాటించాలని, నేరస్తులకు గరిష్ఠ స్థాయి శిక్ష పడేలా చూడాలని అన్నారు. నిషేధిత డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కూడా ప్రమాదంలో పడుతోందని, డ్రగ్స్ సరఫరా వల్ల వచ్చే డబ్బు అంతిమంగా తీవ్రవాదానికి సహాయం చేస్తూ దేశ అంతర్గత భద్రతను సవాలు చేస్తోందని పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రవాణా, వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద క్రమం తప్పకుండా చేస్తున్న తనిఖీలతో పాటు, ప్రత్యేక ఎస్‌ఓటీ బృందాలు ఏర్పాటు చేసి చేపడుతున్న ఆపరేషన్ల ద్వారా ఎన్నో గంజాయి, ఓపీయం, హెరాయిన్ వంటి ఇతర నిషేధిత డ్రగ్స్ సరఫరా ముఠాలను పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలను అణచివేయాలని, వారి మీద పీడీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నో దాడులు చేస్తున్నామని, ఎంతో మందిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ తెలిపారు. యువతలో మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేలా కళాశాలల్లో ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ అప్పీలేట్ ట్రిబ్యునల్ ప్రతినిధి రంగనాథం, ఏసీపీ, సీసీఆర్బి రమేష్, ఐటీ సెల్ ఏసీపీ నరేందర్ గౌడ్, ఇన్‌స్పెక్టర్లు, రాచకొండ స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు అభినందనీయం



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలు సేవలందించడం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా, ఏఎస్‌రావు నగర్, డాక్టర్ అన్వేష్ నాగార్జున నగర్, సన్‌సీడ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో ఉచిత వైద్య సేవలు చేయడం గొప్ప విషయం అన్నారు. అనంతరం ప్లానెట్ ఆప్టికల్స్ వైద్యులు కంటి పరీక్షలు చేశారు. డాక్టర్ స్వాతి దంత పరీక్షలు చేశారు. సన్‌సీడ్ డాక్టర్లు జనరల్ పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 200 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు విజయ్ కుమార్, వరప్రసాద్, రాజు, సురేష్ కుమార్, శ్రీదేవి ,నాగన్న, సూరి, కనకరాజుగౌడ్, రవికుమార్, హరికృష్ణ, సన్‌సీడ్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడిగా దోయ శ్రీనివాస్



- నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు పత్తికుమార్

నవతెలంగాణ-జవహర్‌నగర్

కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తానని ఎస్సీసెల్ అధ్యక్షులు దోయ శ్రీనివాస్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ మల్కారం ఏ బ్లాక్ ఎస్సీసెల్ అధ్యక్షుడిగా దోయ శ్రీనివాస్‌ను నియమించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తో కలిసి మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తికుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం దోయ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కాంగ్రెస్ ఏ బ్లాక్ ఎస్సీసెల్ అధ్యక్షుడిగా నియమించినందుకు పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అనంతలక్ష్మి, సునీత, విజయ, మహేష్, పుల్లయ్య, బాలరాజు, టీవీ బాలరాజు, తదితరులున్నారు.

విజ్ఞానం-విద్యా సంస్థల మధ్య విస్తృత అంతరం



- అనురాగ్ యూనివర్సిటీ ఛాన్స్‌లర్ డాక్టర్ దేశాయ్

నవతెలంగాణ-ఘట్కేసర్

భారతదేశంలో సంపాదించిన విజ్ఞానం, విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య విస్తృత అంతరం ఉందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ వ్యవస్థాపక డైరెక్టర్, అనురాగ్ యూనివర్సిటీ ఛాన్స్‌లర్ డాక్టర్ దేశాయ్ అన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్‌లో ఉన్న అనురాగ్ యూనివర్సిటీలో ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్-ఇండస్ట్రీ ఇమ్మార్సివ్ ప్రోగ్రాం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా దేశాయ్ హాజరై మాట్లాడుతూ.. దేశంలో సంపాదించిన జ్ఞానం, అవసరమైన జ్ఞానం మధ్య విస్తృత అంతరం ఉందని తెలిపారు. పరిశ్రమలు, విద్యా సంస్థలు, విద్యార్థుల విజ్ఞానానికి, పరిశ్రమలకు అవసరమైన జ్ఞానానికి మధ్య అంతరం ఉందన్నారు. మనం బలమైన కనెక్షన్‌ను అభివృద్ధి చేయడంలో చిన్న చిన్న అడుగులు వేస్తున్నామని చెప్పారు. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి స్పష్టమైన విధానం లేకపోవడమే అందుకు కారణం అన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమ-అకాడమీయా సహకారం చట్టంపై పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ ఉట్ల, సీఈవో ఎస్.నీలిమ, ప్రాక్టీస్ ప్రొఫెసర్ వేణుగోపాల్, ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ మన్సూర్ పాష, అనురాగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ వి.విష్ణు వందన పాల్గొన్నారు.

బద్దం ధనుంజయ్ గౌడ్‌కు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-అంబర్‌పేట

ఉప్పల్ భగాయత్‌లోని గౌడ హాస్టల్ భావన నిర్మాణానికి విరాళం అందజేసిన గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్‌ను గౌడ హాస్టల్ అధ్యక్షులు మోతే చక్రవర్తి గౌడ్ నాగోల్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా మోతే చక్రవర్తి గౌడ్ మాట్లాడుతూ.. బద్దం ధనుంజయ్ గౌడ్ రాష్ట్ర గౌడ సంఘం అభివృద్ధికి నిరంతరం సేవలు అందిస్తూ గౌడ సామాజిక వర్గానికి అండగా ఉంటున్నారని తెలిపారు. నాగోల్‌లో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, నాయకులు జ్ఞానేశ్వర్ గౌడ్, సుర్వి భీష్మ గౌడ్, లింగాల నాగేశ్వరరావు గౌడ్, సిద్ధుగౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులున్నారు.

సైబర్ నేరాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర కీలకం

నవతెలంగాణ - ధూల్‌పేట్

సైబర్ నేరాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని పురానాపూల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అఫ్జల్‌గంజ్ ప్రధానోపాధ్యాయురాలు పి.ఎల్.పద్మజాకుమారి అన్నారు. బుధవారం పాఠశాల విద్యార్థులు పురానాపూల్‌లోని బస్తీల్లో సైబర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సెల్ ఫోన్‌లో అనవసరమైన వాటిపై నొక్క రాదని, పరిచయం లేని వాళ్లతో ఛాటింగ్ చేయరాదని సూచించారు. సైబర్ నేరాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు. తెలంగాణ విద్యా శాఖ క్యాప్, స్వచ్ఛంద సంస్థ, షీ టీం సంయుక్త ఆధ్వర్యంలో ఎనిమిది, తొమ్మిది తరగతుల విద్యార్థులకు సైబర్ అంబాసిడర్ అంటూ ఆన్‌లైన్ శిక్షణను ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుచరిత, అశోక్ బాబు, బల్వంత్‌రెడ్డి, డాక్టర్.ఎస్.విజయ భాస్కర్, శ్రీనివాస్, బబిత, కౌసర్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు..
చెందిన వ్యక్తికే ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలి

- ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి



నవతెలంగాణ-మేడ్చల్

మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా మేడ్చల్ జిల్లాకు చెందిన వ్యక్తికే అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాకు చెందిన స్థానిక నాయకుడికే ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించాలని అధినాయకత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డిని గెలిపించామని గుర్తు చేశారు. మేడ్చల్ జిల్లాకు చెందిన నాయకుల అభిప్రాయాలు తెలుసుకోకుండా స్వప్రయోజనాల కోసం వచ్చే నాయకులకు అధిష్ఠానం టిక్కెట్ ఇవ్వొద్దని కోరారు. జిల్లాకు సంబంధం లేని, నిన్న, మొన్న ఇతర పార్టీల నుంచి వచ్చిన వ్యక్తులకు అవకాశం ఇవ్వొద్దని వాపోయారు. జిల్లా పరిధిలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తులు, ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వని బలమైన వ్యక్తులకు టికెట్ కేటాయించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాలో పుట్టి పెరిగి ప్రతినిత్యం ప్రజల కష్టాలు తెలుసుకొని వారితో మమేకమవుతున్న వారు చాలామంది ఉన్నారని, వారికి అవకాశం ఇవ్వాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధం లేని ఇతర వ్యక్తులకు టికెట్ ఇస్తే పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన చెన్నారెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



సీఎం రేవంత్‌రెడ్డిని నేరేడ్‌మెట్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు చెన్నారెడ్డి బుధవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చెన్నారెడ్డి మాట్లాడుతూ ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని చెప్పారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి..
బ్రహ్మోత్సవాలకు హాజరైన వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని శ్రీ దాక్షాయని సమేత రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. కాగా బుధవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు



తోటకూర వజ్రేష్ యాదవ్ స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వడ్డించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చాపరాజు, మణికంఠ గౌడ్, మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, సాయిపేట శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్యనారాయణ, భాస్కర్ యాదవ్, నాయకులు సింగరేణి పోచయ్య, రాఘవేందర్ గౌడ్, మల్లేష్ గౌడ్, రేగు రాజు, సుదర్శన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రంజిత్, సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోకిరిల ఆగడాలను అరికట్టాలి : కార్పొరేటర్ శ్రీవాణి

నవతెలంగాణ-ఉప్పల్



పోకిరిల ఆగడాలను అరికట్టాలని రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి అన్నారు. రామంతపూర్‌లోని బఫర్ జోన్, చిన్న చెరువు, భావయాత్ర డీమార్ట్ సమీపంలో రాత్రి కాగానే పోకిరిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గంజాయి, మద్యం సేవించి దారిన పోయే వారిని బెదిరిస్తూ దాడులు చేస్తున్నారని వాపోయారు. వారి ఆగడాలను అరికట్టాలని బుధవారం ఉప్పల్ పీఎస్‌లో మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణికి వినతి పత్రం అందజేశారు. ఏసీపీ స్పందిస్తూ పోకిరిల ఆగడాల అడ్డుకట్ట వేయడానికి పెట్రోలింగ్ పెంచుతామని తెలిపారు. వారందరికీ మత్తు పదార్థాల వల్ల జరిగిన నష్టాలను వివరించి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ బాలచందర్, డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ-కాప్రా

సీఎం రేవంత్‌రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తా మని ప్రకటించిన సందర్భంగా వాసవీ మిత్రమండలి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ క్రాస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, సభ్యులు, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ మునగాల సతీష్ కుమార్ సికింద్రాబాద్‌లోని గణపతి ఆలయంలో మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు అందించిన తీర్థప్రసాదాలను ఆయన నివాసంలో అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ ఓదేలా సత్యనారాయణ, అర్చకులు పాల్గొన్నారు.

ఆదర్శ వృద్ధాశ్రమంలో అన్నదానం..

చామకూర మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా బాలాజీ నగర్‌లోని ఆదర్శ వృద్ధాశ్రమంలో జవహర్ నగర్ బీఆర్ఎస్ నాయకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అలూరి రాజశేఖర్, బండకింది ప్రసాద్ గౌడ్, మెట్టు వెంకన్న, బోయినపల్లి నర్సింహా, వృద్ధాశ్రమ నిర్వాహకులు బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందజేత

నవతెలంగాణ-ఉప్పల్



ప్రేరణ ఫౌండేషన్, సహృదయా ఫౌండేషన్ (యూఎస్ఏ) సంయుక్త ఆధ్వర్యంలో అంబర్‌పేటలోని నిరుపేద కుటుంబానికి ఉచితంగా కుట్టు మిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేరణ ఫౌండేషన్ ఫౌండర్ శరత్ సుదర్శి పాల్గొని ప్రేరణ ఫౌండేషన్ మహిళా సాధికారత కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే అంబర్ పేటకుచెందిన పావనికి కుటుంబ జీవనోపాధి కోసం కుట్టు మిషన్ అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా మిషన్ అందించేందుకు ఆర్థిక సహాయం అందజేసిన సహృదయా ఫౌండేషన్ (యూఎస్ఏ) ఫౌండర్ బిందు తాడివాకకు ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రేరణ సభ్యులు వై. వెంకటేశ్వర్లు, నారాయణ పాల్గొన్నారు.

ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-మేడ్చల్



బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు బుధవారం మండల పరిధిలోని పూడూరు గ్రామంలోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం జగన్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి శాలువా కప్పి మరకత శివలింగం ఫోటోను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు ఉషగారి శ్రీనివాస్, కౌన్సిలర్ హంసరాణి కృష్ణాగౌడ్ దంపతులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈటల జన్మదినం సందర్భంగా అన్నదానం



- హాజరైన ఏనుగు సుదర్శన్‌రెడ్డి
- సుద్దాల మధు మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు

నవతెలంగాణ-జవహర్‌నగర్

బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా సుద్దాల మధు మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి హాజరై అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మోడీ నాయకత్వంలో మూడోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బీజేఆర్‌నగర్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ అధ్యక్షులు కమల్, నాయకులు శ్రీనివాస్, బాలరాజు, డాక్టర్ యాదగిరి, జవహర్ నగర్ మహిళా ఉపాధ్యక్షురాలు మహేశ్వరి, సంతోష్ గుప్తా, జోగారావు, సన్నీ, లక్ష్మి శ్రవణ్, తదితరులున్నారు.

అల్వాల్‌లో అన్నదానం

బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మదినం పురస్కరించుకుని అల్వాల్ సర్కిల్‌లో డివిజన్ వారీగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అల్వాల్ డివిజన్‌లోని లేబర్ అడ్డా, మచ్చ బొల్లారంలో గోపాల్ నగర్, కౌకూర్ భూదేవి నగర్ ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ఏకతాటిపై ఉండి ఈటల రాజేందర్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దండుగుల వెంకటేష్, డివిజన్ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, మల్లికార్జున యాదవ్, హరినాథ్‌రావు, గణేష్, అనీల్, రాజు, కరుణ, సుజాత, అనురాధ, కార్యకర్తలు పాల్గొన్నారు.



'టీ కింగ్స్' స్టాల్‌ను ప్రారంభించిన విశాల్ గౌడ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ,132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, నూతనంగా ఏర్పాటు చేసిన టీ కింగ్స్ టీ స్టాల్‌ను, వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హజరై, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, స్వయం ఉపాధి నెలకొల్పుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో, టీకింగ్స్ ప్రొప్రైటర్స్ రవీందర్ బాబు, సురేష్ బాబు, పాస్టర్స్ రాంబాబు, స్వీత్ బాబు, జాన్, చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన ఎంఏ ఫహీమ్‌ను వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాశిపాక యాదగిరి కలిశారు. ఈ సందర్భంగా చైర్మెన్‌గా నియమితులైన ఎంఏ ఫహీమ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో, బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో, నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గం వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న నాటి మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి, నిధులు విడుదల చేసి అభివృద్ధికి సహకరించారని పేర్కొన్నారు. దీనికి కృతజ్ఞతగా మనందరం తిరిగి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అలాగే డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశాలకి రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

చేవెళ్ల గడ్డపై మూడోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం...

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు ప్రకటించారు. రాజేంద్ర నగర్‌లోని రంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో, చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌తో కలిసి జరిగిన సమావేశంలో, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, దాయనంద్ గుప్తా, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలేయాదయ్య, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అంజయ్య యాదవ్, డీసీఎంఎస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, యువ నేత కార్తీక్ రెడ్డిలతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా ముక్తకంఠంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తున్నారని, ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్‌ను ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని వారు పేర్కొన్నారు. త్వరలో పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తామన్నారు. పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



మల్లారెడ్డి యూనివర్శిటీలో ఇంటర్నేషనల్ గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్



● విదేశీ విద్యపై విద్యార్థులకు దిశానిర్దేశం

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రాంగణంలోని మల్లారెడ్డి యూనివర్సిటీ గ్లోబల్ ట్రీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సెంటర్ అండ్ గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ రెండు రోజులు ఏర్పాటు చేశారు. బుధవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, శ్రీకర్ ఆలపాటి పాల్గొన్నారు. మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్స్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సెంటర్ నూతన కార్యాలయం ప్రారంభించారు. అనంతరం మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మన తెలుగు పిల్లలు అమెరికాలో చాలా మంది ఉన్నారు. ప్రపంచంలో టాప్ సైంటిస్టులు, టాప్ డాక్టర్స్, ఏ రంగంలో చూసుకున్న మన తెలుగువాళ్లే ఉన్నారు. అందుకే అప్లికేషన్ నుంచి, మంచి యూనివర్శిటి ఎంపిక విధానం వరకు అన్ని సక్రమంగా ఉండాలన్నారు. 26, 30 దేశాలలోని వారు ఏ యూనివర్శిటికి పోయినా మల్లారెడ్డి యూనివర్శిటి అందుకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తోందని నేను మాట ఇస్తున్నాను తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకర్ అలపాటి మాట్లాడుతూ విదేశాలలో చదువుకొనే విద్యార్థులు ఎక్కడికెక్కడికో వెళ్ల కుండా అన్ని సేవలు గ్లోబల్ ఎడ్యుకేషన్ నుంచి మల్లారెడ్డి యూనివర్శిటీలో అందించడం జరుగుతుందన్నారు. ఫారిన్ వెళ్లే విద్యార్థులకు ఏలాంటి అంక్షలు లేకుండా రూ.60లక్షల వరకు మేము ప్రొవైడ్ చేస్తామని పేర్కొన్నారు. బుధవారం, గురువారం మల్లారెడ్డి యూనివర్శిటీలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ఉంటుంది. దీనిని విద్యార్థులందరూ వినియోగించుకొవాలన్నారు.

మేయర్‌ను కలిసిన జీఎల్ఆర్ కాలనీ సభ్యులు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12 వ డివిజన్ జీఎల్ఆర్ కాలనీ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు వారం బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా మేయర్ కార్యవర్గ సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కాలనీ సంక్షేమానికి ఎల్లపుడూ కృషి చేయాలని, అభివృద్ధి పనులకు ఎల్లపుడూ తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 నాయకులు గాలి శ్రీనివాస్, గోల్కొండ శ్రీను, రమణ, ధనరాజు, జీఎల్ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు సుబ్బరాజు, ఉపాధ్యక్షులు కళ్యాణ్, శ్రీనివాసరాజు, జెనరల్ సెక్రెటరీ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ చెరువులో గుర్రపు డెక్క తొలగింపు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, ఎల్లమ్మ చెరువు నిండా పేరుకుపోయిన గుఱ్ఱపు డెక్కను, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు, జీహెచ్ఎంసీ ఎంటమాలజి సిబ్బంది, హిటాచి మిషన్ సహాయంతో తొలగించారు.ఎల్లమ్మ చెరువులో పరిసర ప్రాంతాల నుంచి వచ్చి చేరే డ్రయినేజీ మురుగు నీరు తో అలాగే, గుఱ్ఱపు డేక్క ఆకుతో పూర్తిగా నిండి పోవడంతో, చెరువు పరిసర కాలనీల ప్రజలు, మురుగు నీటి కంపు వాసనతో, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నట్లుగా ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ ఉషారాణి, ఎంటమాలజీ సూపర్ వైజర్లు డి.నరసింహులు, మహేందర్ రెడ్డి, ఎంటమాలజీ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో ఎన్నికల విషయంపై చర్చించారు.

నవతెలంగాణ-దుండిగల్

మెడికల్ కాలేజీ ఏర్పాటుపై ఆరా





● అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ పనులను పరిశీలించిన క్రిస్టినా

నవతెలంగాణ-సిటీబ్యూరో

కుత్బుల్లాపూర్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లోని వీసీ మీటింగ్ హాల్‌లో కుత్బుల్లాపూర్‌లో మెడికల్ కాలేజీ స్థాపన ఏర్పాట్లపై జిల్ల కలెక్టర్ గౌతమ్‌తో సమావేశమయ్యారు. మెడికల్ కాలేజీ ప్రతిపాదనలు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. వైద్య కళాశాల, ఆరోగ్య సంరక్షణ, ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న టిమ్స్ హాస్పిటల్ పనులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న భవనాన్ని కలియ తిరిగి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. హాస్పటల్ నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీస్తూ, పనులు ఎంత వరకు పూర్తయ్యాయని, ఇంకా ఎన్ని పనులు పెండింగ్‌లో ఉనానయని, ఎప్పటి వరకు పనులు పూర్తవుతాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకు న్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనుల వివరాలను సంబంధిత అధికారులు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సెక్రెటరీ ఆదేశించారు. ఈ పర్యటనలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ వాణి, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత అధికారులు ఉన్నారు.

'చిల్ బ్రో టేస్టీ డ్రింక్స్'ను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్‌లోని కేవీఆర్ వ్యాలీలో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన చిల్ బ్రో టేస్టీ డ్రింక్స్ (చెరుకు రసం)ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు నూతనంగ ఏర్పాటు చేసిన వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ డిఫెన్స్ కాలేజీ అఫ్ మినిస్ట్రీ, డిఫెన్స్ కోర్స్ ఆన్ నేషనల్ సెక్యూ రిటీ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ 16 మంది సభ్యుల బృందం బుధవారం బయాల జికల్ ఇండస్ట్రీస్‌ని సందర్శించింది. అనంతరం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసిన వారికి జిల్లా కలెక్టర్ గౌతమ్ స్వాగతం పలికారు. జిల్లా పరిపాలన, వివిధ శాఖల గురించి సభ్యులకు కలెక్టర్ వివరించారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

The general public are hereby informed that **Mr. G. Shyam Yadav S/o G.Narsimha Yadav** has approached M/s Shriram Finance Ltd, Chikkadpally branch for depositing his title deeds under Gift Settlement Deed Doc. No. 1423 of 2007 Dt:-15-06-2007 by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) Seven days from today, failing which the loan amount will be sanctioned to Mr. G. Shyam Yadav S/o G.Narsimha Yadav and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of House bearing No. 12-10-587/2/K3 admeasuring 58 Sq.yds equivalent to 48.8 Sq.mtrs Situated at Medi Bavi, Sithafalmandi, Secunderabad Telangana State, and Bounded as Follows:-
North: H-No:-12-10-587/2/F/2
South: H-No:-12-10-587/2/K4
East : Neighbours Land
West : Road

For NomosVistas, The Lawyers,
Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

గౌరవనీయ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ ఎక్సైజ్ కోర్టు సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి వారి న్యాయస్థానములో
ఓఎస్ నం. 872 ఆఫ్ 2021 లో

వీరి మధ్య:
తూటుకూరి రఘునాథ రెడ్డి ...వాది
మరియు
టి. మధుసూదన్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

వీరికి:
డి2 . టి. శ్రీమన్నారాయణ, తండ్రి టి. వెంకట స్వామి, వయస్సు సుమారు 71 సంవత్సరాలు, వృత్తి: విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి, నివాసం, ఎల్ఐజి 36, హుడా కాలనీ, ముష్కమహల్, రాజేంద్రనగర్, హైదరాబాద్.
డి3. టి. సుధాకర్, తండ్రి టి. వెంకట స్వామి, వయస్సు సుమారు 67 సంవత్సరాలు, వృత్తి: విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి, నివాసం, సి3/471, హుడా కాలనీ, చందానగర్, హైదరాబాద్.
డి4. టి. హరి మోహన్, తండ్రి కీ.శే. విజయ భాస్కర్, వయస్సు సుమారు 51 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ సర్వీసు, నివాసం, ఇం.నం: 9-1-19/5, వినాయక్ నగర్, లంగర్ హౌస్, హైదరాబాద్.
డి5. టి శ్రీనివాస్, తండ్రి కీ.శే. విజయ భాస్కర్, వయస్సు సుమారు 45 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ సర్వీస్, నివాసం, ఇం.నం: 9-1-19/5, వినాయక్ నగర్, లంగర్ హౌస్, హైదరాబాద్.
డి6. టి. శ్రీకాంత్, తండ్రి కీ.శే. విజయ భాస్కర్, వయస్సు సుమారు 43 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ బిజినెస్, నివాసం, ఇం.నం: 9-1-19/5, వినాయక్ నగర్, లంగర్ హౌస్, హైదరాబాద్.
డి7.ఎం. సుధారాణి, భర్త టి.ప్రసాద్, మరియు తండ్రి కీ.శే. విజయ భాస్కర్, వయస్సు సుమారు 46 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం, ఇం.నం: 1-97/4 తూముకుంట గ్రామం, హకీమ్ పేట్, షామీర్ పేట్ మండల్, మేడ్చెల్, మల్కాజ్గిరి జిల్లా.
అయ్యా,

ఇంద్రకరణ్ గ్రామంలోని సర్వే నంబరు 351లోని దావా షెడ్యూలు నివేశన స్థలాలకు సంబంధించి హక్కుపత్రము మరియు శాశ్వత నిలుపుదల కోసం మరియు మీరు వ్రాసిన రిజిస్టర్ విక్రయ పత్రాలను రద్దు చేయడం కోసం పైన పేర్కొనబడిన వాదులు దావా దాఖలు చేసి ఉన్నట్లుగా దయచేసి గమనం లోనికి తీసుకోండి. మీ అందరికీ ఆజ్ఞా ఉత్తర్వులు పంపించినప్పటికీ, మీరు ఉద్దేశపూర్వకంగా నోటీసులు తీసుకోకుండా తప్పించుకుంటున్నారు మరి అందువల్ల ఈ వార్తాపత్రికలో ప్రచురణ ద్వారా మీ అందరికీ ప్రత్యామ్నాయ సేవా మార్గం ద్వారా నోటీసులు/ఆజ్ఞలను జారీ చేయాల్సిందిగా గౌరవనీయ న్యాయస్థానం ఆదేశించడమైనది మరియు ఈ విషయం మీ దృష్టికి తెస్తూ మీరు 12-04-2024 వ తేదీన హాజరు కావాల్సిందిగా ఆదేశించడమైనది.కాబట్టి దయచేసి 12-04-2024 తేదీన ఉదయం 10.30 గంటలకు పై గౌరవనీయ న్యాయస్థానం ముందు ఈ కేసును వాదించడానికి వ్యక్తిగతంగా గానీ లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరు కావడానికి అనుకూలత చేసుకోండి. అందుకు విఫలమైన పక్షములో, రికార్డుపై అందుబాటులో ఉన్న సమాచారం మేరకు ఈ విషయము నిర్ణయించబడుతుంది. అందువల్ల ఈ నోటీసు ఇవ్వడమైనది.

(న్యాయస్థానం వారి ఉత్తర్వుల మేరకు)
ఎం. విట్టల్,
అడ్వొకేట్
ఫ్లాట్ నం.102, ఆదిత్య సిలికాన్ హైట్స్, తెల్లాపూర్, ఆర్.సి. పురం మండల్, సంగారెడ్డి జిల్లా,
ఫోన్ నం.9848110808

IN THE COURT OF I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S.NO.1267 OF 2022.

Between :
Gousiya Begum ...Plaintiff
And
Md. Shaik Madar and others ...Defendants

To
D9. Md. Tajoddin, S/o. Raheemuddin, age:56 years, Occu: Agriculture, R/o. Chinthalapally village, Elkathurthy Mandal, Hanamkonda District.

Whereas the above named plaintiff has filed the above suit against you and other defendants for a decree of declaration of title and perpetual injunction in respect of the suit schedule property and the same is posted on 8-5-2024 for your appearance. You are hereby called upon to appear in person or through advocate in the above court on 8-5-2024 at 10:30 A.M. If you fail to attend the honourable court on the above date, the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //
MOHD. VALIUDDIN
Advocate for the Plaintiff,
H.No. 14-2-104,
Mandi Bazar, Warangal
Date:18-3-2024 Cell:98482 28127

IN THE COURT OF THE HON'BLE 1st ADDL DISTRICT AND SESSIONS JUDGE AT : BHONGIR
AS.No.69 OF 2022

Between:
Alimineti Krishna Reddy ....Appellant
AND
Alimineti Anantha Reddy (Since died) ....Respondents

NOTICE

To,
- Vakiti Suryakala W/o. Raji Reddy R/o.H.No.9-24,HMT Nagar,Nacharam,Hyderabad.
- Shanga Susheela W/o.Raghunanda Reddy R/o. Panthangi (Vi) Choutuppal (Vi & M).
- Alimineti Narsireddy S/o. Anatha Reddy,R/o.Kushaiguda,Hyderabad
- Alimineti Santhosh Reddy S/o. Late Anantha Reddy,Flat No.501, Ghat kesar (Vi) and (M) Medchal-Malkajgiri.

Please take the notice that the above named Appellant filed the above named suit against Respondents No.5 to 8 and said case posted to 03.04.2024 for appearance of Respondents inspite of this notice if you the above named Respondents not fails to appear before mentioned Hon'ble court on 03.04.2024 10.30 A.M.,either in personal or through an Advocate otherwise you will be set exparte and the Hon'ble court will passed appropriate Order's on merits.

// BY ORDER OF THE COURT//
CH.NARENDRA PRASAD
P.SREEDHAR, I.KISTAIAH,
N.MAHENDRA,
Advocates,Bhongir.
Cell:9247121003.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM EXCICE COURT SANGAREDDY DISTRICT, AT: SANGA REDDY
I.A.NO. 112 OF 2022
IN
O.S. NO. 872 OF 2021

Between:-
Tutukuri Raghunath Reddy Plaintiff
And
T. Madhusudhan and Others ...Defendants

To
R12 T. Nalini W/o.late T.Madhusudhan, aged 68 years, R/o.Sowbhagya Bangle Stores, Opp: Municipal Office, Shankarpally, Ranga Reddy district.
R13.T.Vijaya Saradhi S/o.late T.Madhusudhan, aged 46 years, R/o.Sowbhagya Bangle Stores, Opp:Municipal Office,Shankarpally Ranga Reddy district.
R14.D.Praneetha W/o.Gopal, aged 44 years, occ:house wife, H.No.5-3-18, Near Hanumanth Rao House, BJP Office road, Kukatpally, R.R.district
R15. B.Saritha W/o.Ramesh, aged 42 years, occ:house hold, Flat No.103, Gangothri Dharani Residency, OppAveerbhava Play School, Balaji Hills, Nezampet Village, Qutbullapur Mandal, Ranga Reddy district.

Madam/Sir/s
Please take notice that the above named plaintiffs filed a suit for declaration of title and Perpetual Injunction inrespect of suit schedule plots in Sy.No.351 of Indrakaran village and for annulment of registered sale deeds executed by your family head. After death of T.Madhusudhan Garu, you were sought for impleadment in the above suit. Despite sending notices to you all, you were intentionally avoiding to take notices and hence the Hon'ble Court was pleased to order notices/summons by way of substituted service on you all through publication in this News Paper and the matter stands posted to 12-04-2024 for your notice and appearance.

Therefore please make it to be convenient to present on 12-04-2024 at 10.30 A.M. before the above Hon'ble Court either personally or through your Advocate to defend the case. Failing which the matter will be decided in your absence as per material available on record. Hence this notice.

(BY ORDER OF THE COURT)
M.Vittal
Advocate
Flat No.102, Aditya Silicon Heights, Tellapur, R.C.Puram Mandal, Sanga Reddy dist.
Ph.No.9848110808

DOCUMENT LOST

BASWA RAMARAO S/o Late B.Venkatarao would like to inform the general public that the original Sale Deed Dt.2/6/1994 registered as Document No.6219/1994 at the office of Sub-Registrar Hayath Nagar, R.R.District has been lost/misplaced by me. If any person/s finds the above mentioned Document or is in possession of the aforementioned Document is requested to return the same within a period of 7 (Seven) days from the date of this Publication of this notice.

D.Gangadhar Patnaik
Advocate
Shop No.9, Saraswathi Nagar Colony, Lothukunta, Secunderabad, TS-500015. Mobile:9885743734

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENT TRIBUNAL-CUM-IX ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
M.V.O.P.NO.356 OF 2023

BETWEEN:
MOHAMMED MOHSIN ... PETITIONER
A N D
SATTAR KISHORE
And others .. RESPONDENTS

To
R-1 Sattar Kishore, S/o Venkatesh, Aged about 40 years, Occ: Owner of Crime Vehicle, R/o H.No.3-52, Kandlakoya, Gowdavalli, Medchal-Malkajgiri District – 501 401. R-3 Usmanthula Rohit, S/o Usmanthula Usenappa, Aged about 25 years, Occ: Driver of the Crime Vehicle R/o H.No.5-34/1, Kondlakoya, Gowdavalli, Medchal-Malkajgiri District – 501 401.

NOTICE

The Petitioners herein had filed the above petition for compensation under Section 166 of the M.V.Act, 1988 and Rule 475/1B of A.P.M.V.Rules, 1989, R/w Section 140 (c) of M.V.Act, 1988 against the Respondents which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above O.P. and the matter is posted to 26.03.2024 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
M.RAJ KUMAR,
Advocate,
H.No.11-8-186/1193, G4, V.G.Homes Apartment, Road No.5, Sai Krishna Nagar Colony, Saroornagar, Hyderabad - 500 035

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM EXCICE COURT SANGAREDDY DISTRICT, AT: SANGA REDDY
O.S. No. 872 Of 2021

Between:-
Tutukuri Raghunath Reddy Plaintiff
And
T. Madhusudhan and Others ...Defendants

To
D2. T. Srimannarayana, S/o T. Venkata Swamy, aged about 71 yrs, Occ: Retd. Govt. Employee, R/o LIG 36, Huda Colony, Mushkmahal, Rajendranagar Hyd
D3. T. Sudhakar S/o T. Venkata Swamy, Aged bout 67 yrs, Occ: Retd. Govt. Employee, R/o C3/471, Huda Colony, Chandanagar, Hyd
D4. T. Hari Mohan S/o Late Vijaya Bhaskar, aged about 51 yrs, Occ: Govt Service, R/o H.No. 9-1-19/5, Vinayak Nagar, Langer House, Hyd
D5. T. Srinivas S/o Late Vijaya Bhaskar, aged about 45 yrs, Occ: Private Service, R/o H.No. 9-1-19/5, Vinayak Nagar, Langer House, Hyderabad.
D6. T. Srikanth S/o Late Vijaya Bhaskar, aged about 43 yrs, Occ: Govt Business, R/o H.No. 9-1-19/5, Vinayak Nagar, Langer House, Hyderabad.
D7. M. Sandya Rani W/o T. Prasad & D/o late. Vijaya Bhaskar Reddy, aged bout 46 yrs, Occ: House wife, R/o H.No. 1-97/4 Thumukunta Village, Hakeempet, Shameerpet Mandal, Medchal Malkajgiri district.

Sir/s
Please take notice that the above named plaintiffs filed a suit for declaration of title and Perpetual Injunction inrespect of suit schedule plots in Sy.No.351 of Indrakaran village and for annulment of registered sale deeds executed by you. Despite sending summons to you all, you were intentionally avoiding to take notices and hence the Hon'ble Court was pleased to order summons by way of substituted service on you all through publication in this News Paper and the matter stands posted to 12-04-2024 for your notice and appearance.

Therefore please make it to be convenient to present on 12-04-2024 at 10.30 A.M. before the above Hon'ble Court either personally or through your Advocate to defend the case. Failing which the matter will be decided as per material available on record. Hence this notice.

(BY ORDER OF THE COURT)
M.Vittal
Advocate
Flat No.102, Aditya Silicon Heights, Tellapur, R.C.Puram Mandal, Sanga Reddy dist.
Ph.No.9848110808

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం
గురువారం | మార్చి 21, 2024 | www.navatelangana.com

'ప్రమాదకరమైన స్థాయిలో నిద్ర రుగ్మతలు'



నవతెలంగాణ-సిటీబ్యూరో

భారతీయ పిల్లల్లో ప్రమాదకరమైన స్థాయిలో నిద్ర రుగ్మతలు పెరుగుతున్నాయని అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, పల్మనాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ జక్కా తెలిపారు. ఇటీవల నిర్వహించిన అధ్యయంలో పలు వెల్లడయ్యాయి. ఈ అధ్యయనాన్ని నిర్వహించిన ప్రముఖ వైద్యుల్లో డాక్టర్ శ్రీనివాస్ పలు విషయాలను వెల్లడించారు. "భారతీయ పిల్లల్లో నిద్ర రుగ్మతలు అనేది వాస్తవం. మన ప్రస్తుత జీవనశైలికి ఇది ఒక సవాలు. అధిక సంఖ్య లో పిల్లలు నిద్ర లేమిని ఎదుర్కొంటోన్నారు. నిద్ర సమస్యలను పరిష్కరించడానికి ముందస్తు జోక్యం పిల్లల మొత్తం ఆరోగ్యం, అభివృద్ధిని సానుకూలంగా ప్రభావితం చేస్తుంది" అని తెలిపారు.

మీర్‌పేట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతనంగా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను బుధవారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా పాస్టర్ ధాని బాబు, ఉపాధ్యక్షు లుగా పాస్టర్ వరప్రసాద్, పాస్టర్ ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ ఈసాక్, కార్యదర్శిగా పాస్టర్ జయపాల్, కోశాధి కారిగా బ్రదర్ జాన్, కార్యనిర్వాహక సభ్యులుగా పాస్టర్స్ ప్రమోద్, జయపాల్, న్యాయ సలహాదారులుగా యదాల కిషోర్ బాబు, గురువయ్య, సలహాదారులుగా డాక్టర్ ఎగదర్ సతులురి, జోసెఫ్ ఇమ్మానుల్ ఎన్నికయ్యారు.

అంతర్జాతీయ కాల్స్‌ను లోకల్ కాల్స్‌గా...



- మారుస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు
- మూడు రూటర్స్‌తోపాటు, 6 ల్యాప్‌టాప్‌లు తదితర పరికరాల స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంటర్నెట్ సహాయంతో అంతర్జాతీయ కాల్స్‌ను లోకల్ కాల్స్‌గా మారుస్తున్న ఇద్దరు నిందితులను సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అధికారులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి మూడు రూటర్స్‌తోపాటు, 6ల్యాప్‌టాప్‌లు తదితర పరికరాల స్వాధీనం చేసుకున్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో టాస్క్‌ఫోర్సు డీసీపీ రేష్మి పెరుమాళ్ వివరాలను తెలిపారు. యాకుత్‌పురాకు చెందిన హిదాయత్ అలీ, బోరబండాకు చెందిన ముజాహెద్ అహ్మద్ సంతోష్‌నగర్, బాలాపూర్‌లో కంప్యూటర్ సేల్స్ అండ్ సర్వీసెస్ పేరుతో వ్యాపారం చేస్తున్నారు. వ్యాపారంలో ఆశించినంత మేరకు సంపాదన లేకపోవడంతో ఇంటర్నెట్ ద్వారా వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రోటోకాల్ పరికరాన్ని ఉపయోగించి అంతర్జాతీయ కాల్స్‌ను లోకల్‌కాల్స్‌గా మారుస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. అందుకోసం ప్రత్యేకంగా సిమ్‌కార్డులను ఉపయోగిస్తున్నారు. సంతోష్‌నగర్, బాలాపూర్ కేంద్రంగా కొనసాగుతున్న ఈ దందాపై టాస్క్‌ఫోర్సు పోలీసులకు సమాచారం అందింది. దాంతో టెలీకాం శాఖ అధికారులతో కలిసి ప్రత్యేక దాడులు నిర్వహించి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. అంతర్జాతీయ కాల్స్‌ను లోకల్ కాల్స్‌గా మార్చడంతో దేశభద్రతకు ముప్పువాటిళ్లే ప్రమాద ముందని డీసీపీ తెలిపారు. వ్యక్తిగత డేటా కూడా చోరీ అవుతుం దన్నారు. సంతోష్‌నగర్, బాలా పూర్ ఇంటిని అద్దెకు తీసుకు న్నారని దందాకొనసాగించారి తెలిపారు. నిందితులు రూటింగ్ కోసం ప్రత్యేక ఇంటర్నెట్ కనెక్షన్, వందల సిమ్‌కార్డులను ఉపయో గించారని డీసీపీ తెలిపారు. ఇంటిని అద్దెకు ఇచ్చేముందు కిరాయి దారుల పూర్తి వివరాను సేకరించాలని, వారు ఏం చేస్తున్నారో చెక్‌చేయాలని డీసీపీ ఇంటి యజమానులకు సూచించారు. అంతర్జాతీయ కాల్స్‌ను లోకల్‌కాల్స్‌గా మార్చడం వల్లా టెలీకాం శాఖకు భారీ నష్టం వస్తుందని టెలీకాం శాఖ సెక్యూరిటీ డిప్యూటీ జనరల్ వై.శ్రీనివాసరావు తెలిపారు. కాల్ రూటింగ్ అనే ది చట్టవిరుద్ధమని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ శ్రీనివాస్‌రావుతోపాటు ఇన్‌స్పెక్టర్లు షేక్ జాకీర్ హుస్సేయిన్, కే.శ్రీకాంత్, ఎస్ఐలు జీ.అంజనేయులు, కే.నర్సింహులు, నవీన్, టెలీకాం శాఖ అధికారి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యలు పరిష్కరించండి

- క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు తగినన్ని నిధులు కేటాయించాలి
- జనాభా దామాషాగా క్రైస్తవులకు రాజకీయ అవకాశాలు కల్పించాలి
- సీపీఐ ఎమ్మెల్యే కూనంనేనికి 'క్రిస్టియన్ డెమోక్రటిక్ మూమెంట్' వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

క్రైస్తవుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని 'క్రిస్టియన్ డెమోక్రటిక్ మూమెంట్' (క్రైస్తవ ప్రజాస్వామ్య ఉద్యమం) అధ్యక్షులు ఏ.మెల్కిసెదెక్, ఉపాధ్యక్షులు టీ.సీ.క్రిస్టోఫర్ సుధాకర్ కోరారు. ఈ మేరకు మంగళవారం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. 'క్రిస్టియన్ డెమోక్రటిక్ మూమెంట్' ఆధ్వర్యంలో ఈ నెల 8న సికింద్రాబాద్‌లోని అమృతవాణీలో 'క్రైస్తవుల సమస్యలు-రాజ్యాంగ పరిష్కారం' అంశంపై నిర్వహించిన సదస్సు వివరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. క్రైస్తవుల సమస్యలను పరిష్కరించేలా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చేర్చాలని కోరారు. అంతేకాకుండా జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సూచించిన విధంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించే విధంగా పార్లమెంటులో 'దళిత క్రైస్తవ రిజర్వేషన్ బిల్లు' అంశాన్ని ప్రవేశ పెట్టేవిధంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టి తీసుకెవెళ్లాలని కోరారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించాలని, నిందితులపై చట్టంప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. క్రైస్తవులకు రక్షణ కలిగించే విధంగా, ఒక చట్టాన్ని రూపొందించాలన్నారు. 'మత మార్పిడి నిరోధక బిల్లును' రద్దు చేయాలన్నారు. అంతేకాకుండా చర్చి నిర్మాణంలో నియమ నిబంధనలను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సులభతరం చేయాలన్నారు. పాస్టర్లకు ప్రభుత్వం గౌరవ వేతం చెల్లించాలని, ఇండ్లు కేటాయించాలని, పాస్టర్ల కుటుంబ సభ్యులకు ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ సమర్థవంతంగా పనిచేసేందుకు తగినన్ని నిధులు కేటాయించాలని, క్రైస్తవ యువతి యువకులకు ఉద్యోగం, స్వయం ఉపాధి పథకాలను పటిష్టంగా అమలుచేయాలన్నారు. జనాభా దామాషా పద్ధతిలో క్రైస్తవులకు రాజకీయ అవకాశాలను కల్పించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సాంబశివరాలు మీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చినట్టు అధ్యక్షులు ఏ.మెల్కిసెదెక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ఇ. ఆల్బర్ట్ కురేష్, సీపీఐ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కే. ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-హాయత్ నగర్

టాటా ఏసీఈ వాహనం ఢీకొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ఒంగోలు నుంచి టాటా బీఆర్ ఏపీ 39వీఎస్ 4476 గల వాహనం బోయినపల్లి కి వెళ్తున్న క్రమంలో ఎల్బీనగర్ లో ఉన్న నార్సింగ్ క్లాత్ షాప్ వద్దకు రాగానే ఎదురుగా రాంగ్ రూట్ లో టీఎస్ 07 జేఆర్ 4026గల ద్వి చక్ర వాహనంపై వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొట్టింది. దాంతో బైక్ పై ఉన్న వ్యక్తి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

అక్రమ మద్యం విక్రయిస్తున్న ముగ్గురు అరెస్టు



నవతెలంగాణ-హాయత్ నగర్

అక్రమ మద్యం అమ్ముతున్న ముగ్గురిని ఎల్బీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం మన్సూరాబాద్ లో పుచ్చల జగత్ రెడ్డిని, అలాగే ఎల్బీనగర్ శ్రీకాంత్ చారి విగ్రహం ఎదురుగా టీ దుకాణంలో షేక్ రహీంను, భరత్ నగర్ లో కుషాల్ ఫంక్షన్ హాల్ వద్ద భీమన పల్లి యాదయ్యల నుంచి 33.42 లీటర్ల మద్యం,15బీర్లు స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్ కు తరలించినట్టు వెల్లడించారు.

ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు

- మేయర్ చిగిరింత పారిజాత నర్సిం హారెడ్డి
- పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

సమాజంలో ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, ప్రతీ ఒక్కరు సమాజ సేవలో భాగస్వాములు కావాలని అలాంటి వారికే మంచి గుర్తింపు లభిస్తుందని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 31వ డివిజన్ శ్రీ సాయిబాలజీ హెూమ్స్ కాలనీలో వివిధ హెూదాలో ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేసి పదవి విరమణ పొందిన మాజీ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మేయర్ పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరు సమాజంలో పేదలకు అందుబాటులో ఉండి వారికి మానవతా హృదయంతో సేవ చేయటం ద్వారనే మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ప్రతీ ఒక్కరు తమకు తోచిన విధంగా పేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రమా శంకర్, శ్రీరామ్ శర్మ చంద్రయ్య, ప్రకాష్, కిషోర్, చెన్నయ్య పవన్, నందకిషోర్, గిరిప్రసాద్, శ్రీకాంత్, నంధ కిషోర్, అరుణ్ గౌడ్, వెంకటేష్, రాజు గౌడ్, రేవంత్, కృష్ణ, రమణ, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ కాలేజీలో షార్ట్ టర్మ్ కోచింగ్ ప్రారంభం



నవతెలంగాణ-చైతన్యపురి

కొత్తపేటలోని శ్రీరామ్ జూనియర్ కళాశాలలో షార్ట్ టర్మ్ కోర్సులు ప్రారంభించామని కళాశాల చైర్మెన్ దాచేపల్లి రమేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఐఐటి ,నీట్, ఎంసెట్ కోచింగ్ ప్రారంభ మైందని ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు ముగిసి వారం రోజులు గడిచాయని.. సమయం వృధా చేసుకోకుండా విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. అత్యుత్తమ బోధన సిబ్బందిచే కోచింగ్ ఇస్తామని తెలిపారు.



బార్ అసోసియేషన్ అధ్యక్ష అభ్యర్థిగా జిల్లా రమేష్

నవతెలంగాణ - చైతన్యపురి

ఎల్బీనగర్‌లోని రంగారెడ్డి జిల్లా కోర్టు అవరణలో రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల కోసం ప్రెసిడెంట్ పదవికి అభ్యర్థిగా జిల్లా రమేష్ (అడ్వకేట్), భారీ ఎత్తున తనకు మద్దతు తెలిపిన అడ్వకేట్‌లతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. కోర్టులో ప్రతీ ఒక్క న్యాయవాదిని కలిసి ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సురేష్, శేషగిరిరావు, ముత్యం చారి, భగీరథ, శ్రీశైలం, నర్సింహ్మా కిషోర్, విఘ్నేష్, కైసర్, వీర్ నాయక్, పెద్దవూర సైదులు, శ్రీను , కొమరయ్య, రామారావు, రాజేంద్ర ప్రసాద్, బసవ రాజ్, ప్రదీప్ , శిరీష, విజయకుమారి, లలిత, రామ చందన, అశ్విని, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

- తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ -ఎల్బీనగర్

తెలంగాణ రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మల్ రెడ్డి రాంరెడ్డి నియమితులైన సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు ప్రముఖులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. పార్టీ కార్యాలయంలో ఎల్బీనగర్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నియోజవర్గంలోని కాలనీలలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే సంబంధిత శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ రాజ్యం' తీసుకురావాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పానికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. 100 రోజులు పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు వాగ్దానం చేసిన హామీలను నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని తెలిపారు. రాబోయే ఎంపీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ 14కు పైగా స్థానాలలో విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

మానవత్వం చాటుకున్న 'బొక్క' కుటుంబ సభ్యులు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మానవ సేవే మాధవ సేవగా భావించి మాత దేవో భవ అనాథాశ్రమానికి బొక్క కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నట్టు ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్‌లో ఉన్న మాతదేవోభవ అనాథాశ్రమం చేస్తున్న సేవా కార్యక్రమాలు మీ అందరికి తెలిసిన విషయమేనన్నారు. మనమే సంతోషంగా ఉంటే సరిపోదు.. మన చుట్టూ ఉన్న వాళ్ళు కూడా సంతోషంగా ఉండాలని, తోచినంతలో పది మందికి సహాయ సహకారాలు అందించాలనే గొప్ప సంకల్పంతో ఈ ఆశ్రమంలోని 123 మంది అనాథ మానసిక వికలాంగుల కోసం బొక్క రాంరెడ్డి-అరుణల కుమార్తె బొక్క అర్షిత తన సంపాదనలో మొదటి వేతనం రూ.21వేలు అందజేశారు. అదే విధంగా ఆశ్రమంలో అందరికీ పండ్లు పంపిణీ చేశారని తెలిపారు. ఒక్కరితో మొదలైన ఆశ్రమం ప్రస్తుతం 123 మందికి చేరుకుందన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో నడుస్తున్న మాతృ దేవోభవ ఆశ్రమానికి రూ.21,001/- అందించిన బొక్క అర్షిత ఇంత గొప్ప మానవతామూర్తిని కన్న తల్లిదండ్రులు బొక్క రాంరెడ్డి-అరుణలకు 123 మంది అనాధల తరఫున ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీలు, సరదాలు, షాపింగ్‌లు అంటూ వృధా ఖర్చులు పెట్టే ఈ లోకంలో అర్షిత లాంటి వారు కోటిలో ఒకరు మాత్రమే ఉంటారని కొనియాడారు. అలాగే ఇంకెవరైనా దాతలు ముందుకు వచ్చి అనాథలకు సహాయ,సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొక్క రాంరెడ్డి, బొక్క అర్షిత, సందీప్ రెడ్డి, ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పొట్టగొడుతున్న పండ్ల మార్కెట్ సెక్రెటరీ



- గతేడాది ఇవ్వాల్సిన లైసెన్సు ఇవ్వలేదు
- హమాలీ చార్జి పెంపులో జాప్యం
- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

బాట సింగారం పండ్ల మార్కెట్ సెక్రెటరి నరసింహ రెడ్డి కార్మికుల పొట్ట కొడుతున్నారని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి అన్నారు. పండ్ల మార్కెట్ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బాట సింగారంలోని పండ్ల మార్కెట్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సిరెడ్డి మాట్లాడుతూ హమాలి చార్జీలు పెంచడంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్నారని మండి పడ్డారు. కార్మికులందరికీ లైసెన్స్ లు ఇవ్వాలని సంవత్సరం నుంచి కోరుతున్నా ఇప్పటికి లైసెన్స్ ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్‌తో సమావేశమైన అనంతరం ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటికి నెరవేరలేదన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన వారిపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. అలాగే కలెక్టర్ నేరుగా సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు యూనిఫాం, బూట్లు, ఇతర సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం. వీరయ్య నాయకులు పోచయ్య, ఎండీ షరీఫ్, బుచ్చమ్మ ,ఊతప్ప మున్నా, మసూద్, రాములు, శంకర్ , హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

ఫౌండర్ చైర్మెన్ కాచం సత్యనారాయణ గుప్త



నవతెలంగాణ - చైతన్యపురి

వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మెన్ కాచం సత్యనారాయణ గుప్తా అన్నారు. మంగళవారం చైతన్యపురిలోని వైశ్య వికాస వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైశ్యులలో కూడా ఇంకా కడుపేదరికంలో బతుకులు వెలదీస్తున్నారని అన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా వారిని ఆదుకునేందుకు కృషి చేయాలని కోరారు. వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో ఈనెల 26న మంగళవారం కర్మన్ ఘాట్ లోని శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మెన్‌గా నియామకమైన కల్వ సుజాత గుప్తా కు పౌర సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాన్సాని సుధీర్ సాయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక సభ్యులు కాచం సాయి, యం.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

చల్లా నర్సింహా రెడ్డికి ప్రత్యేక అభినందనలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మెన్‌గా ఎన్నికైన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహ్మా రెడ్డిని బుధవారం ఆయన నివాసంలో మాజీ జెడ్పీటీసీ బంగారు సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డిల ఆధ్వర్యంలో కలసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాచల్లా నర్సింహా రెడ్డికి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. నర్సింహా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు.పార్టీ అధిష్టానం తనను గుర్తించి కార్పొరేషన్ చైర్మెన్‌గా ఎంపిక చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.తన బాధ్యతను సక్రమంగా నిర్వహించి ప్రజలకు సేవ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓగం బిక్షపతి రెడ్డి ,రామిడి మల్లారెడ్డి, కే. రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురి : తెలంగాణ పట్టణ మౌలిక సదుపాయాల ఆర్థిక శాఖసంస్థ చైర్మెన్ గా నియామకమైన చల్లా నరసింహారెడ్డిని రంగారెడ్డి జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు బుధవారం కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా కార్యాలయం మందమల్లమ్మ వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్కలంక శ్రీనివాసరావు మాట్లాడుతూ, కార్యకర్తల కష్టంతో సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఈ రాష్ట్రంలో తిరుగులేని మెజార్టీని సాధించిందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కూడా ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేసే కాంగ్రెస్ ను కేంద్రంలో అధికారంలోకి తీసుకురావాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు పులి నవీన్, బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





బుధవారం రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని సాగర్ రోడ్డు,తుర్కయంజాల్, రాగన్నగూడ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ దినపత్రిక నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో, డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి , దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌తో కలసి పాల్గొన్న రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా యజమాని ఎన్. శ్రీనివాసరావు తదితరులు. నవతెలంగాణ -సిటీబ్యూరో

ట్రాన్స్ఫార్మర్స్‌కు కనెక్షన్లు ఇవ్వకుండా అధికారుల నిర్లక్ష్యం



- తెలంగాణ విద్యుత్ కాంట్రాక్టర్ల సంఘం

నవతెలంగాణ-హయత్‌నగర్

కొత్త ట్రాన్స్ఫార్మర్స్‌కు కనెక్షన్లు, ఇతర విద్యుత్ మరమ్మతుల కోసం లైన్ క్లియరెన్సు(ఎల్‌సీ)ఇవ్వకుండా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని నిరసిస్తూ బుధవారం తెలంగాణ విద్యుత్ కాంట్రాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో ఆటో నగర్‌లో ఉన్న ఎస్ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సంఘం ప్రతినిధి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ సుమారు రెండు నెలలు గడుస్తున్నా తమకు ఎల్‌సీ ఇవ్వకపోవడంతో తాము పనులెలా చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్తగా నిర్మితమైన అపార్ట్మెంట్‌కు కొత్త ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటుతో పాటు వేసవి కాలం కావడంతో విద్యుత్ వినియోగం పెరిగి విద్యుత్ మీటర్ల కేటగిరీ మార్పులు చేయాల్సి ఉంటుందన్నారు. అయా పనులకు అధికారికంగా అనుమతులు పొంది వర్క్ ఆర్డర్లు పొందిన తరువాత కూడా పనులు చేపట్టేందుకు నెలలు తరబడి వేచి చూడాల్సి వస్తోందన్నారు. సుమారు 70 రోజులుగా ఎల్ సీ ఇవ్వడం లేదని వినియోగదారుల నుంచి తాము తీవ్ర ఒత్తిడి ఎదుర్కోవలసి వస్తున్నదన్నారు.తమకు బుధవారం సాయంత్రం వరకు ఎల్‌సీ ఇస్తామని హామీ ఇచ్చిన అధికారులు ఇప్పటికీ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన కారులతో ఎస్ఈ కరుణాకర్ బాబు మాట్లాడుతూ విద్యుత్‌లో అంతరాయం ఉండరాదని సిబ్బందికి సూచించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొత్త ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు,విద్యుత్ లైన్ల మార్పిడి ఇతర మరమ్మతుల కోసం ఎల్‌సీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు ప్రదీప్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



అంబర్ పేట్ ప్రధాన రహదారి పై రోడ్డు మరమ్మత్తుల నిమిత్తం తీసిన గుంట ప్రమాదకరంగా మారింది. బుధవారం ఓ ద్విచక్ర వాహనం పై ఓ వ్యక్తి ఇద్దరు పిల్లలతో వెళుతూ గుంటలో పడి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు గమనించి కాపడక పోతే పెద్ద ప్రమాదమే జరిగి ఉండవచ్చని అక్కడ ఉన్నవారు చెప్పారు. ఎటువంటి హెచ్చరిక బోర్డు లేక పోవటంతో ఈ ప్రమాదం జరిగిందని వారు చెబుతున్నారు. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు. నవతెలంగాణ-మలక్‌పేట్

వనస్థలిపురంలో గ్యాస్ సిలిండర్ లీకేజీ..

- చెలరేగిన మంటలు



నవతెలంగాణ-హాయత్ నగర్

వనస్థలిపురం లో గ్యాస్ సిలిండర్ లీకేజీ కావడంతో వ్యాపారస్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి, హాయత్ నగర్ ఫైర్ అధికారి యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం రైతు బజార్‌లో బుధవారం నూతనంగా ప్రారంభించిన ఫుడ్ కోర్ట్‌లో సుబ్బారావు, దుర్గా దంపతులు సాయంత్రం వేళ హెూటల్ ప్రారంభానికి ముందు గ్యాస్ సిలిండర్ ఆన్ చేయగా ఒక్కసారిగా గ్యాస్ పైప్ లైన్ ఊడిపోయి మంటలు చెలరేగాయి. దాంతో అక్కడ ఉన్న వారు పరుగులు తీయడంతో ఎవరి ప్రాణాలకు ముప్పు వాటిళ్లలేదు. సుమారు రూ. 2లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు.

వేసవిలో జుట్టు సంరక్షణ..



వేసవి కాలంలో జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. ఎండ వేడి నేరుగా తలకు తగలడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. దీంతో చుండ్రు సమస్య అధికమవుతుంది. సాధారణంగా మన జుట్టు తలను ఇన్సులేట్‌గా, వెచ్చగా ఉంచడానికి సహాయపడుతుంది. ఈ ప్రక్రియ శీతాకాలంలో మన ఆరోగ్యానికి తోడ్పడుతుంది, అయితే ఇది హాట్ సమ్మర్‌లో సమస్యలకు కారణమవుతుంది. ఎండాకాలం స్కాల్ప్‌లో ఈ ఇన్సులేషన్ కారణంగా, జుట్టు రాలే సమస్య ఎక్కువుతుంది. అధిక ఉష్ణోగ్రతలు, చెమట కారణంగానూ జుట్టు జిడ్డుగా మారడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ సీజన్ కొన్ని టిప్స్ ఫాలో అయితే.. జుట్టును సంరక్షించుకోవచ్చు.

- బయటకు వెళ్లేప్పుడు, జుట్టును స్కార్ఫ్ లేదా క్యాప్‌తో కవర్ చేసుకోవాలి.
- కొంతమంది ఎండ వేడి తట్టుకోలేక, రోజూ తలస్నానం చేస్తూ ఉంటారు. దీనివల్ల జుట్టులోని తేమ, నూనె తొలగిపోయి జుట్టు నిర్జీవంగా తయారవుతుంది. కాబట్టి వీలైనంత వరకు తక్కువసార్లు తలస్నానం చేయాలి.
- జుట్టు కుదుళ్లు బలంగా తయారయ్యేందుకు గోరువెచ్చని నూనెతో మర్దన చేయాలి.
- సాధారణంగా పొడవాటి జుట్టు ఉన్నవారికి వేసవి వేడి వాతావరణంలో జుట్టుపై శ్రద్ధ పెట్టడం పెద్ద సమస్య. కాబట్టి పొడవు జుట్టు ఉన్న వారు జుట్టు రాలకుండా, చిట్లకుండా ఉండేలా పైకి టై చేసుకోవాలి.
- ఈత కొలనుల్లో స్నానాలు చేసినప్పుడు జుట్టు పొడిబారుతుంది. బలహీనంగా, పెళుసుగా మారుతుంది. కాబట్టి అటువంటిచోట స్నానం చేసిన తరువాత మంచి నీళ్లతో మరోసారి తలస్నానం చేయాలి.
- వేడినీటి స్నానం శరీరానికే కాదు, జుట్టుకు కూడా మంచిదే. అయితే వేడినీటి స్నానం తరువాత చివరగా జుట్టును చల్లటి నీటితో కడగాలి. ఇలా చేస్తే, జుట్టుకు బలం పెరిగి మెరుపుగా తయారవుతుంది.
- సన్‌స్క్రీన్ లోషన్ రాసుకున్నప్పుడు రాత్రి పడుకోబోయే ముందు తలస్నానం చేయాలి. అలా సాధ్యం కానప్పుడు ఆ లోషన్లకు బదులు కొబ్బరినూనెతో మర్దనా చేయాలి.
- వేసవికాలంలో జుట్టుకు నిమ్మరసం వాడినట్లయితే మరింత నిర్జీవంగా మారొచ్చు. కాబట్టి కాఫీ డికాషన్ లాంటి కండిషనర్లను వాడటం మంచిది.

ఆహా.. ఏమి రుచి..



స్వీట్ కార్న్ ఎంతో ఆరోగ్యకరమైనది. ఇందులో ఎన్నో పోషకాలున్నాయి. ప్రోటీన్, మెగ్నీషియం, కాపర్, సెలీనియం, బీటా కెరోటిన్, లుటీన్, విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ డి వంటి పోషకాలు లభిస్తాయి. అదనంగా డైటరీ ఫైబర్ కూడా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. ఇన్ని పోషకాలున్న స్వీట్ కార్న్‌తో కొన్ని వెరైటీ వంటలను ఇప్పుడు తెలుసుకుందాం.

సూప్



కావలసిన పదార్థాలు : స్వీట్ కార్న్-ఒక కప్పు, ఉల్లి కాడలు-అర కప్పు, టమాటా సాస్-ఐదు చెంచాలు, దాల్చిన చెక్క-కొద్దిగా, జీలకర్ర - ఒక స్పూను, మిరియాలు- ఒక స్పూను, ఉల్లిపాయ తరుగు -అర కప్పు, టమాటా-ఒకటి, పచ్చి మిర్చి-నాలుగు, ఉప్పు, పంచదార- తగినంత, నీళ్ల - మూడు కప్పులు,

తయారీ విధానం : ముందుగా ఉల్లి పాయ, టమాటా, పచ్చిమిర్చి ముక్కలుగా తరిగి మిక్సీలో వేసి ముద్దగా చేయాలి. అలానే శుభ్రంగా ఉన్న వస్త్రంలో దాల్చిన చెక్క, జీలకర్ర, మిరియాలు తీసుకొని మూటలా కట్టాలి. ఉల్లి ముద్ద, సుగంధ ద్రవ్యాల మూట, మొక్క జొన్నలను నీళ్లలో వేసి ఉడికిందాలి. కొద్దిసేపటికి ఉప్పు, ఉల్లి కాడలు, టమాటా సాస్ వేసి బాగా మరిగించాలి. సూప్ చిక్కగా అవుతుంది. అప్పుడు సుగంధ దినుసుల మూటను తీసేసి వేడివేడిగా తాగితే చాలా రుచిగా ఉంటుంది.

కార్న్ పాలక్ పకోడి



కావలసిన పదార్థాలు : పాలకూర - ఒక కప్పు, స్వీట్ కార్న్ గింజలు - ఒక కప్పు, శనగపిండి - రెండు కప్పులు, కారం - మూడు టీస్పూన్లు, అల్లం తరుగు - రెండు టీస్పూన్లు, జీలకర్ర పొడి - నాలుగు టీస్పూన్లు, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - డీప్‌ఫ్రైకి తగినంత.

తయారీ: ముందుగా పాలకూరను శుభ్రంగా కడిగి సన్నగా తరిగి గిన్నెలో వేయాలి. పాలకూర వేసిన గిన్నెలో నూనె తప్పించి మిగతా పదార్థాలు, రుచికి సరిపడా ఉప్పు, కొద్దిగా నీళ్లుపోసి పకోడి పిండిలా కలుపుకోవాలి. నూనె వేడెక్కిన తరువాత కలిపి పెట్టుకున్న పిండి మిశ్రమాన్ని పకోడీల్లా వేసుకుని గోల్డెన్ బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు వేయించి తీసేయాలి. వేడివేడిగా సర్వ్ చేసుకుంటే ఈ పకోడీలు చాలా రుచిగా ఉంటాయి.

పరోటా



కావలసిన పదార్థాలు : గోధుమపిండి - ఒక కప్పు, స్వీట్ కార్న్ - అరకప్పు, ఉప్పు - రుచికి సరిపడా, జీలకర్ర - ఒక స్పూను, ఇంగువ పొడి - చిటికెడు, ఉల్లి తరుగు - మూడు స్పూన్లు, పచ్చిమిర్చి తరుగు - అర స్పూను, అల్లం తరుగు - అర స్పూను, వెల్లుల్లి తరుగు - అర స్పూను, వాము - పావు స్పూను, కొత్తిమీర తరుగు - అర స్పూను, నూనె - వేయించడానికి సరిపడా.

తయారీ : గోధుమ పిండిని చపాతీ పిండిలా కలుపుకోండి, దాన్ని తడి బట్టలో చుట్టి ముప్పావు గంట సేపు పక్కన పెట్టండి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయండి. అందులో జీలకర్ర, ఉల్లి తరుగు, ఇంగువ పొడి వేసి వేయించండి. ఆ తర్వాత పచ్చిమిర్చి తరుగు, వెల్లుల్లి తరుగు, అల్లం తరుగు, వాము, కొత్తిమీర తరుగు, స్వీట్ కార్న్ వేసి బాగా కలపండి. అందులోని తడి ఇంకిపోయేదాకా చిన్న మంట మీద వేయించండి. ఇప్పుడు గోధుమ పిండిని ముద్దలుగా తీసుకొని పూరీల్లా ఒత్తుకోండి. స్వీట్ కార్న్ మిశ్ర మాన్ని మధ్యలో పెట్టి ఆ రొట్టెను మడిచి మళ్లీ రోల్ చేయండి. ఇవి మందంగా వస్తాయి. స్టవ్ మీద పెనం పెట్టి నూనె వేయాలి. ఒత్తిన పరోటాను వేసి రెండు వైపులా కాల్చుకోవాలి. అంతే టేస్టీ స్వీట్ కార్న్ పరోటా రెడీ అయినట్టే. ఇవి చాలా రుచిగా ఉంటాయి. దీనికి ఎలాంటి చట్నీలు అవసరం లేదు.

పాయసం



కావాల్సిన పదార్థాలు: స్వీట్ కార్న్ - ఒక కప్పు ఒలిచిన గింజలు, పాలు - రెండు కప్పులు, నెయ్యి - మూడు టేబుల్ స్పూన్లు, పంచదార - అరకప్పు, యాలుకల పొడి - అర టీస్పూను, పిస్తా, కిస్ మిస్, జీడిపప్పు, బాదం పప్పు - అన్నీ కలిపి అరకప్పు.

తయారు చేసే విధానం : కార్న్‌ను మిక్సీలో వేసి ముద్దగా చేసుకోవాలి. కార్న్ ముద్దని ఒక బౌల్‌లో వేసి అందులో కొద్దిగా పాలు పోసి ముద్దగా చేసుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి నెయ్యి వేసి అందులో ఈ కార్న్ పాలు మిశ్రమాన్ని వేయించాలి. ఆ తర్వాత మరో కప్పు పాలు పోసి కలిపి చిన్న మంట మీదే 8 నిమిషాల పాటు ఉడికించాలి. అడుగంటకుండా చూసుకోవాలి. ఇప్పుడు పంచదార వేసి కలపాలి. కొద్ది సేపు మరిగిన తర్వాత యాలకుల పొడి వేయాలి. దించే ముందు బాదం, జీడిపప్పు, కిస్ మిస్, పిస్తా చల్లాలి. స్టవ్ ఆపేయాలి. అంతే స్వీట్ కార్న్ పాయసం సిద్ధమైనట్టే.

ఉప్మా



కావాల్సిన పదార్థాలు : ఒక కప్పు రవ్వ, ఒక కప్పు స్వీట్ కార్న్, రెండు టేబుల్ స్పూన్లు క్యాప్సికమ్ ముక్కలు, ఒక పచ్చిమిర్చి, ఒక రెమ్మ కరివేపాకు, ఒక టేబుల్ స్పూన్ అల్లం, అయిదు టేబుల్ స్పూన్లు నూనె, తాలింపుకు ఆవాలు, మినపప్పు, నాలుగైదు జీడిపప్పులు, మూడు కప్పుల నీళ్ల, రెండు టేబుల్‌స్పూన్ల కొత్తిమీర, రుచికి తగిన ఉప్పు.

తయారీ విధానం :

మొదటగా రవ్వను డ్రై రోస్ట్ చేసి పెట్టుకోవాలి. అలాగే స్వీట్ కార్న్ ఉడికించి సిద్ధంగా పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక బాండీలో నూనె లేదా నెయ్యి వేసి, వేడి చేసి జీడిపప్పు, శనగపప్పు, ఆవాలు వేసి వేయించాలి. ఆ తర్వాత కరివేపాకు, ఉల్లిపాయ, క్యాప్సికమ్ ముక్కలు, అల్లం తురుము వేసి వేయించాలి. ఇప్పుడు అందులో స్వీట్ కార్న్, అలాగే ఉప్పు వేసి 2-3 నిమిషాలు వేయించాలి. మరొక బాండీలో రెండు కప్పుల గోరువెచ్చని నీళ్ల పోసి రవ్వ వేయాలి. రవ్వ ఉడుకుతుండగా మొదట చేసిన మిశ్రమాన్ని వేసి ముద్దలుగా కాకుండా బాగా కలపాలి.

ఉప్మా దగ్గరకు వచ్చినపుడు కొద్దిగా కొత్తిమీర కలపండి, స్టవ్ ఆఫ్ చేయండి. అంతే వేడి వేడి స్వీట్ కార్న్ ఉప్మా రడీ...

రాష్ట్ర గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటి వరకు రాష్ట్రానికి ముగ్గురు గవర్నర్లుగా నియమితులయ్యారు. వీరందరూ తమిళనాడుకు చెందిన వారే కావడం గమనార్హం. 2014 నుంచి 2019 సెప్టెంబరు 7 వరకు ఈఎస్ఎల్ నరసింహన్ మొదటి గవర్నర్‌గా పని చేశారు. పదేండ్ల తెలంగాణ చరిత్రలో ఐదేండ్లకు పైగా నరసింహన్ సేవలందించారు. ఆయన తర్వాత 2019 సెప్టెంబరు 8 నుంచి సోమవారం వరకు డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాధాకృష్ణన్‌కు కేంద్రం తెలంగాణ అదనపు బాధ్యతలను అప్పగించింది. రాష్ట్రంతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

రెండు సార్లు ఎంపీగా ఎన్నిక

తమిళనాడులోని తిరుపూరులో 1957 మే 4న జన్మించిన రాధాకృష్ణన్ రాజకీయ జీవితం బీజేపీ నుంచి ప్రారంభమైంది. కోయంబత్తూర్ లోక్‌సభ స్థానం నుంచి ఆయన 1998, 1999లో రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2004, 2014,2019 ఎన్నికల్లో ఆదే స్థానం నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనతంరం తమిళనాడు పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులయ్యారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డు చైర్మెన్‌గా విధులు నిర్వహించారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి జార్ఖండ్ గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు.

పిచ్చుకల్ని రక్షించుకోవాలి

- పిచ్చుకల దినోత్సవంలో ఎంసీ పర్గెయిన్
- కేబీఆర్ త్రూ లెన్స్ ఐస్, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పర్యావరణ సమతుల్యత కోసం పిచ్చుకల్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(వన్యప్రాణి), చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఎంసీ పర్గెయిన్ అన్నారు. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కులో అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. చిత్రలేఖనం, డ్రాయింగ్, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కేబీఆర్ పార్కు 25వ వార్షికోత్సవం సందర్భంగా కేబీఆర్ త్రూ లెన్స్ ఐస్' కార్యక్రమం ద్వారా పార్కులోని విభిన్న వృక్ష, జంతుజాలాలను తమ కెమెరాల్లో ఫొటోగ్రాఫర్లు బంధించారు. మొక్కలు, జంతువులు, ప్రకృతి, వ్యక్తులు అనే నాలుగు కేటగిరీల్లో తమ ఎంట్రీలను అందజేశారు. అందులో విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో చార్మినార్ సర్కిల్ అటవీ సంరక్షణాధికారి శివాని డోగ్రా, డెక్కన్ పక్షుల సంస్థ నిర్వాహకులు సురేఖ, స్వచ్ఛంధ సంస్థల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డెడ్ స్టోరేజీకి కడెం ప్రాజెక్టు

(మొదటిపేజీ తరువాయి)

లేకపోవడంతో వేలాది ఎకరాలు బీళ్లుగా మారాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 2.96టీఎంసీ(శతకోటి ఘనపుటడుగులు)లు మాత్రమే నీరు నిల్వ ఉండటంతో కాల్వల ద్వారా నీటి సరఫరా నిలిపివేశారు. కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగిస్తున్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి ఈ దుస్థితిని చూడాల్సి వచ్చిందని అన్నదాతలు వాపోతున్నారు. ఆ ప్రాంతాన్ని నవతెలంగాణ సందర్శించినప్పుడు రైతుల బాధలు వర్ణనాతీతం. ఈ ప్రాజెక్టు ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలో ఉంది. ఇక్కడ నుంచి గతంలో ఆదిలాబాద్ ఎంపీగా బీజేపీ గెలిచినా ప్రాజెక్టు అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. వరద వచ్చినప్పుడల్లా టెక్నికల్ అధికారులు కేంద్రం నుంచి వచ్చి ప్రాజెక్టును చూసి పోతున్నారు తప్ప ..నిధుల కేటాయింపు శూన్యమే.

నిర్మల్ జిల్లాలోని ఈ ప్రాజెక్టు ప్రకృతి అందాలకే పరిమితం కాకుండా.. అన్నదాతలకు కల్పతరువు. 1955 ఏడాదిలో 7.60టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు అన్నదాతలకు వర ప్రదాయనిగా మారింది. ఈ ప్రాజెక్టు ఆయకట్టు కింద 68,500 ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది. ప్రతి ఏటా ఖరీఫ్‌లో సుమారు 50వేల ఎకరాల్లో పంటలు సాగుచేస్తుంటారు. రబీ సీజన్‌లో 35వేల ఎకరాల్లో పంటలకు నీరందిస్తుంది. కానీ గత వర్షాకాలంలో సంభవించిన వరదల కారణంగా ప్రాజెక్టు పరిస్థితి ఒక్కసారిగా ఆందోళనకరంగా మారింది. అధిక వర్షాల కారణంగా ఏకంగా 60టీఎంసీల నీరు ఈ ప్రాజెక్టులోకి పోటెత్తడంతో గేట్లు తట్టుకోలేకపోయాయి. పాత గేట్లు కావడంతో తెరుచుకోలేకపోవడం..రూప్ తాడు తెగిపోయి కౌంటర్ వెయిట్‌లు కొట్టుకుపోయాయి. మరో రెండు మూడుగేట్లు తెరుచుకోలేదు. ఒకవైపు వరద పోటెత్తడం..మరోవైపు గేట్లు మొరాయించడంతో ప్రాజెక్టు మనుగడపై భయాందోళన రేకెత్తించింది. పరిసర గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఇరిగేషన్ అధికారులు ఏకంగా 50టీఎంసీల నీటిని కిందకు వదిలిపెట్టారు. గేట్లు తెరుచుకోకపోవడం..మరమ్మతులు చేయించని కారణంగా ప్రాజెక్టులో నీరంతా కిందకు వెళ్లిపోయింది. ఫలితంగా డెడ్ స్టోరేజీకి వెళ్లిపోయింది. దీనిని పరిశీలించేందుకు కేంద్రం నుంచి టెక్నికల్ టీమ్ కూడా వచ్చింది. ప్రాజెక్టు అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ప్రకటనలకే పరిమితమైనాయి.

బీళ్లుగా మారిన పొలాలు

ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 7.60టీఎంసీలు కాగా.. ఖరీఫ్ పంటలకు సాగునీరందించగా.. ప్రతి ఏటా రబీ సాగు కోసం 4టీఎంసీల నీటిని నిల్వ చేస్తుంటారు. ఈ ప్రాజెక్టు ఆయకట్టు కింద కుడి, ఎడమ కాల్వల ద్వారా యాసంగి సీజన్‌లో వరి, మెట్ట పంటలు సుమారు 35వేల ఎకరాలకు సాగునీరందిస్తారు. కానీ వరద నీరంతా కిందకు వెళ్లిపోవడంతో ప్రస్తుతం 2.96టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంది. ఈ నీటితో రబీ పంటలకు సాగునీరందించడం సాధ్యమయ్యే పరిస్థితి లేకపోవడంతో అధికారులు తాజాగా క్రాప్ హాలిడే ప్రకటించారు. దీంతో ఈ ఏడాది రబీలో 35వేల ఎకరాలు బీళ్లుగా మారాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి ఇలాంటి పరిస్థితి వచ్చిందని స్థానికులు, పరిసర గ్రామాల్లోని రైతులు చెబుతున్నారు. ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయించాలని అధికారులు అప్పటి పాలకులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతోనే ఈ సమస్య వచ్చిందని చెబుతున్నారు.

కడెం మండలం అంబారిపేట గ్రామానికి చెందిన ఈ రైతు పేరు జిన్క భూమన్న. ప్రాజెక్టు ఎడమ కాల్వ కింద రబీలో నీరు వస్తుందనే ఆశతో మూడు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. కానీ కాల్వ ద్వారా నీటి సరఫరా కాకపోవడంతో ప్రాజెక్టు కింద లీకేజీ నీటిలో మోటార్లు పెట్టి రెండు ఎకరాలు తడిపాడు. మరో ఎకరం పంటకు నీరందించలేని పరిస్థితి ఉండటంతో పంట ఎండిపోయి గేదెలు, ఆవులకు మేతగా వినియోగమవుతోందని చెబుతున్నారు.

బీడు పొలాన్ని చూపిస్తున్న ఈ రైతు పేరు బైరి ఆనంద్. ప్రతి ఏటా రబీలో ప్రాజెక్టు ఎడమ కాల్వ ద్వారా రెండు ఎకరాల్లో వరి సాగుచేసేవారు. కానీ ఏడాది నీటి సరఫరా కాకపోవడంతో పొలం సాగు చేయలేదు. అధికారులు క్రాప్ హాలిడే ప్రకటించడంతో ఈ ప్రాజెక్టు ఆయకట్టు కింద వేలాది మంది రైతులు పంటలు వేయలేని పరిస్థితి కనిపిస్తోంది.

అధికారమే పరమావధి

(మొదటిపేజీ తరువాయి)

గళాలను అణచివేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

కాంగ్రెస్ ఖాతాలు ఫ్రీజ్

బీజేపీకి ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ ఈ తీరుపై పలు సందర్భాలలో తన ఆగ్రహాన్ని వెలిబుచ్చుతున్నది. చెల్లింపు వివాదం కారణంగా పార్టీ ఖాతాలను ఆదాయపు పన్ను అధికారులు స్తంభింపజేశారనీ, దాదాపు రూ.210 కోట్ల లాక్ చేశారని ఆ పార్టీ నాయకులు ప్రకటించారు. ఈ చర్య సంబంధిత ధోరణికి ఒక సూచిక మాత్రమేనని విశ్లేషకులు చెప్తున్నారు. దేశవ్యాప్తంగా భిన్నాభిప్రాయాలకు స్థానమివ్వకుండా ప్రభుత్వం రహస్య నియంత్రణ అమలు చర్యలను సైతం ఉపయోగించిందనే ఆరోపణలున్నాయని వారు అంటున్నారు. ముఖ్యంగా, కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించేవారు గణనీయమైన నష్టాలను ఎదుర్కొంటారని చెప్తున్నారు.

కేంద్ర దర్యాప్తు సంస్థలు, చట్టాలే ఆయుధాలు

మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), ఆదాయపు పన్ను(ఐటీ) శాఖ, సీబీఐలను తనకు అనుకూలంగా, ప్రత్యర్థులపై ఆయుధంగా వినియోగించుకుంటున్నదని పలువురు రాజకీయ నాయకులు ఆరోపిస్తున్నారు. అలాగే, కొన్ని చట్టాలలోని నిబంధనలనూ అసమ్మతి వర్గాలపై మోడీ సర్కారు ప్రయోగిస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్‌ఏ) కింద విదేశీ నిధులపై కఠినమైన పరిమితులతో సహా, భారతీయ పౌర సమాజ సంస్థలు గణనీయమైన అడ్డంకులను ఎదుర్కొన్నాయని గుర్తు చేస్తున్నారు. ఎఫ్‌సీఆర్‌ఏ కింద విచారణ కారణంగా తన కార్యకలాపాలను నిలిపివేసిన ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియాతో సహా, ప్రభుత్వంపై విమర్శనాత్మకంగా నివేదించిన ప్రముఖ సంస్థలూ ఈ బాధను ఎదుర్కొన్నవే కావటం గమనార్హం. కేంద్రంలో మోడీ సర్కారు తొలిసారిగా అధికారంలోకి వచ్చిన తర్వాత 2014 నుంచి 2020 మధ్యకాలంలో దాదాపు 19వేల ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సులు రద్దయినట్టు అంతర్జాతీయ న్యాయనిపుణుల కమిషన్ కనుగొన్నది.

జర్నలిస్టులు, విమర్శకులనూ వదలని వైనం

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులను సైతం మోడీ సర్కారు వదలటం లేదు. మోడీ హిందూ జాతీయవాద అజెండాపై అత్యంత తీవ్రమైన విమర్శకులలో ఒకరైన ప్రముఖ జర్నలిస్ట్ రాణా అయ్యూబ్. కోవిడ్-19 రిలీఫ్ ఫండ్ నుంచి నిధుల దుర్వినియోగానికి సంబంధించి ఆమె చేసిన ఆరోపణలపై ఆమె సంవత్సరాల తరబడి మనీ-లాండరింగ్ దర్యాప్తుతో సహా అనేక దఫాలు చట్టపరమైన, చట్టవిరుద్ధమైన వేధింపులను ఎదుర్కొన్నారు. గతంలో విమర్శకుడు హర్ష్ మందర్, అతని ఇంటిపై దాడి చేసి, ఆయన లాభాపేక్ష రహిత సంస్థ మీద ఎఫ్‌సీఆర్‌ఏ ఉల్లంఘనలపై దర్యాప్తు జరిగిన విషయాన్ని సైతం రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

సోషల్ మీడియా సంస్థలపై ఒత్తిళ్లు

ఎన్నికల సీజన్ మొదలవటంతో అభ్యర్థులు, పార్టీ ప్లాట్‌ఫారమ్‌ల గురించి తెలుసుకోవటానికి కోట్లాది మంది పౌరులు ఇంటర్నెట్‌పై ఆధారపడతారు. కానీ భారత ప్రభుత్వం ఆన్‌లైన్ కంటెంట్‌పై ఆంక్షలు విధిస్తున్నది. ముఖ్యంగా, బీజేపీకి, మోడీకి, ఎన్డీయే ప్రభుత్వానికి, పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఏదైనా కంటెంట్ ఉంటే.. వాటిని తొలగించాలంటూ సోషల్ మీడియా కంపెనీలపై సర్కారు బలవంతం చేస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

మోడీ పాలనలో పౌరులు, మీడియా, రాజకీయ పార్టీల హక్కులు కాలరాస్తున్నారనీ, ప్రజాస్వామ్య దేశంలో ఈ విధానం ఏ మాత్రమూ మంచిది కాదని మేధావులు అంటున్నారు. ఎలాగైనా, మూడోసారి సైతం అధికారంలోకి రావాలనీ, 400కు పైగా ఎంపీ స్థానాలను సాధించాలనే క్రమంలో మోడీ సర్కారు అప్రజాస్వామికంగా వ్యవహరించటం ఖండనార్హమని చెప్తున్నారు. గత ఐదేండ్ల నుంచి కేంద్రం ఇదే నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నదనీ, దేశ ప్రజలు, ముఖ్యంగా యువత, మహిళలు, రైతులు, అణగారిన వర్గాల ప్రజలు రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కు అనే ఆయుధంతో సరైన సమాధానం చెప్పాలని మేధావులు, సామాజికవేత్తలు సూచిస్తున్నారు.

వైద్యారోగ్య శాఖలో 5,348 పోస్టుల భర్తీకి పచ్చజెండా

(మొదటిపేజీ తరువాయి)

స్థానికత ఆధారంగా ఉన్న ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, అర్హతకు సంబంధించిన వివరాలను ఆయా విభాగాల అధిపతుల నుంచి తీసుకోవాలనీ, ఆయా వివరాల ఆధారంగా నోటిఫికేషన్ ఇచ్చి నేరుగా ఖాళీలను భర్తీ చేయాలని ఆదేశించారు.

తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. దీంతో బుధవారం నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. బీహార్ మినహా తొలి విడత లోక్‌సభ ఎన్నికలు జరిగే మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో లోక్‌సభ స్థానాలు, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ స్థానాలకు నామినేషన్ దాఖలుకు ఈ నెల 27 వరకు అవకాశం ఇచ్చారు. బీహార్‌లో మాత్రం మార్చి 28 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశముంది. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో లోక్‌సభ స్థానాలు, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ స్థానాలకు మార్చి 28న నామినేషన్ల పరిశీలన నిర్వహించనున్నారు. బీహార్‌లో మార్చి 30న నామినేషన్ల పరిశీలన జరగనుంది. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో లోక్‌సభ స్థానాలు, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ స్థానాలకు మార్చి 30 నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు. బీహార్‌లో నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 2 వరకు అవకాశం ఇచ్చారు. ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

తొలి విడతలో 21 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అందులో తమిళనాడులోని మొత్తం 39 స్థానాలు, రాజస్థాన్‌లోని 12 స్థానాలు, ఉత్తర ప్రదేశ్‌లోని 8 స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని 6 స్థానాలు, ఉత్తరఖాండ్, అస్సాం, మహారాష్ట్రల్లోని ఐదేసి స్థానాలు, బీహార్‌లోని నాలుగు స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లోని మూడు స్థానాలు, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ రాష్ట్రాల్లోని రెండేసి స్థానాలు, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, జమ్మూ కాశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లోని ఒక్కో స్థానం ఉన్నాయి.

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్, జూన్ 1న తుది విడత పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.

ముఖ్యమంత్రి గారూ..

(మొదటిపేజీ తరువాయి)

గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా...?..అన్నదాతల ఆర్తనాదాలు ప్రభుత్వానికి వినిపించవా..? అని నిలదీశారు. ఎన్నికల గోల తప్ప.. ఎన్నో కష్టాలు పడుతున్న రైతులపై కనికరం లేదా..? సీట్లు.. ఓట్లు.. పంచాయితీ తప్ప.. అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా..? అంటూ సీఎంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజాపాలన అంటే.. 24/7 పాటు ఫక్త రాజకీయమేనా..? పార్టీ ఫిరాయింపులపై ఉన్న దృష్టి.. పంటనష్టంపై లేదెందుకు ? పాడైపోయిన పంటలను పరిశీలించే తీరిక లేదా? హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొట్టీ కొట్టీ.. రైతుల సమస్యలు వినే ఓపిక లేదా ? అంటూ ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు.


"ఇంతకాలం.. పచ్చని పైర్లు ఎండుతున్నా.. సాగునీరు ఇవ్వడం చేతకాలేదు..! ఇప్పుడు.. నష్టపోయిన పంటలకు.. పరిహారం ఇవ్వటానికి మనసు రావడం లేదా..? గుర్తు పెట్టుకోండి..! ఎద్దేడ్సిన ఎవుసం..! రైతేడ్సిన "రాజ్యం బాగుండదు .." !!... అని సీఎంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై.. భారత "రైతు" సమితి.. పోరాడుతూనే ఉంటది..!!! ... " అని హెచ్చరించారు.



1 శాతం మంది చేతుల్లోనే భారత్

హామీలు విస్మరించిన బీజేపీ

దేశంలో నిరంకుశ పాలన : వరల్డ్ ఇన్ఈక్వాలిటీ ల్యాబ్ నివేదిక వెల్లడి





న్యూఢిల్లీ : భారత జాతీయ ఆదాయంలో ఎక్కువ భాగం దేశంలో అత్యంత సంపన్నులైన (కోటీశ్వరులు) కేవలం 1 శాతం ప్రజల చేతిలోనే ఉండిపోతోంది. అమెరికా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాలతో పోలిస్తే జాతీయ ఆదాయంలో వీరి వాటాయే ఎక్కువ. వరల్డ్ ఇన్ఈక్వాలిటీ ల్యాబ్ మంగళవారం ప్రచురించిన నివేదిక ప్రకారం 2014-15, 2022-23 మధ్యకాలంలో దేశంలో సంపదకు సంబంధించి ఆదాయ అసమానతలు అధికంగా ఉన్నాయి. ఆర్థికవేత్తలు నితిన్ కుమార్ భారతి, లూకస్ ఛాన్సెల్, థామస్ పికెట్టి, అన్మోల్ సోమంచి ఈ నివేదికను రూపొందించారు.

ఈ నివేదిక ప్రకారం...అత్యంత సంపన్నులైన 1% జనాభా యొక్క ఆదాయం, సంపద వాటాలు అధిక చారిత్రక స్థాయిల్లో ఉన్నాయి. 2022-23లో దేశ ఆదాయంలో 22.6%, సంపదలో 40.1% వీరి వద్దే ఉంది. వీరి సంపద వాటా 1961 తర్వాత ఈ స్థాయిలో ఉండడం ఇదే మొదటిసారి. ఆదాయాలు, సంపదలు కొద్ది మంది వద్దే పోగుపడి ఉండడం సమాజం, ప్రభుత్వంపై ప్రభావం చూపుతుంది. ఇటీవలి సంవత్సరాలలో దేశంలో కీలకమైన సంస్థలు వీరి వద్ద రాజీ పడిపోయాయి.

2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత దశాబ్ద కాలంలో అనేక ప్రధాన రాజకీయ, ఆర్థిక పరిణామాలు చోటుచేసుకున్నాయి. 'దేశాన్ని అభివృద్ధి చేస్తామని, ఆర్థిక సంస్కరణలు చేపడతామని హామీ ఇచ్చి బీజేపీ అధికారంలోకి వచ్చింది. వరుసగా రెండుసార్లు దేశాన్ని పాలించింది. అయితే ఈ కాలంలో నిర్ణయాలు తీసుకునే అధికారం ఒకే వ్యక్తి చేతిలో కేంద్రీకృతమైంది. ఫలితంగా అది నిరంకుశ పాలనకు దారితీసింది. బడా వ్యాపారవేత్తలు, ప్రభుత్వం మధ్య సంబంధాలు పెరిగిపోతున్నాయి' అని ఆ నివేదిక వివరించింది. ఫోర్బ్స్ బిలియనీర్ ర్యాంకింగులను ఈ నివేదిక ఉటంకించింది. సుమారు రూ.100 కోట్ల కంటే నికర సంపద ఎక్కువగా ఉన్న భారతీయులు 1991లో ఒక్కరు మాత్రమే ఉండగా 2022 నాటికి వారి సంఖ్య 162కు పెరిగింది. ఇదే కాలంలో ఈ వ్యక్తుల మొత్తం నికర సంపద దేశ నికర జాతీయాదాయంలో 1% నుండి 25%కి పెరిగింది. ఆదాయం, సంపదను లెక్కించడానికి దేశంలో పన్ను వ్యవస్థను పునర్వ్యవస్థీకరించా ల్సిన అవసరం ఉన్నదని నివేదిక అభిప్రాయపడింది. ఆరోగ్యం, విద్య, పోషకాహారం వంటి విషయాలలో ప్రభుత్వ పెట్టుబడులు సగటు భారతీయుల కోసమే ఉండాలి తప్పించి సంపన్నుల కోసం కాదని స్పష్టం చేసింది. భారత్‌లో ఆర్థిక సమాచారం నాణ్యత పేలవంగా ఉన్నదని, ఇటీవలి కాలంలో అది పడిపోతోందని నివేదిక తెలిపింది. అధికారిక సమాచారం మరింతగా అందుబాటులో ఉండాలని, అసమానతలపై అధ్యయనం పెంచడంలో పారదర్శకత అవసరమని, ప్రజల మధ్య జరిగే చర్చల్లో ఆధారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నివేదిక సూచించింది.

విచారణ మొదలైంది

కలెక్టర్ నుంచి నివేదిక అందిన తర్వాత తగిన చర్యలు

తమిళనాడులో మోడీ ర్యాలీలో స్కూల్ విద్యార్థులు ఉండటంపై ఈసీ వర్గాలు



న్యూఢిల్లీ : తమిళనాడులోని కోయంబత్తూర్‌లో ఇటీవల ప్రధాని మోడీ పర్యటన వివాదంగా మారింది. మోడీ నిర్వహించిన ర్యాలీలో పాఠశాల విద్యార్థులు ఉండటం దీనికి కారణమైంది. దీంతో మోడీ ఎన్నికల ర్యాలీ కోసం స్కూల్ విద్యార్థులను తీసుకొచ్చారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటన ఎన్నికల సంఘం(ఈసీ) దృష్టికి వెళ్లింది. ఈ ఆరోపణలపై విచారణ జరుపుతున్నట్టు ఈసీ వర్గాలు వెల్లడించాయి."ఈ విషయం ఈ (మంగళవారం) ఉదయం మా దృష్టికి వచ్చింది. కమిషన్ మార్గదర్శకాల ఆధారంగా జిల్లా కలెక్టర్ ఇప్పటికే విచారణ ప్రారంభించారు. నివేదిక అందిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటాం" అని సీనియర్ ఎన్నికల అధికారి ఒకరు తెలిపారు.

కోయంబత్తూర్‌లోని ఎన్నికల అధికారులు.. శ్రీ సాయిబాబా విద్యాలయం ఎయిడెడ్ మిడిల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు మోడీ నిర్వహించిన ర్యాలీలో భాగంగా బీజేపీ ఏర్పాటు చేసిన వేదికలపై దేవతామూర్తులుగా ప్రదర్శనలు ఇస్తున్నారని మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లాలోని విద్య, కార్మిక శాఖల నుంచి నివేదికలు కోరారు.

ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమలులోకి వచ్చినప్పటికీ.. ప్రధాని స్థాయిలో మోడీ పలు సందర్భాల్లో కోడ్‌ను ఉల్లంఘించిన ఘటనలు వార్తల్లో వచ్చాయి. పదేండ్లలో కేంద్రం సాధించిన విషయాల గురించి మోడీ పేరుతో దేశవ్యాప్తంగా లక్షలాది మందికి 'వికసిత్ భారత్ సంపర్క్' నుంచి వాట్సప్ సందేశాలు రావటం కోడ్‌ను ఉల్లంఘించటమేనంటూ ఈసీకి ఫిర్యాదులు సైతం అందాయి. అయితే, దీనిపై ఈసీ ఇంకా ఎలాంటి చర్యా తీసుకోకపోవటం గమనార్హం.



టాప్‌లోనే సూర్యకుమార్

ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ విడుదల

లండన్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) విడుదల చేసిన తాజా టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా మిస్టర్ 360 డిగ్రీస్ సూర్యకుమార్ టాప్‌లోనే నిలిచాడు. ఐసిసి బుధవారం విడుదల చేసిన బ్యాటర్ల జాబితాలో సూర్యకుమార్ యాదవ్ 861పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇది ముంబయి ఇండియన్స్‌కు ఊరటనిచ్చే అంశం. గత మూడు నెలలుగా టి20 క్రికెట్‌కు దూరంగా ఉన్నప్పటికీ సూర్యకుమార్ నంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకోవడం విశేషం. రెండోస్థానంలో ఇంగ్లండ్ సంచలనం ఫిల్ సాల్ట్(802పాయింట్లు) నిలిచాడు. టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ 714పాయింట్లతో ఏకంగా 6వ స్థానానికి ఎగబాకాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ అనూహ్యంగా అగ్రస్థానానికి ఎగబాకాడు. తాజా ర్యాంకింగ్‌లో ఆదిల్ రషీద్ 726పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఇక ఐర్లాండ్‌తో జరిగిన మూడు టి20ల సిరీస్‌ను ఆఫ్ఘనిస్తాన్ జట్టు 2-1తో చేజిక్కించుకోవడం కీలకపాత్ర పోషించిన రషీద్ ఖాన్ టాప్-10 బౌలర్ల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఈ సిరీస్‌లో 25ఏళ్ల రషీద్ ఖాన్ 8వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. బౌలర్ల టాప్-10 జాబితాలో అక్షర్ పటేల్ 4వ, రవి బిష్ణోయ్ 6వ స్థానంలో నిలిచారు.

ఐసిసి టాప్-10 బ్యాటర్ల జాబితా..

1. సూర్యకుమార్(భారత్)	:861పాయింట్లు
2. ఫిల్ సాల్ట్(ఇంగ్లండ్)	:802 ,,
3. మహ్మద్ రిజ్వాన్(పాకిస్తాన్)	:800 ,,
4. బాబర్ అజామ్(పాకిస్తాన్)	:764 ,,
5. ఐడెన్ మార్‌క్రమ్(దక్షిణాఫ్రికా)	:755 ,,
6. యశస్వి జైస్వాల్(భారత్)	:714 ,,
7. రిలే రూసో(దక్షిణాఫ్రికా)	:689 ,,
8. ఫిన్ అలెన్(న్యూజిలాండ్)	:686 ,,
9. జాస్ బట్లర్(ఇంగ్లండ్)	:680 ,,
10. రీజా హెండ్రిక్స్(దక్షిణాఫ్రికా)	:660 ,,

ఐసిసి టాప్-10 బౌలర్ల జాబితా..

1. ఆదిల్ రషీద్(ఇంగ్లండ్)	:726 పాయింట్లు
2. వానిందు హసరంగ(శ్రీలంక)	:687 ,,
3. అకెల్ హొసైన్(వెస్టిండీస్)	:664 ,,
4. అక్షర్ పటేల్(భారత్)	:660 ,,
5. మహీశ్ తీక్షణ(శ్రీలంక)	:659 ,,
6. రవి బిష్ణోయ్(భారత్)	:659 ,,
7. జోష్ హేజిల్‌వుడ్(ఆస్ట్రేలియా)	:654 ,,
8. టాబ్రిజ్ షాంసీ(దక్షిణాఫ్రికా)	:654 ,,
9. మిచెల్ సాంట్నర్(న్యూజిలాండ్)	:645 ,,
10. రషీద్ ఖాన్(ఆఫ్ఘనిస్తాన్)	:645 ,,

ఆరంభ వేడుకలకు చెపాక్ స్టేడియం ముస్తాబు

రేపటినుంచి ఐపీఎల్ సీజన్-17 టోర్నమెంట్

చెన్నై: గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) ఆరంభ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు బిసిసిఐ ఏర్పాట్లు పూర్తి చేసింది. చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియం (చెపాక్)ను మిరుమిట్లు గొలిపే దీపకాంతులతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ వేడుకల్లో బాలీవుడ్ స్టార్స్ అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్‌తోపాటు ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్, సింగర్ సోనూ నిగమ్ ఆటపాటలతో సందడి చేయనున్నారు. 22న (శుక్రవారం) సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభోత్సవ వేడుకలు మొదలవుతాయి. డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరగనున్న తొలి మ్యాచ్‌కు ముందు ఈ వేడుకలు జరగనున్నాయి. ఆరంభ వేడుకలు ముగిసిన అనంతరం 7:30 గంటలకు మ్యాచ్ టాస్ వేస్తారు. రాత్రి 8 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.

బెంగళూరు-చెన్నై మ్యాచ్‌పైనే అందరి దృష్టి

మార్చి 22న బెంగళూరు-చెన్నై జట్ల మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో ఈ ఏడాది సీజన్ ప్రారంభం కానుండగా.. శనివారం(23న) పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య మొహాలీ స్టేడియంలో, కోల్‌కత్తా నైట్‌రైడర్స్-సన్‌రైజర్స్ జట్ల మధ్య కోల్‌కతా వేదికగా మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఆదివారం (24న) రాజస్తాన్ రాయల్స్-లక్నో జెయింట్స్, గుజరాత్ టైటాన్స్-ముంబయి ఇండియన్స్ జట్ల మధ్య మరో మ్యాచ్ జరగనుంది. శుక్ర, శని, ఆదివారం కలిపి కేవలం మూడు రోజుల్లో ఐపిఎల్ లో ఆడే 10జట్లు తమ తొలి లీగ్ మ్యాచ్‌లను ఆడను న్నాయి. లోక్‌సభ ఎన్నికలు ఈ కాలంలోనే జరగను ండడంతో బిసిసిఐ కేవలం 21 మ్యాచ్‌ల షెడ్యూల్ ను మాత్రమే ఇప్పటివరకు విడుదల చేసింది. ఈసారి కూడా ఎన్నికలు ఏడు దశల్లో జరగనుం డడంతో ఎన్నికలు పూర్తియిన రాష్ట్రాల్లో మిగిలిన మ్యాచ్‌లను నిర్వహించేందుకు బిసిసిఐ కసరత్తు చేస్తోంది.

సన్‌రైజర్స్ రాత మారేనా..!

స్టార్ ఆటగాళ్లతో సీజన్-17కు సిద్ధం

గత రెండు సీజన్‌లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ఈసారి ఎలాగైనా మంచి ప్రదర్శన చేయాలనే లక్ష్యంతో జట్టులో భారీ మార్పులు చేసింది. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియాను వన్డే ప్రపంచకప్, డబ్ల్యూటీసీ ఛాంపియన్‌గా నిలిపిన పాట్ కమిన్స్‌ను వేలంలో రూ.20.50 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. అంతేకాదు మార్‌క్రమ్ స్థానంలో కమిన్స్‌ను కెప్టెన్‌గా నియమించింది. సౌతాఫ్రికా టి20లీగ్‌లో సన్‌రైజర్స్‌కు వరుసగా రెండు టైటిళ్లు అందించిన మార్‌క్రమ్‌ను ఐపిఎల్‌లో కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించింది. ఇక జట్టు కూర్పు పరంగా ట్రావిస్ హెడ్ బ్యాకప్‌గా ఉపయోగించుకున్నా... మార్‌క్రమ్, హెన్రిచ్ క్లాసెన్, వానిందు హసరంగలను తుది జట్టులోకి తీసుకోవాల్సి ఉంటుంది. హసరంగ అవసరం లేదని భావిస్తే కొన్ని మ్యాచ్‌ల్లో అతనికి బదులుగా ఫజల్‌హక్ ఫారూకీ లేదా మార్కో జాన్సెన్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. ఏది ఏమైనా విదేశీ ఆటగాళ్లను ఆడించడంలో సన్‌రైజర్స్‌కు ఇబ్బందులు తప్పక పోవచ్చు. ఈ సీజన్‌లో ఆరెంజ్ ఆర్మీ తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఢీకొట్టనుంది. మార్చి 23న ఈడెన్ గార్డెన్స్‌లో ఈ మ్యాచ్ జరగనుంది.

జట్టు: కమిన్స్(కెప్టెన్), అబ్దుల్ సమద్, అభిషేక్ శర్మ, మార్‌క్రమ్, జాన్సెన్, త్రిపాఠి, సుందర్, ఫిలిప్స్, సన్వీర్ సింగ్, క్లాసెన్, భువనేశ్వర్, మయాంక్, నటరాజన్, అన్మోల్‌ప్రీత్ సింగ్, మయాంక్ మార్కండే, ఉపేంద్ర, ఉపేంద్ర సింగ్ యాదవ్, ఉమ్రాన్ మాలిక్, నితీష్ కుమార్ రెడ్డి, ఫరూకీ, షాబాజ్ అహ్మద్, హెడ్, హసరంగా, ఉనాద్కట్, ఆకాష్ సింగ్, సుబ్రమణ్యన్.



రామ్‌చరణ్, జాన్వీ కపూర్, చిరంజీవి

రామ్ చరణ్ కొత్త సినిమా మొదలైంది

రామ్ చరణ్ కథానాయకుడిగా, తొలి చిత్రం 'ఉప్పెన'తో బ్లాక్ బస్టర్ సాధించిన బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ ఆర్‌సి16 బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో రామ్‌చరణ్‌కి జతగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో సినిమా తెరకెక్కుతుంది.

ముహూర్తపు సన్నివేశానికి చిరంజీవి క్లాప్ కొట్టగా, బోనీ కపూర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. అల్లు అరవింద్ చేతుల మీదుగా చిత్ర యూనిట్ స్క్రిప్ట్‌ను అందుకున్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబు సానా మాట్లాడుతూ, 'ఈ సినిమాకు ఎ.ఆర్.రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నారు. నా రెండో సినిమాకే నా కల నేరవేరుతుందని అనుకోలేదు. మా అందరికీ ఇది మంచి సినిమా అవుతుంది. ఈ సినిమా జరగటానికి ప్రధాన కారణమైన మా గురువు సుక్కుసార్‌కి థ్యాంక్స్' అని చెప్పారు.

'సుకుమార్ చెప్పినట్లు బుచ్చిబాబు క్రేజీ పర్సన్. తన ఆలోచనలు గొప్పగా ఉంటాయి. తను నన్ను కలిసినప్పుడు ఐదు సిట్యువేషన్స్ చెప్పి, ఒక్కోదానికి మూడేసి సాంగ్స్ ఉండేలా ప్లాన్ చేసిన ఓ ఫైల్ ఇచ్చాడు. తనలోని ఆసక్తి చూసి ముచ్చటేసింది. ఇప్పటికే మూడు ట్యూన్స్ పూర్తి చేశాం' అని మ్యూజిక్ డైరెక్టర్ ఏ.ఆర్.రెహ్మాన్ తెలిపారు.

హీరోయిన్ జాన్వీ కపూర్ మాట్లాడుతూ, "బుచ్చిబాబు ఈ కథను నెరేట్ చేయటానికి వచ్చినప్పుడు ఆయనకు సినిమాపై ఉన్న క్రేజ్ చూసి సినిమా చేయాలనుకున్నా. ప్రేక్షకులందరూ మెచ్చుకునేలా మంచి సినిమాలో భాగమవుతాను' అని అన్నారు. 'బుచ్చిబాబుకి సినిమా అంటే పిచ్చి. రంగస్థలంలో సుకుమార్ అసిస్టెంట్‌గా తను ట్రావెల్ అయ్యాడు. రంగస్థలం నెరేషన్‌ను సుకుమార్ నాకు నలబై నిమిషాలే ఇచ్చారు. అయితే అక్కడి నుంచి ప్రతిరోజూ రెండేసి గంటల నెరేషన్‌ను ఇస్తూ వచ్చింది మాత్రం బుచ్చిబాబునే. ఈ స్టేజ్ పై ఉన్న ప్రముఖులను చూస్తుంటేనే తన సంకల్పం ఏంటో అర్థమవుతుంది. తను ఉప్పెనతో పెద్ద సక్సెస్ చూశాడు. నేను నాకెరీర్‌లో ఇంత త్వరగా ఎ.ఆర్.రెహమాన్‌గారితో పని చేస్తానని అనుకోలేదు. కచ్చితంగా అద్భుతమైన సినిమా చేస్తామనే నమ్మకం ఉంది. నేను, జాన్వీ కలిసి జగదేకవీరుడు-అతిలోక సుందరి అనే సినిమా చేయాలని చాలా మంది అనుకున్నారు. మా కాంబినేషన్ ఈ సినిమాతో నిజం కాబోతుండటం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

సరికొత్త కథ, కథనాలు..



అప్సరరాణి

అరుణ్ ఆదిత్య, అప్సర రాణి జంటగా వినూత్న సెల్యూలాయిడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై కృష్ణబాబు దర్శకత్వంలో కొత్త సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం ఫిలింనగర్ దైవ సన్నిధానంలో జరిగింది. జస్ట్ ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ వి. సముద్ర తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించగా, రైటర్ పరుచూరి గోపాలకృష్ణ హీరోయిన్‌పై క్లాప్ కొట్టారు. తొలిషాట్‌కు సంగీత దర్శకురాలు యం యం శ్రీలేఖ కెమెరా స్విచ్చాన్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణబాబు మాట్లాడుతూ. 'ఏప్రిల్ 20 నుంచి 10 రోజుల పాటు షెడ్యూల్ చేస్తాం. సబ్జెక్టు బాగా వచ్చింది. అరుణ్ ఆదిత్య - అప్సర రాణి జంటగా చేస్తున్న ఈ సినిమా ఖచ్చితంగా అందరికి నచ్చుతుంది. త్వరలోనే ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేస్తాం' అని తెలిపారు.

అప్సరరాణి మాట్లాడుతూ, 'మంచి రోజు మంచి సినిమా ప్రారంభమైంది. సంతోషంగా ఉంది. నా కెరీర్‌కు ఈ సినిమా మంచి హెల్ప్ అవుతుందన్న నమ్మకంగా ఉంది. నాకు అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్‌కు, డైరెక్టర్‌కు ధన్యవాదాలు' అని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వెంకటేష్ మాట్లాడుతూ, 'ఒక టాలెంట్ ఉన్న డైరెక్టర్ ఈ సినిమాను ఒక తపస్సులా చేస్తున్నాడు. కృష్ణబాబు స్క్రిప్టును అద్భుతంగా రెడీ చేశారు. ఈ ప్రాజెక్టును ఎంతో నిజాయితీగా, పర్ఫెక్ట్‌గా సిద్ధం చేశారు. హీరో అరుణ్ ఆదిత్య ఈ ప్రాజెక్టుకు దొరికిన ఆణిముత్యం, హీరోయిన్ అప్సర రాణి కూడా నిబద్ధతతో, అంకితభావంతో పని చేసే వ్యక్తి. ఆమె డెడికేషన్ ఈ సినిమాకు ఎంతో హెల్ప్ అవుతుంది' అని తెలిపారు.

నవచిత్రం

కన్నప్ప కామిక్ బుక్ విడుదల



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' రెండో షెడ్యూల్‌ను ఇటీవలే పూర్తి చేశారన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం తదుపరి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రారంభించనున్నారు. వెండితెరను మించిన కొత్త క్రియేటివ్ వెంచర్‌ను ఆవిష్కరించారు విష్ణు మంచు. తన తండ్రి మోహన్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఈనెల 19న 'కన్నప్ప స్టోరీ బుక్ వాల్యూమ్ 1'ని లాంచ్ చేశారు. ఇది భక్త కన్నప్ప పురాణ కథను కామిక్ రూపంలో చూపిస్తుంది. ఈ వినూత్న ప్రాజెక్ట్ కన్నప్ప కథను తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

"కన్నప్ప కామిక్ బుక్ వాల్యూమ్ 1" ద్వారా భక్తి, త్యాగం వంటి భావనలు అందరికీ తెలుస్తాయి. ఇందులో కన్నప్ప సాహసం, భావోద్వేగం, ఆధ్యాత్మిక భావనలను చూపించనున్నారు. ఈ కామిక్ పుస్తకంతో విష్ణు మంచు భక్త కన్నప్ప చరిత్రను ఈ తరానికి అందుబాటులో ఉంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సాంస్కృతిక వారసత్వంతో వినోదాన్ని మిళితం చేయడం ద్వారా, కన్నప్పపై ఆసక్తిని రేకెత్తించడానికి, కన్నప్ప పట్ల భక్తిని ప్రేరేపించడానికి ప్రయత్నించారు.

"కన్నప్ప స్టోరీ బుక్ వాల్యూమ్ 1" విడుదల అనేది భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని మాత్రమే కాకుండా, కన్నప్ప కథపై విష్ణు మంచు నిబద్ధతను కూడా ప్రదర్శించింది. ఇన్ స్టాగ్రాంలో రిక్వెస్ట్ చేసిన వారికి, వారి చిరునామాను పంపిన వారికి ఉచితంగా పుస్తకాలు అందుతాయి.

విష్ణు మంచు మాట్లాడుతూ, 'ఈ కథ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని నేను కోరుకున్నాను. కామిక్ పుస్తకం.. సినిమా లానే ఉంటుంది. నేను చదివిన అత్యంత ఉత్తేజకరమైన కథను ప్రపంచానికి తెలియజేయాలనేది నా కల. యువత ఈ కథను, చరిత్రను తెలుసుకోవాలని అనుకున్నాను. మన చరిత్ర, మన మూలాలను తెలుసుకునేలా చేయడంలో ఇది గొప్ప ప్రారంభం అని నేను భావించాను. ఇది నేను డబ్బు కోసం చేస్తున్న పని కాదు. ఈ కథ నా మనసుకెంతో దగ్గరైంది. కన్నప్ప భక్తి భావాన్ని ప్రపంచమంతా తెలుసుకోవాలని అనుకుంటున్నాను' అని అన్నారు.

కన్నప్ప సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. మోహన్ బాబు జన్మదిన వేడుకలు, మోహన్ బాబు యూనివర్సిటీ 32వ వార్షిక దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు డా. మోహన్‌లాల్ గౌరవ ముఖ్య అతిథిగా విచ్చేయగా, శ్రీ ముఖేష్ రిషి గౌరవ అతిథిగా హాజరయ్యారు.

> నా తనయుడు విష్ణు చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తున్నాను. కన్నప్ప చరిత్ర గురించి ఇప్పటి యువతకు చేరాలన్న విష్ణు కల కామిక్ బుక్ రూపంలో తీరడం ఆనందంగా ఉంది. అలాగే సినిమా సైతం విజువల్ వండర్‌గా పాన్ ఇండియా స్థాయిలో అందర్నీ విశేషంగా అలరిస్తుందనే నమ్మకంతో ఉన్నాం.
>
> **- మోహన్‌బాబు**

హిలేరియస్ ఎంటర్‌టైనర్



శ్రీ విష్ణు

హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామ కృష్ణ, 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్-ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్'తో ప్రేక్షకులని అలరించబోతున్నారు. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ సినిమాని నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈనెల 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శ్రీవిష్ణు మీడియాతో మాట్లాడుతూ, 'ఇందులో చాలా కొత్త పాయింట్, ఐడియాని చెప్పాం. ఇప్పటివరకూ ఎవరూ టచ్ చేయని పాయింట్. చాలా సార్లు కొత్త పాయింట్ దొరికినప్పుడు ఒకటే జోనర్‌కి కట్టుబడి ఉండిపోతాం. అలా ఒకటే జోనర్‌కి పరిమితం కాకుండా డిఫరెంట్‌గా ప్రజెంట్ చేస్తూ కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా చేశాం. ఖచ్చితంగా అందరూ ఎంటర్ టైన్ అవుతారు. మేము చెప్పే కొత్త పాయింట్ రివీల్ అయినపుడు ఆడియన్స్ తప్పకుండా ఎంటర్ టైన్ అవుతారు. ఆ సమయానికి కథలో మా పాత్రల పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ సినిమా చూస్తున్న ఆడియన్స్ మాత్రం హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తారు. ఇందులో మిస్టరీ, థ్రిల్, ఇలా అన్నీ ఎలిమెంట్స్ వుంటాయి. ఇవన్నీ ఎలా వర్క్ అవుట్ అవుతాయో ప్రేక్షలులు చూస్తున్నపుడు తెలుస్తుంది. అయితే ఎంటర్ టైన్మెంట్ పక్కాగా వుంటుంది. మిగతావన్నీ బోనస్‌గా భావిస్తాను' అని చెప్పారు.



నీ దారే.. నీ కథ

జెవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై వంశీ జొన్నలగడ్డ నిర్మాతగా, దర్శకుడుగా వ్యవహరిస్తూ తేజేష్ వీర, శైలజ సహనిర్మాతలుగా ప్రియతమ్, అంజన, విజయ్, అనంత్, వేద్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న సినిమా 'నీ దారే నీ కథ'. ఈ చిత్ర టీజర్ లాంచ్ ఈవెంట్ తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ ప్రభు, క్రిటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్ చేతుల మీదుగా చాలా ఘనంగా జరిగింది.

నిర్మాత తేజేష్ మాట్లాడుతూ, 'ఎటువంటి బ్యాగ్రౌండ్ లేకుండా ముగ్గురు కొత్త వాళ్ళం అందరూ కొత్త టీంతోనే ఈ సినిమాని నిర్మిస్తున్నాం. ఇది మా మొదటి సినిమా అయినా ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా చాలా కొత్తగా మీ ముందుకు తీసుకొస్తున్నాం' అని అన్నారు. మంచి టెక్నికల్ వ్యాల్యూస్‌తో మ్యూజిక్ బ్యాక్‌డ్రాప్‌తో యువతను ఆకట్టుకునే విధంగా ఈ సినిమా ఉండబోతుంది. బుడాపెస్ట్‌లో చేసిన మ్యూజిక్ ఆర్కెస్ట్రా థీమ్ సినిమాకి హైలైట్‌గా నిలుస్తుంది. గతంలో మిషన్ ఇంపాజిబుల్, పరసైట్, స్క్విడ్ గేమ్ వంటి చిత్రాలకు ఆర్కెస్ట్రా అందించిన టీం అదేవిధంగా బాలీవుడ్‌కి సంబంధించిన మ్యూజిషియన్స్‌తో చాలా గ్రాండ్‌గా చేసాం' అని నిర్మాత శైలజ జొన్నలగడ్డ చెప్పారు. నిర్మాత, దర్శకుడు వంశీ జొన్నలగడ్డ మాట్లాడుతూ, 'ఈ సినిమాతో కథనే ఎంజాయ్ చేయకుండా కథతో పాటు మ్యూజిక్ ని కూడా ఎక్స్పీరియన్స్ చేసే విధంగా మ్యూజిక్ డిజైన్ చేయించాం. మ్యూజిక్ ఒక మంచి ఫీల్ అందిస్తుంది అన్నారు.

భిన్న సస్పెన్స్ థ్రిల్లర్



క్రిస్పి సస్పెన్స్ థ్రిల్లర్ సబ్జెక్టుతో కారుణ్య శ్రేయాన్స్ ఫిలింస్ బ్యానర్‌పై పోతురాజు నర్సింహారావు, కందిమల్ల సాయితేజ నిర్మాణంలో ఊర శ్రీనివాస్ దర్శకత్వంలో ప్రొడక్షన్ నెం.1 చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.

యస్వంత్, సాయితేజ, అరుషి, నిఖిల హీరో, హీరోయిన్లుగా నటించే ఈ సినిమా ప్రారంభోత్సవం ఫిలించాంబర్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమ్మ న్యూస్ ఛానల్ సీఈఓ కంది రామచంద్రారెడ్డి గౌరవ దర్శకత్వం వహించగా, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ క్లాప్ కొట్టారు, రచయిత బిక్కి కృష్ణ స్విచ్ ఆన్ చేశారు.

లిరిక్ రైటర్ బిక్కి కృష్ణ మాట్లాడుతూ,'సాహిత్య విలువలు ఉన్న పాటలు రాశాను. ఈ సినిమాకు రామసత్యనారాయణ సహకారం ఉండటం సంతోషంగా ఉంది' అని తెలిపారు. 'మా అబ్బాయి హీరోగా చేస్తున్నాడు. అందరి సహకారం ఉండాలి. కొత్త తరం నటులను ఆశీర్వదించండి. మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం' అని నిర్మాత పోతురాజు నర్సింహారావు చెప్పారు. డైరెక్టర్ ఊర శ్రీనివాస్ మాట్లాడుతూ,'మా సస్పెన్స్ థ్రిల్లర్ అందరిని ఆకట్టుకుంటుంది. త్వరలో ఫస్ట్ షెడ్యూల్ స్టార్ అవుతుంది' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నా వాయిస్ రికార్డు చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యేకు పంపారు

- ఎమ్మార్వోపై సీఎస్‌కు ఫిర్యాదు చేశా
- పార్టీకి, ప్రభుత్వానికి మధ్య గ్యాప్ లేకుండా దీపాదాస్ చూస్తారు
- బండి సంజయ్‌పై ఎన్నో అవినీతి ఆరోపణలు : విలేకర్లతో ఇష్టాగోష్టిలో మంత్రి పొన్నం వ్యాఖ్యలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



తన వాయిస్‌ను రికార్డు చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యేకు పంపిన ఎమ్మార్వోపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి ఫిర్యాదు చేసినట్టు బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆయనపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కరువు వచ్చిందంటూ ప్రతిపక్ష నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంత్రి ఇష్టాగోష్టిగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కుమార్ తన నటనతో ఆస్కార్ అవార్డు సాధించేందుకు తాపత్రయ పడుతున్నారని ఎద్దేవా చేశారు. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య గ్యాప్ గురించి రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి చూసుకుంటారని చెప్పారు. బండిని అధ్యక్ష పదవి నుంచి ఎందుకు తొలగించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయనపై అనేక అవినీతి ఆరోపణలున్నాయని చెప్పారు. కరీంనగర్ నుంచి ఇప్పటి వరకు ఎవరికి అలాంటి పేరు రాలేదన్నారు. ఈటలకు, బండి సంజయ్‌కి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందని చెప్పారు. ఆయనకు కరీంనగర్ ప్రజలకు ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పంట నష్టం గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. హైదరాబాద్ నగరానికి తాగునీటి అవసరాలకు సింగూర్ నుంచి 18 శాతం, గోదావరి నుంచి 35 శాతం, కృష్ణా నుంచి 45 శాతం, ఉస్మాన్‌సాగర్ నుంచి నాలుగు శాతం నీటిని వాడుతున్నట్టు తెలిపారు. నాగార్జునసాగర్‌లో 510 అడుగుల నీళ్లు ఉన్నాయనీ, అవసరమైతే బూస్టర్ పైపుల ద్వారా నీటిని తరలిస్తామన్నారు. ఎల్లంపల్లి నుంచి కూడా మూడు టీఎంసీల నీటిని హైదరాబాద్ నగరానికి తరలిస్తున్నట్టు తెలిపారు. ప్రకృతి కరువును ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మంత్రి కోరారు.

అకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతులను ఆదుకుంటాం

మంత్రి తుమ్మల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను సీఎం ఆదేశించినట్టు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదేండ్లలో ఏనాడు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వని వారు కూడా మాట్లాడుతున్నారని విమర్శించారు. కేవలం ఎన్నికలకు ముందు రూ.150 కోట్లు మాత్రమే పరిహారంగా ఇచ్చారని గుర్తు చేశారు. రెండోసారి జీవో మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మూడోసారి కనీసం పంట నష్టాన్ని కూడా అంచనా వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మే నెల వరకు కూడా రైతుబంధు నిధులు జమ చేసిన నేతలు.. ఇవాళ తమను తప్పుబట్టే ప్రయత్నం చేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల పూర్తి చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. పదేండ్లపాటు అస్తవ్యస్త విధానాలతో రైతులను అగమ్యగోచరంగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుల కోసమే పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై కొందరు అనవసర విమర్శలు చేయడం తగదని మంత్రి హితవు పలికారు.

సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు

- కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల రేణుకా చౌదరి, తుమ్మల హర్షం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల ఎంపీ రేణుకా చౌదరి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి కమ్మవారి సేవా సంఘాల సమైక్య ఆధ్వర్యంలో భారీ కాన్వాయ్‌తో వెళ్లిన రేణుకా, తుమ్మల సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లో భారీ కృతజ్ఞత బహిరంగ సభను నిర్వహిస్తామని వివరించారు. పార్లమెంటు ఎన్నికల్లో కమ్మవారికి ఒక ఎంపీ సీటు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్, కోశాధికారి కండపనేని రత్నాకర్‌రావు, ఉపాధ్యక్షులు బొడ్డు రవిశంకర్ తదితరులు ఉన్నారు.

జమిలీ..సీఏఏకు నో

- నీట్, యూసీసీ రద్దు
- తిరిగివచ్చిన శ్రీలంక తమిళులకు భారత పౌరసత్వం

డీఎంకే లోక్‌సభ మ్యానిఫెస్టో విడుదల



చెన్నై : దేశంలో లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పలు రాజకీయ పార్టీలు ఎన్నికల హామీలకు సిద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా తమిళనాడులోని అధికార డీఎంకే తన పార్టీ మ్యానిఫెస్టోను విడుదల చేసింది. 'ఒక దేశం, ఒకే ఎన్నికలు', పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) వంటివి రద్దు చేస్తామనీ, తిరిగివచ్చిన శ్రీలంక తమిళులకు భారత పౌరసత్వం ప్రదానం చేస్తామని అందులో పేర్కొన్నది. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష పార్టీల 'ఇండియా' కూటమిలో డీఎంకే భాగస్వామిగా ఉన్న విషయం విదితమే. అలాగే, దేశవ్యాప్తంగా మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నేషనల్ ఎంట్రన్స్ ఎలిజిబిలిటీ టెస్ట్(నీట్)ను రద్దు చేస్తామని కూడా డీఎంకే హామీనిచ్చింది. ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్, తూత్తుకుడి ఎంపీ కనిమొళితో సహా సీనియర్ నాయకులు ఈ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)తో సహా బీజేపీ "ప్రజా వ్యతిరేక చట్టాలను" సమీక్షించే బలమైన అజెండాను డీఎంకే రూపొందించింది.

పీపుల్స్ మ్యానిఫెస్టో : స్టాలిన్

మేము ఏది చెప్తామో అది డీఎంకే కొనసాగిస్తుందనీ, ఇదే మా నాయకులు మాకు నేర్పారని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. "రాష్ట్రమంతా వెళ్లి ప్రజల మాటలు విన్నాం. ఇది డీఎంకే మ్యానిఫెస్టో మాత్రమే కాదు.. ప్రజల మ్యానిఫెస్టో. బీజేపీ భారతదేశాన్ని నాశనం చేసింది. వారి హామీలను నెరవేర్చటంలో విఫలమైంది" అని స్టాలిన్ ఆరోపించారు. ఈ ఏడాది ఆరుసార్లు తమిళనాడు పర్యటనలు చేసిన ప్రధానిపై తీరు పైనా ముఖ్యమంత్రి స్పందించారు. వరదల సమయంలో ప్రధాని వచ్చి ఉంటే తాను మరింత సంతోషంగా ఉండేవాడినని అన్నారు.'ఇండియా' కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే మా వాగ్దానాలు అమలవుతాయని కనిమొళి అన్నారు. తూత్తుకుడి స్థానం నుంచి తనను తిరిగి పోటీలో నిలబెట్టినందుకు డీఎంకేకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. డీఎంకే ఈరోజు తాను పోటీ చేయనున్న 21 స్థానాలకు అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది.

డీఎంకే లోక్‌సభ మేనిఫెస్టో వివరాలు

డీఎంకే తన మ్యానిఫెస్టోలో కీలక వాగ్దానాలు చేసింది. ఇందులో లీటర్ పెట్రోల్ రూ.75, లీటర్ డీజిల్ రూ.65, రూ.500కు ఎల్పీజీ (వంట గ్యాస్), రాష్ట్రవ్యాప్తంగా ఉచిత వైఫై సేవలను అందించటం వంటివి ఉన్నాయి. అలాగే, పుదుచ్చేరికి రాష్ట్ర హోదా, యూనిఫాం సివిల్ కోడ్(యూసీసీ)ను రద్దు చేయటం, పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయటం వంటివి ఉన్నాయి. విద్యార్థులకు రూ.4 లక్షల వరకు వడ్డీ రహిత రుణాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 10లక్షల వరకు హామీ వంటివి కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఐఐఎంలు, ఐఐటీలతో సహా కేంద్ర ప్రభుత్వ సాయంతో కూడిన పరిశోధన, ఉన్నత విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామనీ, కాలేజీ విద్యార్థులకు 1జీబీ మొబైల్ డేటా ఉచితంగా అందిస్తామని డీఎంకే వివరించింది. గవర్నర్‌లను నియమించే ప్రక్రియను సమీక్షిస్తామని హామీనిచ్చింది. తమిళనాడులో ఏప్రిల్ 19న ఒకే దశలో ఓటింగ్ జరగనున్న విషయం విదితమే. జూన్ 4న ఫలితాలు వెల్లడికానున్నాయి.

విద్యాశాఖనూ ప్రక్షాళన చేయండి

- ఉపాధ్యాయుల సేవలకు ప్రామాణిక విధానాన్ని పాటించండి
- డీఈవో కార్యాలయాల్లో అనధికార నియామకాలను పున:సమీక్షించండి :విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి టీఎస్‌జీహెచ్ఎంఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎస్సీఈఆర్టీ తరహాలోనే పాఠశాల విద్యాశాఖనూ ప్రక్షాళన చేయాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం (టీఎస్‌జీహెచ్ఎంఏ) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశానికి బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజుగంగారెడ్డి, కోశాధికారి బి తుకారాం వినతిపత్రం సమర్పించారు. సైట్, మోడల్ స్కూళ్లు, ఓపెన్ స్కూళ్లు, బాలభవన్, ప్రభుత్వ పరీక్షల సంచాలకుల విభాగం, సమగ్ర శిక్షతోపాటు పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయంలోనూ అవసరమైన ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది సేవలను వినియోగించుకునే సందర్భంలో నిర్దిష్టమైన, ప్రామాణికమైన ఎంపిక విధానాన్ని పాటించాలని కోరారు. వివిధ జిల్లాల్లో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) కార్యాలయాల్లో జరిపిన అ(న)ధికార నియామకాలను పున:సమీక్షించాలని సూచించారు. అన్ని సంస్థలు, కార్యాలయాల్లోని మానవ వనరుల సేవలను గాడిలో పెట్టాలని తెలిపారు. ఎస్సీఈఆర్టీని ప్రక్షాళన చేసి పారదర్శకంగా నిర్దిష్టమైన నియమ నిబంధనలతో ఎంపిక విధానాన్ని అమలు చేయడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. వ్యక్తి అవసరాన్ని బట్టి కాకుండా వ్యవస్థ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియామకాలు, డిప్యూటేషన్లు, ఆన్‌డ్యూటీ లేదా ఫారిన్ సర్వీస్ వంటివి నిర్ణయించాలని సూచించారు. అందుకు భిన్నంగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిని పున:సమీక్షించి గాడిలో పెట్టాలని కోరారు.

విద్యాశాఖ, ఎస్సీఈఆర్టీ నిర్లక్ష్యం

- విడుదల కాని టెట్ నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాఠశాల విద్యాశాఖ, రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ) తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించాయి. షెడ్యూల్ ప్రకారం బుధవారం ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) పూర్తిస్థాయి నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉన్నది. కానీ బుధవారం రాత్రి 11 గంటల సమయం వరకు విడుదల చేయకపోవడం గమనార్హం. దీంతో విద్యాశాఖ, ఎస్సీఈఆర్టీ తీరుపై అభ్యర్థులు గుర్రుగా ఉన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే త్వరలోనే టెట్ నోటిఫికేషన్ విడుదల చేస్తామంటూ https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో అధికారులు పొందుపర్చడం గమనార్హం. ఈనెల 27 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు వాటి సమర్పణకు తుది గడువు వచ్చేనెల పదో తేదీ వరకు ఉన్నదని ప్రకటించారు. మే 20 నుంచి జూన్ మూడో తేదీ వరకు టెట్ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ అభ్యర్థుల కోసం డీఎస్సీ రాతపరీక్షల కంటే ముందే టెట్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

నేటినుంచి టెట్‌పై టీశాట్ ప్రత్యేక ప్రత్యక్ష ప్రసారం

- సీఈవో వేణుగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)పై అవగాహన కల్పించేందుకు టీశాట్ చానెళ్లు గురువారం నుంచి మధ్యాహ్నం మూడు నుంచి నాలుగు గంటల వరకు ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని సీఈవో వేణుగోపాల్‌రెడ్డి వెల్లడించారు. అనుభవం కలిగిన సిబ్బందితో అవగాహన కల్పిస్తామనిబుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పది రోజులపాటు పది సబ్జెక్టులపై ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.

అత్యంత సంతోషకరమైన దేశాల్లో భారత్‌కు 126 వ స్థానం

న్యూయార్క్‌: ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశాల్లో ఫిన్లాండ్ మరోసారి అగ్రభాగాన నిలిచింది. 'అంతర్జాతీయ ఆనంద దినోత్సవ'మైన బుధవారం (మార్చి 20న) యూఎన్ ఆధారిత సంస్థ తాజా ర్యాంకులలో సంతోష సూచీల్లో నార్డిక్ దేశాలైన ఫిన్లాండ్(1), డెన్మార్క్(2), ఐస్‌లాండ్(3) వరుసగా తొలి మూడు ర్యాంకులను దక్కించుకున్నాయి.ఈ జాబితాలో భారత్ 126వ స్థానంలో నిలిచింది.

ఎస్‌ఏ-2 పరీక్షల సమయాన్ని మార్చాలి : ఎస్సీఈఆర్టీ డైరెక్టర్‌కు తపస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ఎస్‌ఏ)-2 పరీక్షలకు సంబంధించి ఎనిమిది, తొమ్మిదో తరగతి విద్యార్థుల సమయాన్ని మార్చాలని తపస్ కోరింది. ఈ మేరకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎం రాధారెడ్డిని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ బుధవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎనిమిది, తొమ్మిది తరగతులకు మధ్యాహ్నం ఒకటి నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎస్‌ఏ-2 పరీక్షలను నిర్వహించాలని ప్రకటించారని తెలిపారు. వేసవి కాలంలో మధ్యాహ్నం విపరీతమైన వేడి కారణంగా విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఇబ్బందులు పడతారని పేర్కొన్నారు. మధ్యాహ్నం నిర్వహించే పరీక్షల సమయాన్ని ఉదయం పూటకు మార్చాలని కోరారు.

మోడల్ స్కూల్ సిబ్బంది విద్యాశాఖలో విలీనం చేయాలి

మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న సిబ్బందిని పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయాలని తపస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

తెలంగాణలో పర్యటించిన యూరోపియన్ మీడియా

నవతెలంగాణ -హైదరాబాద్

ఐటి, ఫార్మా, పర్యాటక, అంతరిక్ష పరిశోధనల్లో ప్రపంచానికి దిక్సూచిగా భారత దేశం నిలుస్తున్నదని సెంట్రల్ యూరోపియన్ దేశాలకు చెందిన మీడియా ప్రతినిధులు ప్రశంసించారు. ఈ నెల 17 నుంచి నాలుగు రోజుల పాటు 12 సెంట్రల్ యూరోపియన్ దేశాలకు చెందిన 22 మంది మీడియా ప్రతినిధుల బృందం హైదరాబాద్ లోని పలు ప్రముఖ సంస్థలను సందర్శించింది. ఆయా దేశాల సాంస్కృతిక వైవిధ్యాన్ని అధ్యయనం చేసి పరస్పర అవగాహనతో ప్రజల మధ్య సామరస్య వాతావరణాన్ని పెంపొందించింది. విద్య, వర్తక వాణిజ్య రంగాలలో సహకారానికి మీడియా కీలక పాత్ర పోషిస్తున్నది. అందులో భాగంగా ఆగ్నేయాసియా, దక్షిణాసియా , యూరోప్, ఆఫ్రికా , అమెరికా దేశాల మీడియా ప్రతినిధులు మనదేశంలో పర్యటించుటకు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పర్యటన షెడ్యూల్ రూపొందిస్తున్నది. మీడియా ఎక్ఛేంజ్ లో భాగంగా ఆయా దేశాల మీడియా ప్రతినిధులు మార్చి 13 న దేశ రాజధాని న్యూఢిల్లీ వచ్చింది. అక్కడా పలు సంస్థలను , విదేశీ వ్యవహారాల శాఖను సందర్శించింది. అనంతరం దేశంలో వేగంగా అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో పర్యటించింది. రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రతిబింబించే ఆయా సంస్థలతో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎం.హనుమంతరావు చర్చించి షెడ్యూల్ రూపొందించారు.

బిజినెస్

భారత్‌కు 8 శాతం వృద్ధి అవసరం

న్యూఢిల్లీ : భారత్‌లో పేదరికం నిర్మూలన, సరిపడ ఉద్యోగాలను కల్పించాలంటే ప్రతీ ఏడాది 8 శాతం వృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) భారత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ క్రిష్ణమూర్తి వెంకట సుబ్రమణియన్ అన్నారు. అసమానతలను తగ్గించడానికి స్థిరమైన వృద్ధి అవసరమన్నారు. ఒఎంఐ ఫౌండేషన్ రూపొందించిన 'ఆర్థిక వ్యవస్థలో సామాజిక రక్షణ-అన్ ప్యాకింగ్ సప్లై డైనమిక్స్' రిపోర్ట్‌ను సుబ్రమణియన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా భారత ఆర్థిక వ్యవస్థను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

"మనం 7 శాతం వృద్ధిని నమోదు చేసినప్పటికీ అసహనంగానే భావిస్తున్నాం. దేశం చాలా మౌలిక సదుపాయాలను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం 8 శాతం అంతకంటే ఎక్కువ వృద్ధి చెందాలి." అని ఒఎంఐ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో సుబ్రమణియన్ అన్నారు. ఎనిమిది శాతం వృద్ధి ద్వారా చాలా ఉద్యోగాలను సృష్టించే సామర్థ్యం ఉంటుందని.. తద్వారా పేదరికం, అసమానతలను తగ్గించవచ్చన్నారు. గడిచిన ఏడాది అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధి రేటును ఆయన గుర్తు చేశారు.

"ఆర్థిక లోటును 3 శాతానికి తగ్గించడం, జీడిపిలో అప్పుల నిష్పత్తిని 66 శాతానికి పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీన్ని భారత్ పాశ్చాత్యా దేశాల నమూనాను కాపీ చేసింది. అయితే ఇది భారత పరిస్థితులకు సరిపోకపోవచ్చు. అమెరికా, యూరప్ తర్వాత భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. అయితే ఆయా దేశాలతో పోల్చితే భారత ఆర్థిక వ్యవస్థ చాలా భిన్నమైంది. ఆయా దేశాలు దాదాపుగా మౌలిక వసతుల అభివృద్ధిని పూర్తి చేశాయి. అసమానతలను తగ్గించాయి." అని సుబ్రమణియన్ పేర్కొన్నారు.

అప్పుడే సరిపడ ఉపాధి కల్పన

- చాలా మౌలిక వసతులను కల్పించాల్సి ఉంది : ఐఎంఎఫ్ ప్రతినిధి క్రిష్ణమూర్తి సుబ్రమణియన్



ఒఎంఐ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఐశ్వర్య రామన్ మాట్లాడుతూ.. వివిధ వేదికల్లో పని చేస్తున్న కార్మికులకు సమగ్రమైన, అర్థవంతమైన సామాజిక రక్షణలను అందించడానికి పరస్పర సహకారాలు అవసరం అన్నారు. డిజిటల్ సాంకేతికత, వినూత్న సామాజిక భద్రతా పరిష్కారాలను ఉపయోగించుకోవడం ద్వారా భారత్ స్థిరమైన, సమ్మిళిత కార్మికుల ప్రయోజనాలకు మార్గం సుగమం చేస్తుందన్నారు. ఏకకాలంలో కార్మికుల సంక్షేమాన్ని మెరుగుపరిచే, వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణానికి మద్దతు ఇచ్చే సామాజిక రక్షణ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడం చాలా అవసరమన్నారు.

కాళేశ్వరం బ్యారేజీలపై ఇంజినీర్లతో ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ భేటీ

- మాజీ ఈఎన్సీ మురళీధర్ హాజరు
- వ్యక్తిగతంగా కూడా ఆరా

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం నేపథ్యంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) నియమిత నిపుణుల కమిటీ రెండో విడత పర్యటనకు రాష్ట్రానికి వచ్చింది. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు వచ్చిన చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని కమిటీ సభ్యులంతా జలసౌధలో సాగునీటి శాఖ అధికారులో భేటి అయ్యారు. ప్రత్యేకంగా మూడు బ్యారేజీల బాధ్యతలను నిర్వహించిన ఇంజినీర్లతో సమావేశమైంది. తొలి పర్యటనలో క్షేత్రస్థాయిలో బ్యారేజీలను పరిశీలించిన కమిటీ, కొంత మంది ఇంజినీర్లను విచారణ చేసింది. ఆనకట్టల డిజైన్లు, ప్రణాళిక, నిర్మాణం, క్వాలిటీ కంట్రోల్, నిర్వహణ తదితర అంశాలపై మాట్లాడి వివరాలు సేకరించింది. గత పర్యటనకు కొనసాగింపుగానే మరో మూడు రోజుల పాటు పర్యటించనుంది. ఈఎన్సీ జనరల్, హైడ్రాలజీ, సెంట్రల్ డిజైన్ల విభాగాలతో సమావేశమైంది. సంబంధిత ఇంజినీర్లతో విడివిడిగా మాట్లాడింది. పదవీ విరమణ చేసిన, బదిలీ అయిన అధికారులను విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిపాలన అనుమతులతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టుల నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన మాజీ ఈఎన్సీ జనరల్ సి.మరళీధర్‌రావు సైతం చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ విచారణకు హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించారు. ఆయన హయాంలో ఇచ్చిన పరిపాలన అనుమతులు, కాంట్రాక్టర్ల వ్యవహారాలు, కాళేశ్వరం ఇన్‌చార్జీ ఈఎన్సీగా వ్యవహరించిన వెంకటేశ్వర్లు అంశం, మేడిగడ్డ పగుళ్లు, అన్నారం, సుందిళ్లలో చోటుచేసుకున్న సీపేజీ(బుంగలు) గురించి ఆరా తీసినట్టు తెలిసింది. ప్రాజెక్టుకు తక్షణం చేయాల్సిన మరమ్మత్తులపై కూడా మాట్లాడినట్టు జలసౌధ అధికారవర్గాల్లో చర్చోపచర్చలు సాగాయి. అలాగే ప్రస్తుతం ఈఎన్సీ జనరల్‌గా ఉన్న బి అనిల్‌కుమార్, ఇతర ఇంజినీర్లతోనూ చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ బృందం మూడు బ్యారేజీలపై చర్చించారు. డిజైన్లు, నిర్మాణపరమైన అంశాల్లో విడివిడిగా మాట్లాడుతున్న క్రమంలో ఒకరిద్దరు ఇంజినీర్లతో కటువుగా మాట్లాడినట్టు సమాచారం.

గెలాక్సీ ఎ55, ఎ 35 5జి ఫోన్ల విడుదల

- స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో 18 శాతం వాటా : సామ్‌సంగ్ వెల్లడి



హైదరాబాద్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా గెలాక్సీ ఎ55 5జి, గెలాక్సీ ఎ35 5జిని ఆవిష్కరించింది. బుధవారం హైదరాబాద్‌లో వీటిని సామ్‌సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ సీనియర్ డైరెక్టర్ ఘుఫ్రాన్ ఆలం మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో సామ్‌సంగ్ 18 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో ఉందన్నారు. 5జి మొబైల్ విక్రయాల్లో 75 శాతం వృద్ధిని కనబర్చుతుందన్నారు. 5జి విభాగంలో 21 శాతం మార్కెట్ వాటా ఉందన్నారు. గెలాక్సీ ఎ55 5జి ఫోన్ల ధరల శ్రేణీ రూ.36,999-42,999గా, ఎ35 5జి ధర రూ.27,999-30,999గా నిర్ణయించామన్నారు.

ట్రస్ట్ ఫిన్‌టెక్ ఐపిఒ

ధరల శ్రేణీ నిర్ణయం

హైదరాబాద్ : ఫిన్‌టెక్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ ట్రస్ట్ ఫిన్‌టెక్ లిమిటెడ్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) ధరల శ్రేణీని ప్రకటించింది. ఈ సంస్థ ఇష్యూ మార్చి 26న ప్రారంభమై.. 28తో ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం శుక్రవారం ఇష్యూను తెరవనుంది. షేర్ల ధరల శ్రేణీని రూ.95-101గా నిర్ణయించింది. ఈ ఇష్యూలో రూ.10 ముఖ విలువ కలిగిన 62.82 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. దీంతో రూ.63.45 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కనీసం ఒక్క లాట్‌లో 1200 ఈక్విటీ షేర్లకు బిడ్డింగ్ వేయాల్సి ఉంటుంది.

కొనుగోలు బిల్లులు లేకుండా ఇన్సులిన్ ఇంజెక్షన్లు

- అక్రమ మార్గాల్లో ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు సరఫరా
- డీసీఏ దాడుల్లో వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు కొనసాగిస్తున్న దాడుల్లో భారీగా కల్తీ, నకిలీ ఔషధాలతో పాటు డ్రగ్ లైసెన్స్ లేని మెడికల్ షాపులు, నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ ధరకు ఔషధాల అమ్మకాలు తదితర అక్రమాలు బయటపడుతున్నాయి. తాజాగా రాష్ట్రంలో హోల్ సేల్ వ్యాపారులకు సంబంధించిన ఆరు గోడౌన్లలో నిర్వహించిన దాడుల్లో కొనుగోళ్లకు సంబంధించిన బిల్లులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన రూ.51.92 లక్షల ఇన్సులిన్ ఇంజెక్షన్లను గుర్తించి సీజ్ చేశారు. అయితే ఇవి నకిలీవా? లేక అసలువేనా? అనే కోణంలో విచారిస్తున్నారు. కొనుగోలు బిల్లులు లేకుండా సేకరించడంతో డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940 కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పాల ఉత్పత్తిని పెంచేందుకు ఆక్సిటోసిన్

పశువుల్లో పాల ఉత్పత్తిని పెంచేందుకు వినియోగించే ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లను అక్రమంగా నిల్వ ఉంచిన విషయాన్ని డీసీఏ అధికారులు దాడుల సందర్భంగా గుర్తించారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం, కొత్తపేటలోని సలాం-బిన్-మహమూద్ మిస్రీ అనే వ్యక్తి ఇంజెక్షన్లను దుర్వినియోగం చేయటంతో పాటు అక్రమంగా నిల్వ ఉంచడంతో కేసు నమోదు చేశారు.

అధిక ధరకు అమ్మకాలు

మెరోజ్ ఫోర్ట్ ఒక గ్రాము వయల్ ధరను రూ.952.68గా ప్రభుత్వం నిర్దేశించింది. దీనికి ఎంఆర్పీతో పాటు సీలింగ్ ప్రైజ్, జీఎస్టీ కలుపుకున్నా రూ.1,067 కన్నా ఎక్కువగా అమ్మడానికి వీల్లేదు. అయితే హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన బ్రాడ్ ఇంజెక్టబుల్స్ కంపెనీ తయారు చేయగా, ఓర్లీఫోర్డ్ హెల్త్ కేర్ మార్కెటింగ్ చేస్తూ దీని ధరను రూ.3,390గా నిర్ణయించింది. వరంగల్‌లో ఈ విషయాన్ని గుర్తించి గుర్తించి వాటిని సీజ్ చేశారు. అదే విధంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ గ్రామంలో డ్రగ్ లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచిన రూ.23.10 లక్షల ఔషధాలను సీజ్ చేశారు.

కల్తీ రహిత రాష్ట్రమే లక్ష్యం -వీ.బీ.కమలాసన్ రెడ్డి

రాష్ట్రంలో కల్తీ మందులను పూర్తి నిర్మూలించడమే లక్ష్యంగా దాడులు కొనసాగిస్తున్నట్టు డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి తెలిపారు. ప్రజల ప్రాణాలకు పెనుముప్పుగా మారుతున్న ఈ కల్తీ నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఔషధాలకు సంబంధించిన ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలపైనైనా ఎవరైనా సరే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పని దినాల్లో ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 1800-599-6969లో సంప్రదించాలని ఆయన సూచించారు.

ఏషియన్ గ్రానిటో ప్రచారకర్తగా రణ్‌బీర్



న్యూఢిల్లీ : ప్రముఖ టైల్స్, మార్బుల్స్ కంపెనీ ఏషియన్ గ్రానిటో ఇండియా లిమిటెడ్ (ఎజిఎల్) తన బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్‌ను నియమించుకుంది. రణబీర్ ఆకర్షణ, బహుముఖ ప్రజ్ఞ తమ సంస్థ స్ఫూర్తిని సరిగ్గా ప్రతిబింబిస్తాడని ఆ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది. రణబీర్‌తో కలిసి త్వరలోనే ప్రచార ప్రకటనలను ఆవిష్కరించనున్నామని ఎజిఎల్ ఎండి కమలేష్ పటేల్ పేర్కొన్నారు.

టికె ఎలివేటర్లతో

అత్యాధునిక మొబిలిటీ పరిష్కారాలు

న్యూఢిల్లీ : తమ సంస్థ అత్యాధునిక మొబిలిటీ పరిష్కారాలను అందిస్తుందని టికె ఎలివేటర్ ఇండియా సిఇఒ, ఎండి మనీష్ మెహన్ పేర్కొన్నారు. దేశంలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం ద్వారా వృద్ధికి సహకరించడానికి దృఢంగా కట్టుబడి ఉన్నామన్నారు. భారత్‌లో మారుతున్న అవసరాలకు అనుగుణంగా ప్రజలకు సేవలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం 2017లో పూణెలో సమీపంలోని చకన్‌లోని ఆర్అండ్‌డి, తయారీ యూనిట్ కృషి చేస్తుందన్నారు.

ఎవెరెడీ బ్యాటరీలకు నీరజ్ చోప్రా ప్రచారం



హైదరాబాద్ : బ్యాటరీ తయారీల సంస్థ ఎవెరెడీ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ (ఇఐఐఎల్) ఒలింపిక్ జావెలిన్ బంగారు పతక విజేత నీరజ్ చోప్రాను తమ నూతన బ్రాండ్ అంబాసీడర్‌గా నియమించుకుంది. తమ సరికొత్త అల్టిమా ఆల్కలీన్ బ్యాటరీ సిరీస్‌కు ప్రచారాన్ని కల్పించనున్నారని ఆ సంస్థ పేర్కొంది. చోప్రా అసాధారణ ప్రయాణం తమ బ్రాండ్ విస్తరణకు అద్దం పడుతుందని ఇఐఐఎల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అనిర్బన్ బెనర్జీ పేర్కొన్నారు.